I have the privilege of working under him during his tenure of office. I am proud to claim that I served him and had an opportunity to observe him from close quarters (Keeping pace very near to him). Really it is a wonder that he was never subdued by any pressure and never did he stray from the right path or that which the law permits. Never at any time power is misused nor self-interest played its part. There is a special magnetic and charming personality. He is very popular as a Public leader. He is so acessible even a lay man can meet him at any time for representing the grievances-personal or of his ward. He gives very patient hearing to the grievances of the words from the applicants and then and seeks to solve the problem forth with instructing the section heads to submit the file concerned.

Sri Chiravoori's a profound personality. Right from his youth, he has been on the service of his followmen. He is a spotless politician, a genious in administration who is well versed in rules and regulations. It is not so easy to dig deep into his eyes. Harshness is never his motto. He firmly believes that through persuation and acumen all the opposition can be disarmed. This is a really praise worthy method. It is a rare piece of wonder that in these progressive days he has been elected continually as the Chairman of the Municipal Council as if he is wedded to the post. Even the top officials bow before him in appreciation of his varied personality.

We never heard him utter an unparliamentary word even unknowingly in the Council meetings or when he differed from the opposition members. Unless a truth is found, he never pilotes or sponsors any matter Only when he is convinced of the varacity and genuiences of a matter that he persuades and brings round the other members on his proposal. I have many reflections of him in my long service and experience under his trusteeship. He can be very strict, rigourness and uncompromising in following the rules, especially while dealing with selfish knaves. He made many efforts to remodel the town which is teeming with over population, Electricity and Water were supplied even in the nooks and the settlements of the poor. His conviction is that both electricity and water are the common asset for the benefit of all the people not just for a few individuals. He is ever ready to help any good work that comes before him. As a disciple of Mahatma, he always hated untouchability.

Illiteracy is the result of the misdeeds and the neglect of the erstwhile rulers for centuries. In our country it is not yet eradicated. This problem wholly rests with the Government. He believes that it is a curse on the Government.

Our Chairman is a Marxist to the core. He bore many brunts to take Marxism into people. One day it will dominate the entire World, he believes.

Problem is a problem though not backed, by majority. Similarly 'reality' does not need any shade of support to perceive by an individual.

Communalism is the number one enemy to him. No Country can develop with this narrow vision as it leads to fascism and Nazism both of which not only destroy the nations concerned but also enflame the entire world. Only socialism is the answer to the class struggle which needs iron hands of the Government to eliminate the inequalities.

Labour is to be recognized correctly and rewarded sufficiently. All facilities are to accnue to these classes of people with others and even more. Profit ultimately is to be enjoyed by the workers of any work. This is the basic tenet of any Democracy in the World; otherwise the entire economic system will collapse along with the Governments. He further says that today education has become a business, creating and leading to ever increasing unemployment. It is an orphan in the hands of the capitalists.

Our esteemed Chairman is above politics and parochialism and narrow paths. The Municipal Administration is viewed always as the service of the Public above a party. He never tolerates the corrupt officials and never flinches from taking a severe action. He is a model Chairman a kind benefactor, and is strictly loyal to his party ideals.

I am fortunate to work under him. Volumes can be written about the kind and gentle character and his varied achievements. Really it is my good furtune to serve under his tenure of office as he is more particularly a well wisher of the staff and the labour who work in the office. He is both a man of action and staunch idealisits.

....o....

AC No. 48662

# Our Education Policy

-By **S. N. Murthy,**
Advocate,
Khammam.

On the occasion of successfully completing 25 years as Chairman of Khammam Municipality by Sri. Chirravuri Laxminarasaiah garu I take this opportunity to ventillite my views on the education policy of independent India. I do not venture to write any thing about Laxminarasaiah garu as is well known to most of the people through Andhra Pradesh. Perhaps, he is the only person who is serving the community as Chairman of Khammam Municipality uninterruptedly, with a break for a little period. when he was arrested, since 1952. Irrespective of his political views and idiology he is very popular in all sections of Khammam town. This is the only reason why he had been elected with a thumping majority, as Chairman of Municipality Khammam, in the recent elections during the year 1987 for a period of 5 years, eventhough his party did not get majority seats in Municipal Council.

Education is the most powerful means of Socio Economic transformation. Our educational field is being stirred through periodic changes right from the day of our attaining independance. There is no coherent and comprehensive national policy on education in our country till this day.

The state had guaranteed to endeavour and to provide free and compulsory education for all children of the country until they complete the age of 14 years and also guaranteed to promote with special care the educational and economical interest of the weaker sections of people, and, in particular, of the Scheduled Caste and Scheduled Tribes and also guaranteed against the exploitation of child hood and youth, it has also guaranteed for securing right to work and education These noble ideals have been incorporated in the chapter of directive principles of our Constitution. These directive principles with the emphasis particularly, on education, was incorporated in the Constitution, will particular to children, youth, Scheduled caste and Scheduled Tribes etc., due to social and economical conditions which existed due to legacy left by the British Coloniel regime The authors of our constitution have, with a hope that the leaders who will be governing the country, would sincerely endeavour and achieve the aim of compulsory education within a period of ten years, and the same is incorporated in the Constitution. Now if we take stock of the past, in the education field, it would be evident that our leaders have utterly failed in fulfilling the ambition of the framers of the Constitution and it resulted in the frustration of the youth of to day.

During the British Coloniel regime Lord Mecauly had formulated an educational system for Indians, which would be useful for the Britishers to rule us from England.

The educational system which was formulated by him was only made us capable of becoming efficient clerks in offices wherein the Britishers were the heads of the offices or Institutions. Left with such legacy in the field of education our leaders who are at the helm of affairs, since 3 decades in the field of education are making experiments without involving the educationists and academicians of the country. During all these years in the education field, like any other field the intellectuals, who are at the helm are only spectators and simply carried out what their political masters have asked them to do without guiding them in formulating the new educational policy which is required and essential for our country. From time to time experiments have been made in the education field for formulating the educational policy, children and youth of the country have been made scape goats, and the leaders have utterly failed in moulding them into worthy citizens of India, without any change in the system of education. With a legacy of coloniel education system mathametical calculations like 12+3 or 10+2+3 have been experimented from time to time and no serious though was given for giving purposeful education to the children and youth of the country. This is evident from the document "CHALLENGE OF EDUCATION": a Policy perspective". This document has only put together Radhakrishnan and Kothari Commission reports. Even some useful recommendations made by these commissions were not implemented by the Government. This document is only new in the sense that it has given new social science terminology.

There is no second opinion that all of us want basic and drastic changes in the education system of the country. The objectives which an education system should try to achieve be many; but is controlled by financial and political constraints. Whenever Educationists have attempted to drastically change the education system politics have come in their way. During all these years the school and the education which is an effective instrument in the service of society has been aimless and fruitless. The aim of education should be, to prepare immature to adulthood, and in short it is to shape man. This involves the nature of education and curriculum, the mode of curriculum and the teacher.

The education and the curriculum that has not provided incentive for the originality and skills of the learner and that does not develop the habit of thinking cannot make meaningful. A traveller should know the road through which he should pass. If he does not know which road is right, he would not reach his destination. The present education policy has compelled the youth to blindly take the course, trusting to his luck for the outcome. The education should lead the youth to take correct path. The modern teacher is only thinking, in terms of teaching without guiding and influenceing the youth as per his aptitude. Gandhiji has once appealed to the teachers "bring out the tallent, out of every one in the service of the nation and society".

Without elementary primary, and secondary education, in sound manner, there cannot be neither technical nor higher education. These three phases of education should be strengthened so that on completion of school stage a student should have acquired enough knowledge about various branches of human knowledge which is essential for him to choose his own line of education, that is, technical or other type of higher education. He should have basic knowledge about usefulness of either technical or scientific or other other type of education. He should have basic skill to pursue in spacialised fields. Such education

should be given in the three stages and opportunities should be given to choose his own field of education. The present system is that from the secondary stage if the student aims at to become either an Engineer or a Doctor or a Scientist, and with the aim he gets through the secondary stage of education and applies for a seat in the faculty of his choice, unfortunately, due to the faculty system of education, he is being compelled to persue his studies in the faculty in which he is neither interested nor he aimed at. Thus the youth of the country are landing in frustration.

The Prime Minister has given a populst slogan to lead India into 21st century. For such an aspiration the country needs an inspired, independent and socially committed community of Scientists and technicians. A new Ministry by name Human Resourses Development is created in the centre. It seems its aim is to find out ways and means to lead the country into 21st century. The youth of the country of this generation is craving for an education system which trains them for better living and trains them to serve the society and the country. Every where we will be reading and hearing the slogan that we want scientific education and uptil now no body has defined what is scientific education. As stated earlier I think they mean an education which will be job oriented and which make them to serve the nation by becoming Engineers, Doctors and Scientists etc., There is no use of opining Colleges and Universities which do not give job oriented education and which do not make the youth worthy citizens of country. The Colleges are producing more and more graduates, thus creating unemployment. Any graduate who will becoming out of the college would be aspiring for a job either in private or in public sector. Once he comes out of the college he is frustrated as he would not be able to secure any job either in private or in public sector. This is the case even with the technically qualified graduates like Engineers, Scientists and Doctors.

Technical and Scientific education plays an important role in the building of nation. The technical education should be made socially relevant. This is possible only when all the Indian States combinedly make radical changes in the pattern of system. The Government should aim at to produce more technicians and experts like scientists, and doctors etc., instead of starting new colleges' either open, or conventional A technical graduate is also not getting an opportunity to take out his livelihood after completing his education. The reason is obvious. I feel the defect lies in giving technical education. The technical institutions like Engineering Colleges, Polytechnics and Industrial Training Institutes are following the foot steps of non-technical educational system. My experience tells that the technical students who are coming out of their educational institutions are studying only with purpose to get through the examination by mugging up the syllabus and by preparing only for the examination. The present technical education is, that does not provide adequate encouragement to self employment. Whatever education is being given in thet echnical institutions it is only theoritical and no stress is given for practical training. Unless and until practical training is given in the technical educational institutions no purpose would be served and it will not having only practical training while he is in the educational institution, he is not able to secure job in any public or private sector, and he is also not able to start his own industry. If he is given practical training along with

the theoretical education either in the Factories or Worksites, he will be coming out from the institution with confidence and would be able to start his own concern and he would not crave for any service with others. For such type of technical education the Government and industrilist have to play a vital role. Technical educational institution cannot be expected to have its own workshops or industries and the Government should create facilities to give practical training to the students alongwith theory, by naming particular workshops, so that the students may go over to those factories and workshops etc., for practical training.

Much amount has to be spent for such type of education on a student. The Government should spend about 75% out of its allotted budget for education, particularly to give such type of technical education. The candidates who are seeking admission in Engineering or Medical Colleges should be asked to bear the cost of the training and the Government should meet the cost of training for econimically backward students. If such technical education is given it would become meaningful or otherwise it would be useless technical education and a student without any practical training will neither useful to the country nor to himself. A student should acquire enough knowledge at the secondary school age for taking technical education. Thus at the secondary stage itself basic technical knowledge should be given to the student who is aspiring for technical education. If such basic technical knowledge is given to a student at the secondary stage itself it would be useful to him to promote his higher education in the particular faculty which he chooses.

Many aspirants of technical education are unable to get admission in technical institutions due to limited number of seats. Such restrictions should not be there and every meritorious student who is seeking admission in technical institution should be given admission. For this the financial constraints will be there. To cope up to such situation the Factories and Industries should be permitted to give technical education of their choice. By permitting to open technical institutions by industr lists who are having of their own industries and Factories more technical personnel would be produced and more technical students would be getting employment opportunities.

**Role of Private Technical and NonTechnical Educational Institutions :**

There are financial constraints with the Government to open ideal educational institutions. Service minded people should be given opportunity to open educational institutions in private sectors. Only those persons or Societies should be given an opportunity to open educational institutions who would take it as a public or social venture and not as a business venture. I am conscious of the fact that there are black-sheep who are running educational institutions purely as a business venture. The Government should take steps to close such institutions. Merely because there are some black-sheep all the private educational institutions should not be measured with the same yardstick. As the Government is not in a position to give meaningful and purposeful education by running ideal schools the worthy persons who take education as a public or social ervice venture should be permitted to run

educational institutions. The Government should frame rules to check malpractices in such educational institutions. The Government with a view to uplift the Schedule Caste and Scheduled Tribes and backward classes students had adopted the policy of reservation in educational institutions. Such a policy has resulted many eligible meritorious students in not getting admissions in the technical and non-technical institutions. Many meritorious students due to non-availability of admission in the faculty of their choice are pron to become frustrated. The private educational institutions will be able to give admission to such meritorious students. It would not be out of place to mention that there are many private educational institutions, in our country, which are giving better education than the institutions maintained by the Government.

Education institutions and Universities are once considered to be temples of learning. But now they have become the centres of politics. The interferrence of politicians and political parties in the day to day administration of the educational institutions is also one of the reasons resulting indescipline. Enactments and rules cannot put check for ending tution systems by the teachers and non-intereference of the politicians, excepting self imposed descipline among themselves, which will result in giving high standard of education which would make the student a worthy citizen of our country.

—o—

# "Chiravoori - A Real Marxist"

—N. Ramanuja Charya M.A.,

Change is the law of nature. We have witnessed cruel despotic days of Britishers who ruled our country living many thousands of miles away. They are very few people, unknown to our culture, customs, language. Yet they subjected us to humiliation and indignities for nearly two hundred years most inhumanely, exploiting our wealth and skill, killing in a destardly manner whatever good, and great they found in us. Our culture was doomed, and we were leading lives dependent on them with a language imported from their isles and imparted to us to make us once for all to forget our languages sweet. What a change in our fortune. Our civilised history we claim began on this globe millions of years B.C. when even eating and civilized life were unknown to any nation in the world.

Some times I hand my head in shame at our down fall. A country so large as ours extending from the Himalayas to Kanyakumari has fallen to pieces at the hands of thugs, pirates, business men, from outside; should this trend in history be allowed to go on?

For all this, the causes are manifold.But foremost amongst them come our disunity, divisions enemity and lack of foresight to visualise the extend dangers, lack of patriotic spirit intimes of emergency. We ignored than and glue very little importance to these factors them until our entire country fell flat unable to recover even for centuries.

Wind again blew in our favour as if the Mother-Country stood calling her sons to revolt and to break the bands of colonialism once for all in this Country. Great sons were borned in our country to lead us in the struggle, Gandhiji, Tilak, Nehru were to cite a few at the National level and there were many at the State and District levels.

We received inspiration from other Global leaders like Lenin, Tolstoy, Marx and Lincoln and many from Britian, Germany Japan, Italy etc. Which also produced eminent history-makers and Democrats. With the emergence of such stalwarts, colonialism fell like a tent caught by fire. Sovereigns fell; red flags arose every where.

The History students the scholars of Toynby who study these changes carefully can understand more deeply the all-round changes that have evertaken the world.

However these were not happy times for us to be satisfied and to be we could not afford to be mere silent spectators.

To this class of patriots, Sri Chiravoori Lakshminarasaiah, belongs at our state level and more so at the level of the Telangana region.

Sri. Chiravoori is drawn to the path of Marxisum inspired by its philosophy propounded by KarlMarx, and Engels which spreaded mostly in Russia, China and other countries under the leadership of Lenin, Mao, Hochimin at all. Really it is he who planted the party in Khammam soil

To declare themselves as Communists in those feudal days was not an easy thing as both the Govt. and its landlords were against the common man. The Communists sought for radical change, through the introduction of various measure like land reforms, land ceiling, education employment opportunities for all etc. Sri. Chiravoori participated in all important movements and attended famous Congress Meetings at Tripura inspired by Gandhiji. Subhash and fire brand patriot Bhagat Singh. He daringly stood against many lathi charges, arrests, Jail Life, seeluded life, etc., He proved himself as a born leader spirited by his love for his Mother Country. Though born in Sanatana Brahmin family, he is more attracted to leftist ideals, broke the caste barriers, and mingled with Harijans and other down-trodden people in society. He worked as Secretary for Andhra Mahasabha for many years. In 1944 he organized the 12th Andhra Maha Sabha in Khammam. In those days rifts came openly between extremists and moderates. Many luerious posts were offered to him both from party and public. The Liberation armed struggle of Telangana also attracted him and he served from that platform too. The struggle continued upto 1951 and he was then its leader in those days from Mahabubabad area. Rajakars raided his house many times and he was arrested by the Govt. after the Police Action also. One traitor gave secret information to the Police then, who arrested him and put to severe punishment in dark dungeon cells. His name was so popular that even while in Jail he was elected as a Ward Councillor and as the Chairman, and since its inception in 1952 he has been the Chairman of the Municipality of Khammam Town with a few breaks.

In conclusion, Sri Chiravoori is but a living example of a true leader adroit, and Chivalrous, a leader-cum-worker and belongs to the old hand of patriots without any dross of selfish nature. I am really happy that a great son of the Khammam soil has brought credit and a name to the Communist Party really standing on its propounded ideals. He took the movement to the people in villages which is now dominating every where in the District fighting the Government for every genuine cause with its Red flag and its symbol of sacrifice.

In India the Communist Party it was the first Opposition Party in every state and at the centre. It can substitute the ruling party and is the watch dog of Democracy. It is almost in a ruling stage in all villages which is the result of the efforts of its leaders like Chiravoori.

**—N. Ramanuja Charya M.A.,**



గౌరవనీయులైన శ్రీ నీలం సంజీవరెడ్డి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు ఖమ్మం
పట్టణమునకు విచ్చేసిన సందర్భములో 1956-57



గౌరవనీయులైన శ్రీ గోపాల్ రావు ఎక్బోటే పురపాలక సంఘ శాఖామాత్యులను ఖమ్మం
పురపాలక సంఘము వారు సన్మానించుట 1955

మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రివర్ కమిటీ వారు జూలై 1971లో ఖమ్మం పురపాలక
సంఘమును సందర్శించిన సందర్భములో





మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ రిఫార్మ్స్ కమిటీ వారు మార్చి 1971లో ఖమ్మం పురపాలక
సంఘమును సందర్శించిన సందర్భములో





మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఎక్స్‌పర్ట్ కమిటీ వారు జూలై 1971లో ఖమ్మం పురపాలక సంఘమును సందర్శించిన సందర్భములో









శిరా రోడ్డు వద్ద మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణమునకు శంకుస్థాపన

1981



ఖమ్మం పురపాలక సంఘ సభ్యులు 1981 నుండి 1986 వరకు



శ్రీ యల్. యన్. గుప్తాగారితో వీరాచారి



ఖమ్మం పురపాలక సంఘ సభ్యులు 1981 నుండి 1986 వరకు



ది· 26-1-1988న దామాయి గూడెం ఫిల్టర్ బెడ్డు ఆవరణలో పిల్లల
పార్కు ప్రారంభోత్సవమున



1986, 1987 సంవత్సరములో విముక్తి, పథకం క్రింద పాకిపని వారికి జీవనోపాధికి
వ్యాపారము నిమిత్తము వస్తువులు పంపకము.







హస్తకళల ప్రదర్శన ప్రారంభోత్సవం.



1987 సంవత్సరములో ఖమ్మం గుమాస్తాల సంఘ భవనములో హస్తకళల ప్రదర్శనలు





ది· 26-1-1988న దానవాయి గూడెం ఫిల్టర్ బెడ్డు ఆవరణలో పిల్లల
పార్కు ప్రారంభోత్సవమున



దిం 26-1-1988న దామాయి గూడెం ఫిల్టర్ బెడ్సు ఆవరణలో పిల్లల
పార్కు ప్రారంభోత్సవమున



ఇందిరానగర్ కాలనీ నుండి ముస్తఫానగర్ వరకు ఐ·డి·యస్·యం·టి· స్కీం క్రింద
80 అడుగుల బైపాస్ రోడ్డు ప్రారంభోత్సవము







సూర్యాపేట రోడ్డు జంక్షన్ నుండి ఇల్లెందు రోడ్ వరకు ఐ.డి.యస్.యం.టి. స్కీం
క్రింద 100 అడుగుల బైపాస్ రోడ్‌కు ప్రారంభోత్సవము





ది· 26-1-1988న రామాయి గూడెం ఫిల్టర్ బెడ్డు ఆవరణలో పిల్లల
పార్కు ప్రారంభోత్సవము :



## ANDHRA PRADESH OPEN UNIVERSITY

Prof. C. NARAYANA REDDY,
M A. Ph.D., D.Litt.
Vice-Chancellor

6-3-645, Somajiguda,
HYDERABAD–500 482 (A.P.)


Date: 4-9-1987

# సందేశం

జాతీయోద్యమంలో ప్రజాహిత సేవా రంగములో 50 సంవత్సరముల రాజకీయ చరిత్ర గల మరియు 25 సం॥లు ఖమ్మం పురపాలక సంఘ అధ్యక్షులుగా పనిచేసిన శ్రీ చిర్రావూరి లక్ష్మినరసయ్యగారికి నా శుభాకాంక్షలు తెలియచేస్తూ ఈ కార్యక్రమము జయప్రదము కావాలని కోరుకుంటున్నాను.

సినారె
సి. నారాయణరెడ్డి

# అభినందనలు

— యర్రం విశ్వనాథంగుప్త

సకల చరాచరములనే
యకలంకుడు సృష్టిజేసి యాపై వానిన్
ప్రకటితముగ పాలించునొ
సకరుణుడై యట్టి మూర్తి సాకును మిమ్మున్ ॥

పురపాలక సంఘమునకు
నరపాలుడు వోలె మిగుల న్యాయ పథమునన్
చరియించుచు చిరకాలము
పుర వృద్ధికి పాటుబడవె? భూసురవర్యా! ॥

నీ వ్యక్తిత్వము నీ వచోగరిమయున్
నీ భావగాంభీర్య మా
యవ్యాజంబగు నీ చరిత్రయును నీ
వ్యాపార దక్షత్వమున్
సువ్యాప్తంబగు నీ యశో విభవమున్
స్ఫూర్తిన్ వివేకంబులున్
సువ్యక్తంబగు నెల్లవారలకు విన్నన్
జూడ జూడన్ సఖా! ॥

నాటి తెలంగాణ చాటిన యనిలోన
వీర సైనికుడవై వెలసినావు
నైజాము పాలన బేజారు కలిగింప
దానినంతము సేయ తరలినావు
ఘనుడైన పాదుషా కష్టాల నెదిరించి
జేలుఖానాలోన జేరినావు
బహిరంగ సభలలో బాహాటముగనాటి
దుష్ట పాలన నెంతో దూరినావు ॥

ధైర్యసాహస పటుతర శౌర్యములను
జూపి స్వాతంత్ర్య సమరాన జొచ్చినావు
దానిసత్వము మీబోటి భటుల వలన
సమసి పోయెను లక్ష్మినరసయ్య! వీర! ॥

## రాచరికం నుండి ప్రజాస్వామ్యం వరకు

# ఖమ్మం పట్టణ చరిత్ర

## [క్రీ. శ. 591 — 1988]

—పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు ఎం.ఏ.,

ఆంధ్రదేశంలో ప్రాచీన చరిత్ర ప్రసిద్ధిగల పట్టణాలలో ఖమ్మం ఒకటి. ఇది కాల పురుషుని విభిన్న ప్రహారాలకు ఎదురొడ్డి నిలిచి మన ప్రాచీన చరిత్రకు,సంస్కృతికి, నాగరికతకు చిహ్నంగా నేటికి వర్ధిల్లుతూ ఉంది. ఎంతో అమూల్యమైన చరిత్రను తనగర్భంలో దాచుకొని గత తన వైభవ ప్రాభవాలను మనకు అందిస్తూ వుంది. ఎందరెందరో మహారాజులను, వీరపురుషులను, సాధు పురుషులను, సత్పురుషులను, మహాకవులను,గాయకులను శిల్పులను ఈ పట్టణము ఆదరించి, సుస్వాగతం పలికి అతిథి మర్యాదలను నెరపింది. కొన్ని కొన్ని సమయాలలో అన్యాయాలకు అవమానాలకు గురి అయింది. అయినా నిండుమనంతో తొణకక, బెణకక తన గత వైభవాన్ని చాటి చెపుతూనే వుంది.

ఈ పట్టణ ప్రాచీన నామం"స్తంభాద్రి". ఇది క్రమంగా కంబాద్రి, కంబము మెట్టు, ఖమ్మం మెట్టు అయి చివరకు నేడు ఖమ్మంగా మారింది. ఈ పేరుతోనే నేడు అందరికి సుపరిచితం అయింది.

ఈ పట్టణంలోని పెద్దకొండపైన గల శ్రీలక్ష్మీ నృసింహస్వామి వారిదేవాలయం అతి ప్రాచీనమైంది. తన భక్తాగ్రేసరుడైన ప్రహ్లాదుణ్ణి రక్షించటానికి శ్రీ మహా విష్ణువు నృసింహరూపుడై ఇక్కడి ధ్వజ స్తంభం నుండే ఉద్భవించి, హిరణ్యకశిపుణ్ణి సంహరించి తన భక్తుణ్ణి కాపాడాడని అందువల్లనే ఈ పట్టణానికి"స్తంభాద్రి" అనే పేరు వచ్చిందని అంటారు. అయితే ఈ ఐతిహ్యాన్ని బలపరిచే చారిత్రకాధారాలు మనకు ఎక్కడా లభించటం లేదు. అదే నిజమైతే మన ఖమ్మం పట్టణానికి యుగాంతర చరిత్రగూడా ఉన్నట్లు మనం భావించవచ్చు. చారిత్రకాధారాలు లేని పుక్కిటి పురాణాలను నమ్మటం కష్టం గనుక ఆ విషయం వదలి వేస్తున్నాను.

'స్తంభాద్రి' అనే సంస్కృత పదంనుండే "కంబాద్రి" అనే తెలుగురూపం ఏర్పడిందని, అదే క్రమంగా కంబముమెట్టు ఖమ్మముమెట్టుగా మారిందని చెబుతూ ఉంటారు. ఈ పట్టణానికి ఇన్నిపేర్లు వాడుకలో ఉండడం చేత దీన్ని మనం అంగీకరించడం తప్ప లేదనుకుంటాను.

'ఖమ్మంమెట్టు' అనే పదం ఉచ్చరించటానికి కొంత శ్రమ ఉంది గనుక మన ప్రభుత్వంవారు"మెట్టు" పదాన్ని తొలగించి "ఖమ్మం"గా పేరు మార్చారు. దీని వల్ల నష్టంలేదు. స్వల్ప సమయంలో శ్రమ లేకుండా పట్టణం పేరు చెప్పుకునే అవకాశం ఏర్పడింది. ఇది మోదావహమైన విషయం. ఈ పట్టణం సముద్రమట్టానికి 315 అడుగుల ఎత్తున ఉంది.

A C No. 48662

ఆంధ్రశాతవాహనులు, ఇక్ష్వాకులు, శాలంకాయనులు ఆనందగోత్రులు మొదలైన ఆంధ్రరాజుల కాలంలో ఖమ్మం పట్టణాన్ని గురించిగాని లేదా ఈ ప్రాంతాన్ని గురించి గాని ఎద్విధమైన చారిత్రకాధారాలు లభించటం లేదు. క్రీ.శ. 591 వ సంవత్సరంలో హిందూరాజైన మహాదేవ శర్మ అనేవారు ఈ ప్రాంతానికి అధికారిగా ఉండేవాడు. ఆనాడు ఇది ఆయనకు రాజధానీ నగరం. ఈ రాజుకు తొమ్మిదవతరం వాడైన మహాదేవరాజు క్రీ.శ. 950 వ సంవత్సరం ప్రాంతంలో ఏలికగా ఉన్నప్పుడు ఓరుగల్లు పట్టణంనుండి తమకు లభించిన గుప్తధనంతో రంగారెడ్డి, లక్ష్మారెడ్డి వెలమారెడ్డి అను సోదర త్రయం ఖమ్మం వచ్చి దీనిని ఆక్రమించినట్లు విశదమౌతుంది. వీరే ఖమ్మం దుర్గమును నిర్మించారు. దీనిని నిర్మించటానికి వీరికి పది సంవత్సరాలకాలం పట్టినట్లు తెలుస్తూ వుంది. దుర్గ ప్రవేశం క్రీ.శ. 1006 లో జరిగింది.

ఖమ్మం పట్టణానికి అత్యంత శోభను కలిగించేది ఈ దుర్గమే. దీనిని నేడు ప్రజలు ఖిల్లా అని వ్యవహరిస్తూ ఉంటారు. ఇది పాతపేటలో వుంది. ఈ కోట సుమారు మూడు వందల అడుగుల ఎత్తుగల బ్రహ్మాండమైన ఒకరాయిపైన నిర్మింపబడింది. దీని వైశాల్యం 1/18 చదరపు మైళ్ళు ఈ ఖిల్లాకు చుట్టూ ఒక పెద్ద ప్రాకారం పెద్దపెద్ద రాళ్ళతో నిర్మించబడింది. దీనికి అచ్చటచ్చట రెండేసి మూడేసి బురుజులను నిర్మించారు. ఈ బురుజులపైన ఫిరంగులు ఉంచబడ్డవి. ఈ ప్రాకార కుడ్యం 40 నుండి 80 అడుగుల ఎత్తుండును. 15 నుండి 20 అడుగుల వెడల్పుండును. ప్రతి బురుజు పైభాగం 45 అడుగుల వెడల్పు లోపలికి దిగటానికి మెట్లు ఉన్నాయి. ప్రతి బురుజుపైన రెండు ఫిరంగులు, ఒక నీటి కుండి వుంది. యుద్ధ సమయాలలో దీనిని నీటితో నింపుతారు.

కోట లోపలికి ప్రవేశించటానికి రెండు ముఖద్వారాలున్నాయి. లోపలి సింహద్వారం నలువైపుల చదరంగా ఉండి, ముప్పది అడుగుల ఎత్తున పెద్ద పెద్ద రాళ్ళతో నిర్మించబడి వుంది. దీనికి సమీపంలో 6 అడుగుల ఫిరంగి ఉంది. కోటలోపల భాగంలో చాలా మహమ్మదీయుల గృహాలు వున్నాయి. ఎన్నో ప్రాచీన కాలపు శిథిలాలు ఇక్కడ కనిపిస్తాయి. ఒక పెద్ద మసీదు వుంది. ఈ మసీదును కోట గోడలపైన వున్న చిన్న గోడల్ని జఫరుద్దౌలా(ధంసా) నిర్మించాడు. ఇవి ఇటుకతోను, సున్నంతోను నిర్మింపబడ్డాయి. ఇక్కడ ఒక పెద్దదిగుడు బావి 80 అడుగుల పొడవు 20 అడుగుల వెడల్పు గలది వుంది. లోపలికి దిగటానికి రాతిమెట్లు, అందమైనవి వున్నాయి. ఖమ్మంలోనీటికుళాయిలు ఏర్పాటు కాకముందు ప్రజలు ఈ మధుర జలాలనే త్రాగటానికి ఉపయోగించేవారు.

కోట సింహద్వారం దాటి లోపలికి కొద్దిదూరం వెళ్ళింతర్వాత కొద్దిదూరంలో మనకు అసలు దుర్గం కనిపిస్తుంది. దీన్ని ఎక్కటానికి చిన్నమెట్లున్నాయి. ఈ మార్గంలో చిన్న చిన్న రాతిగోడలు గల ఆవరణాల్లో ద్వారాలున్నాయి. దీన్ని ప్రజలు "వాలోహస్వారు" అంటారు. దీనిలో బాగా నిర్మింపబడిన వేదిక వుంది. దీనిపైన నాలుగు ఫిరంగులున్నాయి. వీటిపైన "రఘనవాఖరుకునుద్దౌలా" "జఫరుద్దౌలా" అనే లిఖిత శాసనాలు కన్పిస్తాయి. ఇది 1135 వ హిజ్రీ. దీనికి క్రీ.శ. 1768వ సంవత్సరం అవుతుంది.

రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, వెల్మారెడ్డి మొదలైనవారు ఈ దుర్గాన్ని పాలించే రోజుల్లో ఓఢ్ర గజపతి రాజులు ఈ దుర్గాన్ని జయించి తమ స్వాధీనంలోకి తీసుకొని 1424 వ సంవత్సరం వరకు పరిపాలించారు.

కాకతీయ సామ్రాజ్య పతనానంతరం మహాంధ్ర వీరులైన కాపానాయుడు ప్రోలానాయుడు అనే ప్రభుభక్తి పరాయణులు ఖమ్మం ప్రాంతంలో నివసించి మళ్ళీ ఆ సామ్రాజ్య పునరుద్ధరణకు ప్రయత్నం చేశారు. కాని వారి కృషి ఫలించలేదు. ఆ పిమ్మట క్రీ.శ. పదిహేనవ శతాబ్దంలో ఆ రాజ్యంలోని సేనానియో, మంత్రియో అయిన "షితాబుఖాన్" అనే బిరుదుగల సీతాపతిరాజు మళ్ళీ

ఎంతో ప్రయత్నంతో ఈ కోటకు అధిపతి అయి తన శౌర్యసాహసాలతో ఈ ప్రాంతాన్నంతా పరిపాలించాడు. గోలుకొండ సుల్తానులలో ప్రపథముడైన కులికుతుబ్‌షా క్రీ.శ. 1526 వ సంవత్సరంలో షితాబుఖానుతో భయంకరమైన యుద్ధము చేసి ఈ ప్రాంతాన్ని వశపరచుకున్నాడు. ఆ పిమ్మట ఇది అసఫ్‌జాహి నిజాంవంశం వారి వశమైంది. ఆ పిమ్మట ఖమ్మం దుర్గానికి ఆ వంశం వారు తమ అధికారులను నియమించి వారిద్వారా పరిపాలన సాగించారు. మహాక్రూరుడు, హింసయే ప్రధాన సాధనగాగల జఫరుద్దౌల అట్టివారిలో ఒకడు. ఇతనికి "ధంసా" అన్న పేరుగూడా వుంది. ఇతనిపేరుతో "ధంసలాపురం" అన్న గ్రామం నేటికి ఖమ్మంలో సమీపంలో వుంది. ఈ ధంసా తెలంగాణా తూర్పుభాగాన్నంతా తన దండయాత్రలతో, దోపిడీలతో అల్లకల్లోలం చేశాడు.

ఆంధ్రభోజుడని, సాహిత్య సమరాంగణ చక్రవర్తి అని విఖ్యాతుడయిన విజయనగర ప్రభువు శ్రీకృష్ణదేవరాయలవారు తమ ఆంధ్రదేశ దిగ్విజయ యాత్రలో ఖమ్మం దుర్గాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆ మహారాజా అష్టదిగ్గజ కవులలో ఒకడైన నందితిమ్మన్న (ముక్కు తిమ్మన్న) వ్రాసిన పారిజాతాపహరణం అనే కావ్యంలోని ఈ క్రింది పద్యంవల్ల తెలుస్తుంది.—

సీ॥ ఉదయాద్రి వేగయత్నోద్ధతి సాధించె:
వినుకొండ మాటమాత్రన హరించె:
గూటముల్సెదరంగ కొండవీడ గలించె:
బెల్లము కొండ యచ్చెల్లఁ జెఱిచె:
దేవరకొండయు ద్వ్రార్తి భంగము చేసె:
జల్లిపల్లె సమగ్ర శక్తిఁడులిచెఁ
గినుక మీఱ వసంతి గిరిక్రిందు పడిఁజేసె:
గంబంబుమెట్టు గ్రక్కున గదల్చె:
తే॥ జలనికాయము కాలిపట్టుల నెయదఁచుఁ
గటకమును నింక వనుచు నుత్కళ మహీశుఁ
దను దినమ్మును వెఱచు నెవ్వనికి నతఁడు
రాజమాత్రుండె శ్రీ కృష్ణరాయ విభుఁడు.

అదే కాలంలో ఖమ్మం పట్టణంలో నివసించిన ప్రముఖ విద్వత్కవి, నరాంకిత విముఖుడు, మహావిద్వాంసుడు అయిన శ్రీ హరిభట్టు ఈ ఖమ్మం పట్టణాన్ని తన వరాహ పురాణంలో ఈ క్రింది పద్యంలో వర్ణించాడు. చూడండి.

సీ: వరుణ దిగ్వేధి నేపురసంబ్రవహించెఁ
పావన సలిల సంపన్న మున్న
దీపించెనే పురిగోపికా మానసా
స్పదవర్తి చెన్న గోపాలమూర్తి
భాసిల్లెనే వీట బ్రహ్లాదభక్తిని
శ్రాణి కోదండ నృసింహశార్ఙపాణి
యే పట్టణంబునఁ జూపట్టె
హిత పద్మహేళి వీరేశబాలేందు మౌళి
చతుర చతురంగ బల రత్న సౌధయూధ
బాలగోపుర తోరణసకల వర్గ
పౌర వారాంగనా జన ప్రముఖవస్తు
మేదురంబట్టి కంబము మెట్టు పురము.

ఆయన సకల సంపదలతో భోగభాగ్యాలతో విలసిల్లే ఖమ్మం పట్టణాన్ని ఇంక చక్కగా వర్ణించినట్లే, అదే గ్రంథంలో వేరొకచోట "శ్రీమహిత స్తంభాచల సముద్ధామీ పట్టణ"మని గూడా తెలిపి ఉన్నాడు. కంబము మెట్టునకు "స్తంబాద్రి" అన్న పేరు ఉన్నట్లు దీనిని బట్టి స్థిరపడుతుంది.

ఈ కవి కంబముమెట్టు పట్టణాన్ని వర్ణించినట్లే పట్టణశోభను ద్విగుణీకృతం చేసే కోటను వర్ణిస్తూ వ్రాసిన ఈ పద్యాన్ని చూడండి. ఎంత మనోహరంగా ఉందో!

గీ॥ ఆంధ్ర మండల గిరి దుర్గహారలతకు
విమలనాయక రత్న భావముఖరించి
యున్నతోన్నత శైల సంపన్న మగుచు
సకల పుట భేదనముల కెన్నికకు నెక్క-

ఈ పట్టణాన్ని దీనికి శోభను సమకూర్చే తదితర చారిత్రక స్థలాలను ఇంకటి మనోహరంగా వర్ణించిన ఈ మహాకవి అష్టఘంటావధాన పరమేశ్వర బిరుదాంకితుడు. అంతేగాక హనుమత్ర్ప సాదలబ్ధి వరప్రసాద సహజ సారస్వతవేత్త. ఇతడు వైదిక బ్రాహ్మణుడు. ఈటూరివారి వంశాలంకారం- ఇతని తండ్రి రామపండితుడు. తల్లి తిమ్మాంబ. ఇతడు యజుర్వేది. ఆపస్తంభ సూత్రుడు. భారద్వాజ సగోత్రుడు. పరమ పవిత్రుడు. నరస్తుతి పరాంఙ్ముఖుడు.

ఈ హరిభట్టు సంస్కృతాంధ్రాలలో పండితుడు. ఉభయ భాషలలోను సమానంగా, సమర్థవంతంగా కవిత్వం చెప్పగల దిట్ట. ఆంధ్రభాషలో మత్స్య, వరాహ నరసింహ పురాణాలను, శ్రీమదాంధ్ర మహాభాగవతం లోని షష్ఠ్యైకాదశ, ద్వాదశ స్కంధాలను సమర్థవంతంగా తెనిగించిన ఉద్దండ పండితుడు. అదే విధంగా సంస్కృత భాషలో "రతి రహస్యం" అనే కామ శాస్త్ర గ్రంథాన్ని రచియించిన ధీరుడు. దీనిని గద్వాల సంస్థానాధీశ్వరుడైన సోమ భూపాలుడు క్రీ.శ. 1769 వ సంవత్సరంలో పద్యాలుగా తెనిగించాడు. అదే విధంగా ఈ సంస్కృత రతిరహస్యాన్ని జర్మనుదేశీయుడయిన "స్మిత్"పండితుడు 1846 వ సంవత్సరంలో తన భాషలో ప్రకటించినట్లు శ్రీనిడదవోలు సుందరేశ్వరరావుగారు తెలిపి ఉన్నారు. ఇట్టి మహా విద్వాంసుడు మహాకవి మనఖమ్మం పట్టణవాసి కావటం మనకెంతో గర్వకారణం-ఆనంద దాయకం.

ఈ మహాకవి కీర్తి ప్రతిష్ఠలను, నరస్తుతిపరాఙ్ముఖతను శ్రీకృష్ణదేవరాయ ప్రభువులు తమ ఆంధ్రదేశ దిగ్విజయాలకు ముందే విని యున్నారో లేక దిగ్విజయానంతరం తెలుసుకున్నారో సరిగా తెలియవచ్చుటలేదు.కాని ఆ మహా ప్రభువు, ఆ వైష్ణవభక్తాగ్రేసరుడు క్రీ. శ. 1513వ సం.లో తమ మాతా పితరుల పుణ్యలోక సంప్రాప్తికోసం, వరధనాన్ని ఆపేక్షించనిఈ హరిభట్టు మహాకవిని ప్రార్థించి 'చిన్నవల్లె' అనే గ్రామాన్ని శ్రీరామ సముద్రంగా మార్చి భద్రాచల మహాక్షేత్రంలో శ్రీరామ సన్నిధిలో దానిని దానంచేసి ఆంధ్రభాషపట్ల కవి పండితుల పట్ల తనకుగల ఎనలేని భక్తి ప్రపత్తులను చాటుకున్నాడు. తనకు తులలేని కీర్తి ప్రతిష్ఠలను సంపాదించుకున్నాడు.

తెలంగాణాలోని భిన్న ప్రాంతాలలో జన్మించిన పాలకురికి సోమనాథుడు, వేములవాడ భీమకవి, పిల్లలమఱ్ఱి పినవీరభద్రుడు, బమ్మెరపోతరాజు కూచిమంచి తిమ్మకవి మొదలైన ఉద్దండ పండితులతో కవులతో అన్ని విధాల సరిపోలిన ఈ హరిభట్టు మహాకవి మన కంబము పురవాసి కావటం ఈ పురప్రజల భాగ్య విశేషమని చెప్పకతప్పదు.

ఈ కవి శేఖరుడు క్రీ. శ. 1475-1535 సంవత్సరాల నడిమికాలంలో ఖమ్మంలో జీవించి తన అమూల్యమైన గ్రంథాలను ఆంధ్ర జాతికి అందించి ఉన్నాడు. ప్రబంధ వాఙ్మయం ప్రభువుల ఆదరణకు పాత్రమై పల్లకిలలో ఊరేగుతూ ఉన్న కాలంలో నిష్ఠ మకర్మగా పౌరాణిక గ్రంథాలువ్రాసి తాను స్మార్త బ్రాహ్మణుడైనా, వైష్ణవభక్తి ప్రపత్తులతో 'శ్రీరామానుజ పాదపద్మయుగళీ చింతా సమాయుక్తుడన్' అని చెప్పుకొని వైష్ణవ దేవతలకు తాను వ్రాసిన గ్రంథాలను అంకితం చేసిన మహనీయుడు. మహాశయుడు. ఇతడు శివమతద్వేషికాడు.

ఈ పట్టణానికి ఎనిమిది వైపులా ఆంజనేయ స్వామి దేవాలయాలు ఉన్నాయి. ఈ అష్టమూర్తులతో పట్టణం దిగ్బంధం చేయబడింది. హరిభట్టు హనుమదుపాసకుడు కనుకనే ఆయన తాను వ్రాసినఏకాదశ,ద్వాదశ స్కంధాలను ఆ మారుతీ దేవునికి అంకితం చేసి తన జన్మను ధన్యం చేసుకున్నాడు. తనకు ముందున్న ఏపూర్వ కవి చేయని పనిని తానుచేసి శ్రీరామ భక్తాగ్రేసరుడైన ఆ ఆంజనేయస్వామి కృపకు పాత్రుడు కాగలిగాడు.

ఖమ్మం ప్రాంతాన్ని రెడ్డి ప్రభువులు పాలించారు. వీరు ఈ ప్రాంతాన్ని మూడువందల సంవత్సరాలు పాలించినట్లు తెలుస్తూఉంది. వారి తరువాత నందపాణి, కాక్నూరు గుడ్లూరు వంశాలవారు ఈ ప్రాంతంలో రాజ్యాధిపత్యం వహించారు.

షితాబు ఖాను పాలన తరువాత 1512లో గోలు కొండసులతాన్లు, ఆ పిమ్మట అసఫ్‌జాహి వంశంవారు ఈ ప్రాంతాన్ని పాలించినట్లు లోగడ తెలిపి ఉన్నాను.

1301వ ఫసలీలో నిజాం ఈ ఖమ్మం దుర్గాన్ని నవాబు షౌకత్‌జంగ్ పూర్వీకులకు జాగీరుగా ఇచ్చాడు. హైద్రాబాదు రాష్ట్రంపైన ఇండియా గవర్నమెంటువారు 1948 వ సం॥లో. పోలీసుచర్య జరిపేంతవరకు ఇది ఆ జాగీరు దారులపాలనలోనే ఉంది.

దాదాపు 15 వందల సంవత్సరాల కాలం ఖమ్మం పట్టణం దాని పరిసర ప్రాంతాలన్నీ హిందూ మహమ్మదీయ రాజుల పాలనలో ఉంది. ఆ రెండు మత సంస్కృతులు ఈ ప్రాంతంపైన తమ ప్రభావాన్ని ప్రాభవాన్ని ప్రసరింపజేశాయి.

ఇంతవరకు రాచరికవ్యవస్థను, మీ ముందుంచాను. వివిధ కాలాలలో ఖమ్మం పట్టణాన్ని పాలించిన ప్రభువులనుగురించి తెలియజేశాను. హైద్రాబాదు రాష్ట్రంపైన పోలీసుచర్య జరగటంతో ఎన్నో మార్పులు వచ్చాయి. భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం జరిగింది. ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగింది. 1953వ అక్టోబరు 12వ తేదీన ఖమ్మం జిల్లా ఏర్పడింది. ఇక దీని క్రమ వికాసం దినదినాభివృద్ధి గాంచింది. ఆ విషయం కొంతముచ్చటిస్తాను.

నైజాం ప్రభుత్వ పరిపాలనాకాలంలోను ఖమ్మం పట్టణం మునిసిపాలిటీగానే ఉండేది. దానిని ఆనాడు "లోకల్ ఫండ్ ఆఫీస్" అని వ్యవహరిస్తూ ఉండేవారు. ప్రభుత్వం వారిచే నామినేట్ చేయబడ్డ సభ్యులు కమిటి మెంబర్లుగా ఉండేవారు. రివెన్యూ డివిజనల్ ఆఫీసరు ఈ కమిటీకి అధ్యక్షులుగా ఉండి కార్యకలాపాల పర్యవేక్షణ చేస్తూ ఉండేవారు.

1952వ సంవత్సరంలో ఖమ్మం మునిసిపాలిటీకిప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయి. జైలులో ఉన్న శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారి పేరును పార్టీ కార్యకర్తలు ప్రతిపాదించారు. పరోక్షంగా వారు ఎన్నికలలో అఖండవిజయాన్ని సాధించారు. ఆ తరువాత అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల పోటీలో వారు ఒక్క ఓటు మెజారిటీతో అధ్యక్షులుగా ఎన్నికఅయినారు. ఆనాటినుండి నేటివరకు కొంతకాలం మాత్రం శ్రీ గెల్లా కేశవరావు శ్రీ చోడవరపు పాపారావు, శ్రీ రంగుభట్ల యజ్ఞనారాయణ గారలు అధ్యక్షులుగా వ్యవహరించారు. మరి కొంతకాలం స్పెషలు ఆఫీసరు పరిపాలనా బాధ్యతలు నిర్వహించారు. దాదాపు 35 సంవత్సరాల ప్రజాస్వామ్య వ్యవస్థలో ఖమ్మం మునిసిపాలిటీకి శ్రీ చిర్రావూరివారు 25 సంవత్సరాలకాలం అధ్యక్షులుగా ఉండి ఈ పట్టణ అభివృద్ధికి ఎంతో కృషిచేశారు. పట్టణాన్ని అధునాతన రీతిలో తీర్చి దిద్దటానికి నీటి సౌకర్యం కల్పించటానికి, రోడ్లను వెడల్పు చేసి యాన సౌకర్యం కల్పించటానికి గణనీయ నీయమైన కృషిచేసి, నిస్వార్థ సేవాపరాయణులని అన్ని పార్టీల ప్రశంసల నందుకుంటూ మచ్చలేని రాజకీయ వాదిగా, మహా మనిషిగా పేరుపొంది ఖమ్మం పౌరుల మన్ననలకు పాత్రులౌతున్నారు. అది శ్రీ చిర్రావూరి వారి వీరి పాలనలోని ప్రత్యేకత. విశిష్టత.

32 మునిసిపల్ వార్డులుగల ఈ ఖమ్మం పట్టణాన్ని ఢిల్లీ మద్రాసు నగరాల మధ్యగల బ్రాడిగేజి రైల్వేలైన్లు దీన్ని పాత కొత్త పేటలుగా విభజించాయి. ఈ రెండు పేటలు ఒక దానితో మరొకటి వ్యాపార వాణిజ్య రంగాలలో పోటీ పడుతూ దినదినాభివృద్ధిని పొందుతున్నాయి. ఈ రెండు పేటలమధ్యలోగల రైల్వే స్టేషను, రైల్వేప్లాటుఫారం ఎల్లవేళల జనంతో కిటకిటలాడుతూ ఉభయ పేటల ప్రజల కలయికకు కూడలిగా వర్ధిల్లుతూ ఉంది.

ఈ పట్టణానికి దక్షిణపు దిక్కునగల మున్నేరు అనే జీవనది, ప్రవహిస్తూ ప్రజలకు ఉపయోగపడే మధుర పానీయాలనందిస్తూ తన ప్రాచీన చరిత్రను చాటుకొంటూ ఉంది. అదేవిధంగా నాగార్జునసాగర్ పెద్ద ఎడమ కాలువ ఈ పట్టణం చుట్టూ తిరిగి పారుతూ పట్టణ శోభను ఇనుమడింపచేస్తూ ఉంది. అదే విధంగా పదవ శతాబ్దంలో రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, పెద్మారెడ్డి అనే సోదరులు ఖిల్లా నిర్మాణంతోపాటు నిర్మించిన లకారం చెరువు నేటికి మంచి స్థితిలోఉండి ప్రజలకు నిర్మలమైన మంచినీటి నందిస్తూ వ్యవసాయాభివృద్ధికి ఎంతో తోడ్పడుతూ ఆరెడ్డి ప్రభువుల ఔదార్యగుణాన్ని చాటుతూ ఉంది.

ఇక ఖమ్మం పట్టణానికి ఈశాన్య దిశలో గుట్టపైన ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ప్రాచీన దేవాలయం 'స్తంభాద్రి' అనే తన నామాన్ని సార్థకం చేస్తూ ప్రహ్లాదుని భక్తి భావతత్పరతను మనకు విశదం చేస్తూ ఉంది. ఖమ్మం పట్టణం పాతపేటకు నడిబొడ్డులోగల ఖిల్లా, దాని సమీపంలోని భ్రమరాంబా సమేత శ్రీరామలింగేశ్వర స్వామి, శ్రీలక్ష్మీ నృసింహస్వామి, రామాలయం, వేంకటేశ్వరస్వామి నిజాంపేట హనుమద్దేవాలయం. పాతపేట కొత్తపేటల రెండింటిని కలిపే రైలుగేటువద్దగల హనుమద్దేవాలయం, గుంటుమల్లేశ్వరస్వామివారి దేవాలయం, పాండురంగ విఠలమందిరం, శంకర మఠం, కాల్వగట్టు ఆంజనేయస్వామి వారి దేవాలయం ఈ నగర ప్రాచీనతను, పవిత్రతను, భక్తి భావతత్పరతను, తమ తమ గాధలతో చాటి చెపుతూ తమ ప్రశస్తిని వేనోళ్ళ చాటుకొంటున్నాయి.

జ్ఞాన విద్యుత్ప్రవాహిన్యాంధ్ర భాషా నిలయం అనే విద్యార్థి సంఘ గ్రంథాలయం విజ్ఞాన నికేతనం, ప్రభుత్వం వారు నెలకొలిపిన కేంద్ర గ్రంథాలయం ప్రజలకు ఉచితంగా విజ్ఞానాన్ని అందిస్తున్నాయి. అదే విధంగా ప్రభుత్వ గ్రంథాలయానికి ప్రక్కనగల ప్రెవిలియన్ గ్రౌండు ఆటలు ఆడుకోవటానికి వైజ్ఞానిక ప్రదర్శనలు జరుపుకోవటానికి పెద్ద పెద్ద బహిరంగ సభలు నిర్వహించటానికి ఎంతో తోడ్పడుతూ ఉంది. ఖమ్మం పట్టణంలోగల వర్తక సంఘభవనం సభలు సమావేశాలు జరుపుకోవటానికి ఎంతో అనువైంది.

తిరుమల తిరుపతి దేవస్థానంవారి కల్యాణ మంటపం జాహ్నవి వరలక్ష్మమ్మగారి కల్యాణ మంటపం వేములపల్లివారి కల్యాణమంటపం, శిరంవారి సత్రం ఆర్వపల్లివారిసత్రం జాగిరిమర్చంట్సు అసోసియేషన్ హాలు, గుమస్తాల సంఘభవనం మొదలైనవన్నీ వివాహాది శుభకార్యాలు జరుపుకోవటానికి ఎంతో తోడ్పడుతున్నాయి.

అంబా, శ్రీనివాస, సత్యం, రాఘవ, సుందర్, నర్తకి, రేవతి, వినోద, అన్నపూర్ణ ప్రభాత్, కిన్నెరసాని మొదలైన సినిమా హాళ్ళన్నీ ప్రజలకు విజ్ఞాన వినోదాల నందిస్తున్నాయి.

ఖమ్మం పట్టణానికి చుట్టూ బియ్యం మిల్లులు, నూనె మిల్లులు, పప్పు మిల్లులూ ఎన్నో ఉండి దీని సౌభాగ్యాన్ని ఇనుమడింప జేస్తున్నాయి. వివిధ ధాన్యాల కొనుగోలు విక్రయాలకు ఒక పెద్ద మార్కెట్టు యార్డు ఉంది. దీనిలో రోజూ లక్షల రూపాయల వ్యాపారం జరుగుతూ ఉంటుంది.

ఇక విద్యా విషయకంగా ఖమ్మం పట్టణాభివృద్ధిని చూస్తే తెలంగాణాలోని ఏజిల్లా కేంద్రంలోను ఇంకటి అభివృద్ధి లేదంటే అతిశయోక్తి లేదు (ఒక్క వరంగల్లు పట్టణం తప్ప)

నైజాం పరిపాలనలో ఖమ్మంలో ఒక హైస్కూలు రెండు మూడు ప్రాథమిక పాఠశాలలు మాత్రం ఉండేవి. నేడు ఇరవై మూపైకి పైబడ్డ ప్రాథమిక మాధ్యమిక పాఠశాలలు ఉన్నాయి. అదే విధంగా ఇరవైకి పైబడ్డ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. 5 జూనియర్ కళాశాలలు, 3 డిగ్రీ కళాశాలలు ఒక పాలిటెక్నిక్ కళాశాల ఉన్నాయి.

వీటిలో మహిళా కళాశాల 4 బాలికల ఉన్నత పాఠశాలలు, 1 జూనియర్ బాలికల కళాశాల ప్రత్యేకంగా స్త్రీల కొరకు ఏర్పడి ఉన్నాయంటే స్త్రీవిద్యపట్ల ఇక్కడి ప్రజలకు పెద్దలకు ఎంతటి అభిమానం ఉందో ద్యోతక మౌతుంది.

మిగిలిన విద్యా సంస్థలన్నింటిలోను విద్యార్థినీ విద్యార్థులు కలసి మెలసి చదువుకుంటూ ఉన్నారు.

ఇక్కడ ఉన్న జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఆర్ట్సు సైన్సు మరియు కామర్సు కోర్సులతో విద్యగావింప బడుతూఉంది. ఆధునిక పద్ధతిలో సైన్సుకు సంబంధించిన ప్రయోగశాలలు ఈ కళాశాలల్లో నెలకొల్పబడి ఉన్నాయి.

ఇక రాజకీయరంగంలో ఖమ్మంలో ఉన్నంత అభి వృద్ధి, చైతన్యం మరెక్కడా లేదు. ఇక్కడ ఉన్నన్ని పార్టీలు ఎక్కడాలేవు.

ఏ రంగంలో చూచినా, ఎటు చూచినా నేడు ఖమ్మం మూడు పూవులు ఆరుకాయలుగా దినదినాభివృద్ధి నందుతూఉంది. ఈ ప్రగతి పథంలో పయనించే పట్టణా నికి ప్రజాస్వామ్యం పట్ల ప్రగాఢ విశ్వాసంగల శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారివంటి నిస్వార్థ సేవా పరాయణులు, మచ్చలేని రాజకీయ నాయకులు పట్టణ మునిసిపల్ అధ్యక్షులుగా ఉండటం ఎంతో విశేషం.

ఈ ఖమ్మం పట్టణానికి "భారద్వాజాశ్రమం" అనే మరో పేరు ఉండటాన్ని బట్టి చూస్తే మహాకవి హరిభట్టు భరద్వాజ గోత్రుడు కావటంవల్ల ఆపేరు వచ్చిందో లేక ఆ మహాకవి పట్టణంలో 'భరద్వాజాశ్రమాన్ని' స్థాపించి అందులో ఆయన భగవత్ చింతనతో కాలం వెళ్ళదీయ టాన్నిబట్టి ఆపేరు గూడ వాడుకలోకి వచ్చిందో తెలి యదు. కనుక దీనిని గురించి మరికొంత పరిశోధన చేయ వలసిఉంది.

....o....

# పురపాలక సంఘం నిర్మాణం - ఎన్నికలు

—మంచికంటి రాంకిషన్‌రావు,

యమ్.ఎల్.ఎ.,

ప్రాచీన ఆంధ్రనగరాలలో ఖమ్మం ఒకటి. ఇది స్తంభాద్రి, కంభాద్రి కంబంమెట్టు, ఖమ్మంమెట్టు ఖమ్మం పేర్లతో పరిణామం చెందుతూ వచ్చిన చారిత్రికప్రదేశం. ఇచ్చటగల అతిపురాతనమైన స్తంభాద్రి నరసింహస్వామి ఆలయం దీనికి పేరు రావడానికి కారణంగా చెప్పబడు తోంది. ఇచ్చటగల ఖిల్లా(కోట)క్రీ.శ.1006లో సుమారు 300 అడుగుల ఎత్తులో కట్టబడి మూడొందల సంవత్స రాలపాటు రెడ్డివంశరాజుల పాలనలోవున్నది. ఆ తర్వాత యిది 1424 లో గోల్కొండ నవాబుల వంశమైంది. ప్రాచీన కవులలో దిట్టమైన హరిభట్టు 1472-1535 సంవత్సరాల మధ్యకాలంలో కంబంమెట్టు నివాసిగా వున్నట్లు తెలుస్తున్నది.

గోల్కొండనవాబుల రాజ్యంలో అంతర్భాగమైన ఖమ్మం 1905 వరకు జిల్లా కేంద్రంగా వుండేది. నిజాం పాలకులు తమ పరిపాలనా సౌలభ్యం మేరకు వరం గల్లును జిల్లాకేంద్రంగా మార్చారు. ఖమ్మంను తాలూకా కేంద్ర స్థాయికి తగ్గించారు. ఖమ్మం-మధిర తాలూకాలకు కలిపి ఖమ్మంలో సబ్‌కలెక్టర్(దువ్వం తాలూక్దారు)నియ మించారు.

1901 సంవత్సరంలో నిజాంప్రభుత్వం అయిదు వేల జనాభాకలిగిన ప్రతిబస్తీని "మజ్లిస్ సఫాయిగా" ప్రక టించింది. వీటిపై లోకల్‌ఫండు కమిటీకి సర్వాధికారాలు వుండేవి.దీనికి సబ్‌కలక్టర్ ప్రెసిడెంటు ఆయన నామినేట్ చేసిన కమిటియే పనిచేస్తుండేది. 1910లో ఖమ్మం పుర పాలక సంఘంగా (బల్దియా-ఖమ్మం) ప్రకటించబడింది. అయినా ఎక్కువ భూభాగం షౌకత్‌జంగ్ బహద్దూర్ జాగీరు క్రిందనే వున్నది. ఆనాడు జిల్లాలోవున్న జనాభా, శుక్రవారపు పేట, పాకశివాలయం ప్రాంతజనాభా అంతా జాగీరు పరిపాలన క్రిందనే వుండేది జాగీర్దారుకు రెవిన్యూ, పోలీసు యంత్రాంగం వుండేది. అయినా ఈ ప్రాంత మంతా 1937 లోనే మున్సిపలు పరిధిలోకి వచ్చింది.

అయినా ప్రతిమూడేండ్లకొకసారి డిప్యూటీ కలె క్టర్ అధ్యక్షులుగా నామినేట్ చేయబడిన కమిటీ ఒకటి యేర్పడి పనిచేస్తుండేది. ఈ విధంగా యేర్పడిన మొదటి కమిటీకి వైస్ ఛైర్మన్‌గా శ్రీ వర్మా శ్రీనివాసరావుగారు నియమించబడ్డారు. ఈ విధంగా ప్రజాతంత్ర పద్ధతిలో ఎన్నికలు జరిగేవరకు నామినేటెడ్ కమిటీలే యేర్పడి పనిచేస్తుండేవి.

## ఎన్నికలు

1952 లో హైద్రాబాదు రాష్ట్ర శాసనసభకు ఎన్ని కలు జరిగాయి. అప్పటికి ఖమ్మం జనాభా 28 వేలు. అప్పటి కాంగ్రెసు ప్రభుత్వం జనాభాప్రాతిపదికగామాస్టర్ ప్లాన్ నొకదానిని తయారుచేసి ఆమోదించింది. 1953లో తిరిగి ఖమ్మంపట్టణ కేంద్రంగా ఖమ్మం జిల్లాయేర్పాటు అయింది.

1952 జూన్ నెలలో మున్సిపల్‌కౌన్సిలుకు ప్రజా తంత్ర పద్ధతిలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో

కమ్యూనిస్టు పార్టీ 11 సీట్లు సాధించి అఖండ విజయం పొందింది. శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు వరంగల్లు జైల్లో డిటెన్యూగా వుండగానే కౌన్సిలరుగా ఎన్నికయ్యారు. కమ్యూనిస్టు పార్టీ బలపర్చిన ప్రజాసోషలిస్టు పార్టీకూడా 2 స్థానాలు సాధించుకున్నది. కాంగ్రెసు 4 స్థానాలను సంపాదించుకున్నది. ఈ విధంగా పదిహేడు మంది అభ్యర్థులు కౌన్సిలుకు ఎన్నుకోబడ్డారు. స్థానిక సంస్థలపై తమ ఆధిపత్యాన్ని వదులుకోటానికి సిద్ధంగా లేని ప్రభుత్వం మెజారిటీని మైనారిటీగా మార్చేప్రక్రియను ప్రవేశపెట్టింది. ముగ్గురు అధికారులకు, నలుగురు అనధికారులకు ఓటింగు హక్కు కల్పించి కౌన్సిలుకు నామినేటు చేసింది. దీంతో మొత్తం 24 మంది కౌన్సిలు సభ్యులయ్యారు.

కౌన్సిల్ ఎన్నికలు జరిగినాలుగు నెలలు గడచినా అధ్యక్షపదవికి ప్రభుత్వం ఎన్నికలు జరుపలేదు. తుదకు నవంబరు 11 వ తేదీన ఎన్నికలు జరిగాయి. కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ మాదిరాజు రాంకిషన్‌రావుపై ఒక్కఓటు మెజారిటీతో శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య గారు ఖమ్మం మొదటి మున్సిపల్ ఛైర్మన్‌గా యెన్నికయ్యారు. కాగా జనరల్‌గారికి, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సుగ్గుల లక్షయలింగం గుప్తగారికి సరిసమానంగా ఓట్లు రావడంతో జరిగిన టాస్‌లో శ్రీ గుప్తగారు ఉపాధ్యక్షులైనారు.

ఖమ్మం మున్సిపాలిటీ ఈ విధంగా ఆరంభమైంది. ఆరు సంవత్సరాల తర్వాత కమ్యూనిస్టుపార్టీ తరపున ఎన్నికైన ముగ్గురు అభిమానులు కాంగ్రెసు గూటిలోకి ప్రవేశించారు. తాము ఆశించిన ఫలితం చేరువకాగానే కాంగ్రెసువారు శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య గారిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినెగ్గించుకున్నారు కాంగ్రెస్ అభ్యర్థులయిన శ్రీ గెల్లా కేశవరావు గారు అధ్యక్షులుగాను, శ్రీ ఎల్లాప్రగడ కృష్ణమూర్తిగారుఉపాధ్యక్షులుగాను ఎన్నికయ్యారు.

## రెండవసారి ఎన్నికలు

1951 లో కేవలం యెన్నికద్వారానే- ప్రజాస్వామ్య పద్ధతిలో కౌన్సిలును యేర్పాటు చేసే తలంపుతో ప్రభుత్వం ఎన్నికయిన 19 మంది సభ్యులలో మునిసిపల్ కౌన్సిలు యేర్పాటు చేసింది. దీంతో 1952 కు పూర్వం 1952 తర్వాత అమలులో వున్న నామినేషన్ల పద్ధతికి తెరపడినట్లయింది.

1961 లో జరిగిన ఎన్నికల్లో కూడా శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రంగుభట్ల యజ్ఞనారాయణగారిపై, ఒక ఓటు మెజారిటీతో తిరిగి అధ్యక్ష పదవికి ఎన్నికయ్యారు. ఇదే విధంగా డాక్టర్ రంగాచారిగారు కూడా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ చౌడవరపు పాపారావు గారిపై ఒక ఓటు మెజారిటీతో ఉపాధ్యక్షులుగా గెలుపొందారు.

కమ్యూనిస్టుపార్టీ తరపున పోటీచేసి గెలుపొందిన యిరువురు కౌన్సిలర్ల ఎన్నిక చెల్లదంటూ కాంగ్రెసువారు కోర్టులో పిటీషను దాఖలు చేశారు. ఫలితంగా వీరిద్దరూ మూడేండ్ల తర్వాత తమ కౌన్సిలు సభ్యత్వాన్ని కోల్పోయారు. తిరిగి యథాప్రకారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టటం, అదినెగ్గటం జరిగింది. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రంగుభట్ల యజ్ఞ నారాయణగారు అధ్యక్షులుగాను, శ్రీ చౌడవరపు పాపారావుగారు ఉపాధ్యక్షులుగాను గెలుపొందారు.

సరిగ్గా ఇదే సమయంలోనే శ్రీ లక్ష్మీనరసయ్య గారిని ప్రభుత్వం అరెస్టుచేసి రెండు సంవత్సరాలపాటు డిటెన్యూగా జైల్లో నిర్బంధించింది.

కౌన్సిలు అధ్యక్ష పదవికి ఎన్నికైన అనతికాలంలోనే శ్రీ రంగుభట్ల యజ్ఞనారాయణ గారు అకాలమరణం చెందడంతో ఉపాధ్యక్షులుగా నున్న శ్రీ చౌడవరపు పాపారావుగారు అధ్యక్షులయ్యారు.

1966లో జైలునుండి విడుదల కాగానే తిరిగి పురపాలక సంఘానికి శ్రీ చిర్రావూరిగారు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. 1967 లో మూడవసారి కౌన్సిలుకు జరిగిన ఎన్నికలు పూర్తయ్యేవరకు వీరు ఈ పదవిలో కొనసాగారు.

ఇరవై నలుగురు సభ్యులతో 1967 లో మూడవసారి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల అనంతరం కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కాంగ్రెసు మధ్య జరిగిన పోటీలో శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు మున్సిపాలిటీకి తిరిగి అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కఠారి అప్పారావుగారు ఓడింపబడ్డారు. ఛైర్మన్ పార్టీ తరఫున వుపాధ్యక్షులుగా పోటీ చేసి శ్రీ కవిరాజమూర్తిగారు గెలుపొందారు. ఈసారి కౌన్సిలు తన పదవీ కాలాన్ని యే విధమైన ఒడి-దుడుకులు లేకుండా ప్రశాంతంగా పూర్తి చేసుకోగలిగింది.

ప్రజాతంత్ర పద్ధతిలో ఎన్నికలు ప్రారంభమైన 1952 నాటి నుండి మూడు తరంలు పూర్తి అయిన 1972 వరకు పురపాలక సంఘం వయస్సు దాదాపు 19 సంవత్సరాలు. ఈ 19 సంవత్సరాల కాలంలో సుమారుగా 14 సంవత్సరాలపాటు శ్రీ చిర్రావూరిగారు మూడేండ్లపాటు శ్రీ గెల్లా కేశవరావు గారు, రెండేళ్ళపాటు శ్రీయుతులు రంగుభట్ల యజ్ఞనారాయణ, చౌదవరపు పాపారావుగార్లు కలిసి అధ్యక్షపీఠాన్ని అలంకరించారు.

## స్పెషల్ ఆఫీసరు పాలన

1972 ల ప్రారంభంలో ముఖ్యమంత్రిగా వున్న శ్రీ పి.వి. నరసింహారావుగారు కాలపరిమితి పూర్తయిన మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుపకుండా స్పెషల్ ఆఫీసర్లను నియమించి నగర పాలనా బాధ్యతలు వప్పగించింది. ఈ విధానాన్ని రాష్ట్ర వ్యాపితంగా అమలు జరిపింది.

ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధిని ఆశించి ప్రజలెన్నుకున్న కౌన్సిళ్ళకు బదులు స్పెషలాఫీసర్లచే పాలించాలని అనుకుందోగాని, ప్రజ మాత్రం అనేక యిబ్బందులకు గురికావటం జరిగింది. ఈ యదార్థంఆనాడు ముఖ్యమంత్రిగా వున్న శ్రీ టంగుటూరు అంజయ్యగారి దృష్టికి రాగా పది సంవత్సరాల స్పెషల్ ఆఫీసర్ల పాలనలో మున్సిపాలిటీలు పూర్వంకన్న అధ్వాన్నంగా వుండటం గమనించి 1981 లో పురపాలక సంఘాలకు ఎన్నికలు జరిపించారు.

## నాల్గవసారి ఎన్నికలు

1981 ఆగస్టులో నాల్గవసారిమున్సిపల్ ఎన్నికలు జరిగాయి. ఓటర్లు 32 మంది కౌన్సిలర్లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెసుకు 13 స్థానాలు, మార్క్సిస్టుపార్టీ అభ్యర్థులు 11 మంది, ముగ్గురు సి. పి. ఐ. అభ్యర్థులు, యిద్దరు అర్స్ కాంగ్రెసువారు, ముగ్గురు ఇండిపెండెంట్లు గెలిచారు. కాంగ్రెసుకు వ్యతిరేకంగా మిగిలిన రాజకీయ పార్టీలు సీట్ల సర్దుబాటు చేసుకున్నాయి.

పురపాలక సంఘ అధ్యక్ష పదవిపై మోజు వుంచిన కాంగ్రెసు ఎల్లప్పుడూ స్వతంత్ర అభ్యర్థులపై వల వస్తూనే వుంది. ఈసారికూడా ఎన్నికయిన నలుగురు సభ్యుల్లో ముగ్గురిని తనలో యిముడ్చుకొన్నది. మరో స్వతంత్ర అభ్యర్థి అధ్యక్ష ఎన్నికల్లో పాల్గొనేవీలు లేకుండా కాంగ్రెసువారు కోర్టునుంచి స్టే తెచ్చారు.

ఆగస్టు 23వ తేదీన అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. మార్క్సిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కాజాసు లక్ష్మీనరసయ్య గారిపై తిరిగి ఒక ఓటు మెజారిటీతో అధ్యక్ష పదవి నలంకరించారు. అయిదేండ్లపాటు శ్రీ చిర్రావూరిగారు ఈ పదవిలో ప్రశాంతంగా గడిపారు.

పురపాలక సంఘ అధ్యక్షపదవికి నాలుగుసార్లు జరిగిన ఎన్నికలలో నయితం శ్రీ చిర్రావూరిగారు విజయం సాధిస్తూనే వచ్చారు. కాగా కాంగ్రెసువారుకూడా రెండుసార్లు అవిశ్వాస తీర్మానాల ద్వారా ముగ్గురు అధ్యక్ష

పదవిని అలంకరించారు. ఈ విధంగా ప్రజాతంత్ర పద్ధతిలో జరుగుతున్న ఎన్నికలలో పురపాలక సంఘ అధ్యక్ష పదవిని పరోక్షంగా ఎన్నుకోవటానికి 1986 లో ప్రభుత్వం చరమగీతం పాడింది. తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యక్ష ఎన్నికలను ప్రవేశపెట్టింది.

## ప్రత్యక్ష ఎన్నికలు

మూడు దశాబ్దాలపాటు రాష్ట్రంలో తిష్టవేసుకొని యధేచ్ఛగా పరిపాలన సాగించాక కాంగ్రెసు క్రమేపీ ప్రజల అభిమానాన్ని కోల్పోసాగింది. ఫలితంగా 1983 లో జరిగిన జనరల్ ఎన్నికలలో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వం శ్రీ ఎన్.టి. రామారావు గారి నాయకత్వంలో యేర్పడింది. అనేకమైన నూతన ఆలోచనలతో అధికారం చేపట్టిన తెలుగుదేశం ప్రభుత్వం స్థానిక సంస్థల అధ్యక్షులను పరోక్షంగా ఎన్నుకునే పద్ధతిని రద్దు చేసింది. ప్రజలందరూ నేరుగానే పురపాలక సంఘ అధ్యక్షులను ఎన్నుకోవాలనే నిర్ణయంతో మున్సిపాలిటీకి 1987 మార్చిలో ఎన్నికలు జరిపించింది.

ఈ ఎన్నికలలో మార్క్సిస్టుపార్టీ అభ్యర్ధిగా శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య కమ్యూనిస్టుపార్టీ అభ్యర్ధిగా డాక్టరు పి. గోర్కి, కాంగ్రెసు అభ్యర్ధిగా శ్రీ కాబాసు లక్ష్మీనరసయ్యగార్లు మాత్రమే గాక జనతాపార్టీ, బి.జె.పి. వగైరా పార్టీలతోబాటు "ఇందిర ప్రియదర్శిని" తరపున శ్రీ గెల్లా కేశవరావు మరో యిద్దరు స్వతంత్రులతో కలుపుకొని ఉపసంహరణల తర్వాత 9 మంది అభ్యర్ధులు రంగంలో మిగిలారు.

ప్రధానమైన పోటీ మార్క్సిస్టుపార్టీ- కాంగ్రెసు మధ్యనే జరుగగా మార్క్సిస్టుపార్టీ అభ్యర్ధి శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు కాంగ్రెసు అభ్యర్థిపై 3500 ఓట్ల మెజారిటీతో యీ ప్రత్యక్ష ఎన్నికల్లో కూడా విజయం సాధించారు. మిగిలిన ఏడుగురు అభ్యర్ధులు డిపాజిట్లను కోల్పోయారు.

ఇదే సంవత్సరంలో 33 వార్డులకు కూడా కౌన్సిలర్లను ఎన్నుకోవలసి వుండగా మార్క్సిస్టుపార్టీ-తెలుగుదేశం సీట్లసర్దుబాటు చేసుకొన్న సి.పి.ఐ.యం. అభ్యర్ధులు 10 మంది, తెలుగుదేశం నలుగురు, కాంగ్రెసు 16 మంది స్వతంత్రులు ముగ్గురూ ఎన్నుకోబడ్డారు. ఇందిరా ప్రియదర్శిని అభ్యర్ధులు 25 మంది పోటీచేయగా ముగ్గురు గెలుపొందారు. సి.పి.ఐ. అభ్యర్ధులు 23 మంది పోటీ చేశారు. కాని యే ఒక్కరూ గెలుపొందలేదు. అందరూ ధరావతులు కోల్పోయారు ప్రస్తుత కౌన్సిలు ఈ విధంగా యేర్పడింది.

## ఛాంబర్ ఆఫ్ మున్సిపల్ ఛైర్మన్

1952 జనరల్ ఎన్నికల తర్వాత హైద్రాబాదు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు పంచాయితీలకు ఎన్నికలు జరిపించింది. వీటిని ప్రజలకు చేరువ చేసి, సమర్థవంతమైన స్వపరిపాలన సంస్థలుగా రూపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పంచాయితీరాజ్ మంత్రి ఆధ్వర్యంలో స్వతంత్రంగా పనిచేసే విధంగా ఒక సంస్థను ఏర్పాటు చేశారు. దీనిలో మున్సిపల్ అధ్యక్షులు, పంచాయితీ అధ్యక్షులు సభ్యులుగా వుండేవారు. ఈ పంచాయితీరాజ్ సంఘానికి స్వర్గీయ మాడపాటి హనుమంతరావు తొలి అధ్యక్షులు. శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

1956 నవంబరులో ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగింది. అయినా న్యాయపరమైన చిక్కులవల్ల ఆంధ్ర-తెలంగాణా పంచాయితీరాజ్ సంఘాలు 1964 వరకు వేర్వేరుగానే పనిచేస్తూ వచ్చాయి. న్యాయశాస్త్రపరమైన ఆటంకాలు తొలగిన తర్వాత ప్రభుత్వం తెలంగాణా-ఆంధ్ర కలిపి ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ మున్సిపల్ ఛైర్మన్స్, పేరుతో ఒకే సంస్థగా యేర్పడింది. యీనాటి వరకు యిది ప్రభుత్వ గుర్తింపుగల సంస్థగా పనిచేస్తున్నది. ప్రస్తుతం దీనికి బందరు మున్సిపల్ ఛైర్మన్ శ్రీ పేర్ని కృష్ణమూర్తి, ఎం.ఎ.ఎల్.ఎల్.బి. గారు

అధ్యక్షులుగా వున్నారు. శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య గారు ఈ సంస్థ యేర్పడిన నాటినుండి కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తూ వస్తున్నారు.

పురపాలక సంఘాలఅవతరణ నాటినుంచి నాలుగు పర్యాయాలు జరిగిన ఎన్నికలలో ప్రతిసారీ అధ్యక్ష పీఠాన్ని అలంకరించి రెండుదశాబ్దాలపాటు అధ్యక్ష పీఠాన్ని రెండుదశాబ్దాలపాటు కొనసాగించటమే గాక ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ మున్సిపల్ ఛైర్మన్ల ఎగ్జిక్యూటివ్ మెంబరుగా కూడా మూడున్నర దశాబ్దాలనుంచి కొనసాగుతున్న ఏకైకవ్యక్తి. శ్రీ చిర్రావూరి లక్ష్మీ నరసయ్యగారు ఇటీవల అధ్యక్ష పదవికి జరిగిన ప్రత్యక్ష ఎన్నికలలో సయితం పట్టణ ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న శ్రీ లక్ష్మీనరసయ్యగారే నేటి పురపాలక సంఘ అధ్యక్షులు.

—మంచికంటి రాంకిషన్‌రావు

....o....

# చిర్రావూరితో స్నేహం – మధుర స్మృతులు

....కోదాటి నారాయణరావు

రాజకీయరంగంలో ఖమ్మం ఒక ప్రత్యేకతను గడించుకున్నది. 1934లో మూడవ ఆంధ్రమహాసభ ఖమ్మంలో జరుపవలెనని స్వ॥ ఐతరాజు జీడికంటి రామారావు ఊటుకూరి లక్ష్మీనారాయణరావు, పైడిపల్లి హనుమయ్య, కొలిపాక కిషన్‌రావు మొదలయిన వారు సంకల్పించగా అది జరుగటానికి వీలులేదని ఖమ్మంలోని పూర్వాచార పరాయణులైన ప్రముఖులు అవరోధాలు కల్పించారు. ఖమ్మంలో ఈ మహాసభ సంఘర్షణల మధ్య జరిగింది. 3/4 సంవత్సరాలవరకు ఖమ్మం పట్టణంలో ఈ కల్లోలం చెలరేగి మారుమ్రోగింది. తర్వాత సంఘ సంస్కరణకు నిలయమైనది. మరికొద్ది కాలానికే రాజకీయరంగంలో జాతీయవాదం, కమ్యూనిజం, బీజాలు పడి అతిత్వరలోనే వృక్షాలయి రాజకీయకల్లోలానికి కారణభూతమైనది. ఆ వివరాలలోనికి పోతే అది కొల్లాపురం రామాయణంలాగా తయారు అవుతుంది. ప్రస్తుతానికి ఈపాటి ప్రస్తావనచాలు.

1942 అంతర్జాతీయ రంగాలలో రెండవ ప్రపంచ యుద్ధం తీవ్రంగాసాగుతూ రష్యా ప్రవేశించగానే దానిని అప్పటి వరకు సామ్రాజ్యవాద యుద్ధమన్న కమ్యూనిస్టులు ప్రజా యుద్ధంగా పరిణమించిందని నిర్ధారించి దానికి అనుగుణ్యమైన విధానాన్ని నిర్ణయించుకున్నారు. కాంగ్రెసు భారతదేశం వరకు ఆ యుద్ధం సామ్రాజ్యవాద యుద్ధమని నిర్ణయించింది. దీనికి అనుకూలంగా క్విట్

ఇండియా తీర్మానం చేసింది. కాంగ్రెసు నాయకులంతా నిర్బంధించబడినారు. కార్యకర్తలు పరిపాలనను స్తంభింప చేయాలని చూశారు. దీనికి కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకం. ఉభయుల మధ్య తీవ్రమైన విభేదాలు పొడచూపినవి. నేను, నా సహచరులు కాంగ్రెసు క్యాంపులో ఉన్నాము. మిత్రులు సర్వదేవభట్ల రామనాధం, చిర్రావూరి లక్ష్మీనర్సయ్య, వబ్బ రాజు రంగారావు మొదలయిన వారు కమ్యూనిస్టుపార్టీలో వున్నారు. విధానపరమైన సంఘర్షణ ఉభయ సంస్థల మధ్య ఉన్నప్పటికీ మా కార్యక్రమాలకు కూడా ఉండటం సహజం. చాలా చోట్ల ఈ సంఘర్షణ ప్రతిఫలించి రాగాన పడింది. కొట్లాటలు, దెబ్బలాటలు చాలాచోట్ల జరిగినవి. కాని ఖమ్మంలో మాత్రం ప్రశాంత వాతావరణం భంగ పడకుండా అందరం చూశాము. అంతేకాదు ఏ కార్యక్రమాల్లో తీవ్రమైన విభేదాలకు అవకాశంలేదో ఆ కార్యక్రమాలన్నీ కలిసికట్టుగానే నిర్వర్తించేవాళ్ళం. విభేదాలు ఉన్నచోట ఎవరి దారిన వారు ఘర్షణపడకుండా కార్యక్రమాలు నిర్వర్తించుకునేవారు. ఈవిధమైన కార్యక్రమానికి ఖమ్మం ఆదర్శప్రాయమైనది. ఎన్నో కార్యక్రమాలు పార్టీ విభేదాలు చోటుచేసుకోకుండా నిర్వర్తించాము. దీనికి కేవలం మా కృషి మాత్రమేకాదు కమ్యూనిస్టు పార్టీలో వున్న ప్రముఖవ్యక్తులు రామనాధం, లక్ష్మీనరసయ్య పెర వెల్లి వెంకట రమణయ్య మొదలయినవారుకూడ కారణ భూతములు. వ్యక్తిగతమైన మా స్నేహ సౌహార్దాలకు రాజకీయాలు ఏమాత్రంలోటు కలుగనీయలేదు.

అనేక సభలు, కార్యక్రమాలు, సంయుక్తంగా నిర్వహించాము, రామనాధంగారు ఆతిధ్యం ఇవ్వడు ఇప్పటికీ నా స్మృతి పథంలో ఉన్నాయి. అట్లే మరొక సన్నివేశం కూడా నా కెప్పుడూ జ్ఞాపకం ఉంటుంది. ధర్మవరం తొమ్మిదవ ఆంధ్ర మహాసభ తర్వాత మేము నెలకొల్పిన ఆంధ్రజాతీయ పక్షానికి పునాది కమ్యూనిస్టు నాయకుడయిన మిత్రులు శ్రీ చిర్రావూరు లక్ష్మీనర్సయ్యగారి ఇంట్లోనే పడిందని చెప్పవచ్చును. ఆహారసంబంధమైన సభ ఒకటి ఖమ్మంలో నిర్వర్తించాము. దానికి స్వా॥ మంగమూరి నర్సింగరావుగారు అధ్యక్షులుగా వచ్చారు. వారి మకాం లక్ష్మీనర్సయ్య గారి ఇంటిలో. కాంగ్రెసు విధానాలను దేశంలో ప్రచారం చేయడానికి ఒక పార్టీ నెలకొల్పితే ఏవిధంగా ఉంటుంది? పరిణామాలు ఎట్లా ఉంటాయి అన్న విషయంలో నర్సింగరావు గారితో నేను లక్ష్మీనర్సయ్య గారి ఇంటిలో చర్చించాను. ఆ పర్యవసానం గానే ఆంధ్రజాతీయ పక్షం నెలకొల్పాము. లక్ష్మీనర్సయ్య గారిని ప్రశంశిస్తూ వ్యాసం వ్రాస్తే ఈ తరుణంలో ఆ పార్టీకి ప్రతికూలమైన ప్రముఖ కార్యకర్త ఇంటిలో చర్చ జరుగడం, అదికూడా జాతీయ పక్షానికి ప్రతికూల కార్యక్రమము మితవాదనాయకుడు నర్సింగరావు గారితో చర్చించడం, అదే ఆంధ్రజాతీయపక్షం కావడం ఒక విచిత్ర సన్నివేశం.

సుమారు 5,6 సంవత్సరాలు అయింది కాబోలు ఒక కమ్యూనిస్టు ప్రముఖ మిత్రుడు ఖమ్మం వెళ్ళి చిర్రావూరిని కలిసి మాట్లాడుట మీ ప్రజాసేవా జీవితంలో మరపురానిది ఏది అని అడిగాడట. ఆయన ప్రత్యుత్తరంగా నేను కోదాటి నారాయణరావు ఖమ్మంలో పనిచేసిన కాలం అన్నాడట. ఆ మిత్రుడు తిరిగి నాకు కలసిఆసంగతి నాకు చెప్పాడు. నేను మా మైత్రి, కలిసికట్టుగా పనిచేయడం అంతా వివరించి చెప్పాను. ఇప్పటికీ వారితోకాలం గడిచినా, మిత్రుడు రామనాధంగారు తరుచుగా మా ఇంటికి వచ్చి ఇష్టాగోష్ఠి జరుపుతూ ఉంటారు. చిర్రావూరు హైదరాబాదుకు వచ్చిన మొదలా ప్రధానంగా మా ఇంటికి వచ్చి క్షేమసమాచారములు విచారించి వెళ్ళుతుంటారు. ఆకాలం, ఆ సన్నివేశాలు, జీవితంలో మధురస్మృతులుగా ఈనాటికీ నిలిచి ఉన్నాయి.

....o....

# మరపురాని మహావ్యక్తి శ్రీ చిర్రావూరి

—హీరాలాల్ మోరియా

మునేరు అనబడే నది, ఆ నది ఒడ్డున ఒక పట్టణం ఉంది. రమారమి వేయిసంవత్సరాలకు పైబడిన ఘనమైన చరిత్రను కాలగర్భంలో దాచుకొని, ఈనాటికీ దినదినాభి వృద్ధి నందుతూ ఉన్న వర్ధమాన నగరం అది. అదే నేటి మన ఖమ్మం—ఒకనాటి ఖమ్మంమెట్టు, అలనాటి స్తంభగిరి, లేక స్తంభాద్రి.

ఖమ్మం ఒకనాడు తెలుగు రాజుల పరిపాలన లోను, ఆ పిమ్మట మహమ్మదీయ రాజుల ఏలుబడిలో ఉన్న కీలక పట్టణంగాను, మహమ్మదీయ సర్దారుల పరిపాలనా కేంద్రంగాను ఉంటూ ఉండేదని చరిత్రకారులు చెబుతున్నారు. ఈ పట్టణానికి కవచంలాగా వున్న అతి జన దుర్భేద్యమైన ఎత్తయినకోట వెనుకటి వైభవాన్ని, రాచఠీవిని ఒలకబోస్తూ నేటికీ తన ప్రాచీన వైభవం తాలూకు అవశేషాలను కనుపింపజేస్తూ నిలిచి వున్నది. ఎందరో వీరులు, భక్త శిఖామణులు, కవులు, గాయకులకు నిలయమైన ఈ పట్టణంపేరు వింటే, ఈ ప్రాంతంలో నివసించి, ప్రభుత్వ అధికారాన్ని సైతం పరిగణించకుండా తన యిష్టదైవం అయిన శ్రీ రామునికి ప్రభుత్వ ఖజానాను లెక్కచేయక తానాషా ఆజ్ఞలనుగూడ ధిక్కరించి, భద్రాచల మహాక్షేత్రంలో శ్రీ రామాలయం కట్టించిన భక్తరామదాసు జ్ఞాపకం వస్తాడు. అదేవిధంగా నృసింహపురాణం, వరాహపురాణం భాగవతమష్ట, ఏకాదశ ద్వాదశ స్కంధాలు వ్రాసి వినుతికెక్కిన హరిభట్టు స్మృతిపథంలోకి వస్తాడు. ఈ మహా కవి గ్రంథాలు మదరాసు నేషనల్ లైబ్రరీలో నేటికీ భద్రపరచబడి వున్నాయి. అతడు తన గ్రంథావతరణలో స్తంభాద్రి చరిత్రను కళ్ళకు కట్టినట్లు అభివర్ణించాడు.

స్తంభాద్రిగా పూర్వం ప్రసిద్ధికెక్కిన ఖమ్మం ప్రాంతంలో ఆచార్య నాగార్జునుడు మొదలైన బౌద్ధాచార్యులు పర్యటించి, ఇక్కడ తమ మత ప్రచారం గావించి, మతకేంద్రాలను నెలకొల్పి ప్రజలలో చైతన్యం కలుగజేసినట్లు ఈ పట్టణ సమీపంలోని నేలకొండపల్లి వద్ద లభించిన బౌద్ధస్తూపాలు, ఇతర చిహ్నాలు సాక్ష్యమిస్తున్నాయి. ఈ ప్రాంత భూగర్భంలో ఇంకా ఇలాంటి గుప్తచారిత్రక చిహ్నాలెన్నో ఉండియుండవచ్చునని పరిశోధకులూహిస్తున్నారు.

శ్రీ కృష్ణదేవరాయలు తన దిగ్విజయయాత్రా ప్రస్తానంలో ఖమ్మమెట్టును "కదల్చి" నట్లు చారిత్రక కథనం వుంది. అట్లాగే ఎందరో వీరాధివీరులు ఈ గడ్డను కాపాడుకొంటూ తెలుగు సంస్కృతీ విభవాలను వెదజల్లుకుంటూ (కాకతీయప్రభువుల కాలంలోను) గోల్కొండ నవాబుల హయాంలోను, సామంతత్వం నెరపి ఘనత కెక్కినట్లు తెలుస్తున్నది.

ఇటీవల కాలపు చరిత్ర పుటలు తిరగేస్తే నిజాం ప్రభువుల కాలంలో ఈ జిల్లాలో వేలాది ఎకరాలకు భూస్వాములై, నిరంకుశ నిజాం సంస్కృతికి వారసులై ప్రజలకు ప్రభువులై రాచరికం నెరపిన వారలూ ఉన్నారు. తెలంగాణాలో కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభంకాక

మునుపే, ప్రజలు ఆ భూస్వాముల నిరంకుశత్వాన్ని ఎదిరించి, తిరుగుబాటు చేసి, పట్టుపెట్టిన ఉదంతాలు ఎన్నో వున్నవి. తరువాత ప్రజల్లో ఈ తిరుగుబాటు తెలంగాణా సాయుధపోరాటానికి నాందికాకపోయినా ఒక విధమైన జ్ఞాపిక అని చెప్పవచ్చును.

చరిత్రాత్మకమైన ఖమ్మం పట్టణంలో నెలకొని వున్న ఖిల్లా నిర్మాణం దాని వైభవ ప్రాభవాలను. గురించి చారిత్రక కథనం గల చెక్కడం ఒకటి ఖిల్లా ప్రవేశ ద్వారం వద్ద ప్రహరీగోడకు అమర్చబడివుంది. వేకాక కొండమీద ఉన్న నృసింహస్వామి దేవాలయం, ఈ పట్టణ ప్రాచీనతను తెలుపుతోంది. ఈ ప్రాంత పరిసరారణ్యాలు ఎంతో దట్టమైనవిగా ఉండేవట. ఇందలి వృక్ష సంపద అపారం. అమూల్యం. ఈ కొండ కోనల్లో కోయలు, చెంచులు మున్నగు ఆదిమ జాతులవారు నివసిస్తున్నారు. ఈ అడవుల్లో అపారమైన వన్యమృగ సంపద ఉన్నది. సంపన్నులు, అధికారులు, పెత్తందార్లు ఇందలి విలువైన సంపదను, జంతుసంతతిని ఏండ్ల తరబడిగా స్వాయత్తం చేసుకొని, తమ విలాసభోగాలకు ఉపయోగించుకొంటున్నందున నేడు ఆ సంపద నామమాత్రంగానే మిగిలిపోయివుంది.

ఈ జిల్లాలో ఇల్లెందు, కొత్తగూడెం, మణుగూరు ప్రాంతాలలోని భూగర్భంలో నల్లబంగారం (ఖనిజబొగ్గు) అపారంగా లభ్యమవుతున్నది. అలాగే బంగారం గ్రాఫైటు, విలువైన వజ్రాలు, ఇతర ఖనిజాలెన్నో లభ్యం కాగల వనరులెన్నో ఉన్నాయి.

చారిత్రకంగా ఈ జిల్లా ప్రజలు తరతరాలుగా ఎన్నో ఉద్యమాలు చూశారు. యుగ పరివర్తనలో మార్పులెన్నో సంభవించినవి.

తెలంగాణాలో నిరంకుశ నిజాం అండదండలతో ఈ ప్రాంత భూస్వాములు సాగించిన ప్రజావ్యతిరేక చర్యలెన్నిటినో బలంగా త్రిప్పికొట్టడానికి అవసరమైన సుశిక్షితులైన కార్యకర్తలను సమీకరణచేసి, తద్వారా తిరుగుబాటు పోరాటపంథా కలిగిన బలమైన ప్రజా ఉద్యమనిర్మాణానికి దోహదం చేసిన వారిలో శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు ముఖ్యులు. తెలంగాణా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో వీరు ప్రముఖులేకాక, ప్రథములు కూడ.

శ్రీ చిర్రావూరి తన తొలినాళ్ళలో ప్రజాహిత జీవనం కాంగ్రెస్ వాదిగా ఆరంభమైంది. ఆ తరువాత ఆంధ్ర మహాసభలోని ఒకవర్గం వేరుపడి కమ్యూనిస్టు పక్షంగా రూపుదిద్దుకొనడంలో శ్రీ చిర్రావూరి ప్రముఖ పాత్ర వహించారు. వీరితోపాటు శ్రీ పెరవెల్లి వెంకట రమణయ్య, శ్రీ సర్వదేవభట్ల రామనాథం, శ్రీ పెండ్యాల సత్యనారాయణ మొదలైన వారు ఉన్నారు.

శ్రీలక్ష్మీనరసయ్య గారు స్వభావతః మంచి మనిషి. నిదానించి, ఆలోచించి ముందుకు అడుగువేయడం శారీరకంగాను మానసికంగాను ఆయనకు అలవాటు. అడుగు ముందుకు వేశాడా? వెనక్కు వెళ్ళేది లేదు.

చిన్ననాడు గాంధీజీ పిలుపునందుకొని విదేశీ వస్త్ర బహిష్కరణ చేశారు. కొంతకాలం ఖద్దరు కట్టినారు. అయితే సిద్ధాంతాలకు: ఆచరణకు పొందుమపొత్తును అమితంగా ఆశించే శ్రీ లక్ష్మీనరసయ్యగారి యువ హృదయం అప్పటి కాంగ్రెస్ ఉద్యమాల తీవ్రతను మించిన తీవ్రతను కలిగి వుండడంతో, కాంగ్రెస్‌లోని అతివాద భావాలుకల వారి పట్ల ఆయన ఆసక్తి పెరుగుతూ వచ్చింది.

విద్యార్థిగా పాఠశాలలో చదువుకునే రోజుల్లో 1931సంవత్సరంలో విప్లవ వీరుడు సర్దార్ భగత్‌సింగ్‌ని ఉరితీసిన బ్రిటిష ప్రభుత్వ దుశ్చర్యను, దమననీతిని నిరసిస్తూ పాఠశాలలో విద్యార్థుల సమ్మె, నిరసన ప్రదర్శనలు నిర్వహించి, పోలీసుల దృష్టిలో అవాంఛనీయుడుగా పరిగణింపబడినారు.

కాంగ్రెస్‌లో అతివాద పక్షజాతీయ నాయకుడుగా పేరుపొందిన శ్రీ సుభాస్‌చంద్రబోసును సమర్థించే అను

కూలీర ప్రతినిధిగా చరిత్రాత్మకమైన త్రిపుర కాంగ్రెస్ మహాసభకు వెళ్ళి కందమేగాక, గట్టి గుండె ఉన్న కార్య కర్తగా తనను నిరూపించుకున్నాడు. అప్పటికి తనతో పార్టీలో పున్న పరుపురు పలుసుఖాలుగ చీలిపోయి నారు. కాని ఆయన మాత్రం చెక్కుచెదరక తన ఉద్యమ జీవితం కొనసాగిస్తూనే వచ్చారు.

శ్రీ లక్ష్మీనరసయ్య గారు సనాతన ఆచార సంప్ర దాయాలు, భావాలపట్ల దొత్తిగా అసక్తి ఉన్న వారు కాద నేది జగమెరిగిన సత్యం. బాల్యంనుండి ఆయనలో ఈ తత్వం ఇమిడి ఉంది. చిన్న తనంలోనే తండ్రిపోయారు. తల్లి గారొక్కర్తె అతికష్టంమీద కుటుంబాన్ని లాక్కొస్తూ ఉండేది. 1920 లో ఆయన విజయవాడలో కొంత కాలం ఇంగ్లీషు మీడియం స్కూల్లో చదివారు. అక్కడే వారు చైతన్యవంతమైన విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొ న్నారు. ఖద్దరు వాడడమేకాక, ఖద్దరు వస్త్రాల విక్ర యంలోకూడ పాల్గొని ఆచరణ యుక్తమైన ఆదర్శాల పాలనకు ఆనాడే ఊపిరి నిచ్చారు.

తరువాత ఖమ్మం విచ్చేసి ఖమ్మంలో విద్యార్థి సంఘం నెలకొల్పారు. 1934 సంవత్సరంలో ఖమ్మంలో మూడవ ఆంధ్ర మహాసభ జరిగినరోజుల్లో సనాతన వాదు లకు సంస్కరణ వాదులకు పెద్ద గొడవజరిగింది. ఆగొడ వలో సంస్కరణ వాదుల పక్షాన మా అన్నగారైన కీ.శే. నర్సింగ్ ప్రసాద్ మోరియా మరియు శ్రీచిర్రావూరి ముఖ్య పాత్ర వహించారు. మా అన్నగారు ఆర్య సమాజ్ నాయ కుడు కూడ. ఆ మహా సభకు తెలంగాణా నలుమూలల నుంచి విచ్చేసినవారు కొందరు నాయకులు మా యింట్లో అతిథులుగా బసచేశారు. అప్పుడు సనాతనులకు, ఆధునికు లకు కలిగిన తీవ్ర అభిప్రాయభేదాలలో, సంస్కరణ వాదుల పక్షాన నిలిచి పనిచేస్తున్న శ్రీ చిర్రావూరిని, ఆయన కుటుంబాన్ని సనాతనులు అనేక ఆంక్షలకు గురి చేసి, వెలివేశారు. ఆంధ్ర మహాసభ వరంగల్లు (ఖమ్మం) జిల్లా శాఖ కార్యదర్శిగా జంకుగొంకు లేకుండా పనిచేసి, సనాతనులను ఇతర అభివృద్ధి నిరోధక శక్తులను యెదు ర్కొని పనిచేశారు.

భువనగిరిలో జరిగిన పీలిక (కమ్యూనిస్టు పక్ష) ఆంధ్ర మహాసభ నిర్వహణలో యువకుడైన చిర్రావూరి పాత్ర ప్రముఖంగా ఉంది.

1939 లో జిల్లాలో మొట్టమొదటిసారిగా కమ్యూ నిస్టు పార్టీ యేర్పడిననాడు శ్రీ చిర్రావూరి సభ్యులుగా చేరారు. ఢిల్లీలో జరిగిన స్టేటు పీపుల్సు కాన్ఫరెన్సునకు తెలంగాణా ఆంధ్ర మహాసభ తరపున ప్రతినిధిగా వెళ్ళి పాల్గొన్నారు. అనంతరం ఆ కాన్ఫరెన్సు మూలంగా తెలంగాణాలో ప్రజా ఉద్యమవేదిక ఆవిర్భవించింది.

తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంగా వాసి కెక్కిన వామపక్షంచే పేర్కొనబడిన కమ్యూనిస్టు ఉద్యమంలో శ్రీ చిర్రావూరి సేనాని పాత్ర వహించి, రహస్య జీవితం కొనసాగించి, ప్రభుత్వానికి, జమీందారు, జాగీర్దారు వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాటం సలిపారు. పోరాటం పూర్తయ్యే వరకు వీరు మహబూబాబాద్ తాలూకా అడవీ ప్రాంతాల్లో ఉంటూ ఉద్యమానికి నాయకత్వం వహిం చారు.

శ్రీ చిర్రావూరిని చూచిన వారెవరూ, ఆయన వజ్ర సంకల్పాన్ని సన్నిహితంగా ఉండి చూస్తే తప్ప గుర్తించలేరు. ఆయన ధృఢమనస్కతను నమ్మలేరు. అండర్ గ్రౌండులో ఉన్నప్పుడు, రజాకారు దుండగులు వీరియిల్లు లూటీచేశారు.

నిజాం రాజ్యపతనం తరువాత తెలంగాణాలో నెల కొన్న రాజకీయ అస్థిరత, ఆందోళనల మూలంగా రహస్య జీవితం గడుపుతున్న శ్రీ చిర్రావూరిని అప్పటి జాతీయ ప్రభుత్వం అరెస్టు చేసింది. జైలులో శ్రీ చిర్రా వూరి ఎంతో మనోనిబ్బరంతో తన నమ్మిన విశ్వాసాలను ఇంకా ధృఢపరచుకొంటూ పరిస్థితులకు తలవంచకుండా కాలం గడిపారు. అనంతరం వీరిపై కేసులేవీ ధృవీక రించ బడక పోవడంతో విడుదల గావించబడినారు.

జైలులో ఉన్న రోజులలోనే ఖమ్మం పురపాలక సంఘ ఎన్నికలొచ్చాయి. అప్పటికే ఆయనపట్ల ప్రజానీ

కంలో ఉన్న అభిమాన, గౌరవాలను దృష్టిలో పుంచుకొని పార్టీ ఆయనను తన అభ్యర్థిగా నిలబెట్టింది. తొలుత కౌన్సిలరుగ ఎన్నికై ఆ తరువాత 1952లో చైర్మన్‌గ శ్రీ మాదిరాజు రాంకిషన్‌రావు గారితో పోటీచేసి ఒక్క ఓటు మెజారిటీతో ఎన్నుకోబడినారు. అది మొదలుకొని మధ్యలో ఒకటిరెండు సంవత్సరాలు మినహాయిస్తే ఈనాటి వరకు చైర్మనుగా కొనసాగుతూ పున్నారు.

శ్రీ చిర్రావూరి ఒక్క పురపాలక సంఘ కార్యకలాపాలలోనే కాక గత 50 సంవత్సరాలుగ ప్రజాహిత జీవనం కొనసాగిస్తూ కమ్యూనిస్టు పార్టీ పరంగాను, ఇతర సేవా సంస్థలు, సంస్కరణ ఉద్యమాల పరంగాను అనేక కార్యక్రమాలు నిర్వహించి, క్రియాశీలక రాజకీయాలలో అగ్రగాములుగపుంటూ వచ్చారు. ఈ మధ్య కాలంలో పలు పర్యాయాలు ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసి, కఠిన కారాగార శిక్షకు గురిచేసింది.

తెలంగాణా సాయుధ పోరాటం ఉద్యమం వెనుక శ్రీ చిర్రావూరి వంటి పోరాట సైనికుల మహిళాయాలలో ఒకటి. నిజాం నిరంకుశ ప్రభుత్వపు ఉక్కు పాదం క్రిందనుంచి తెలంగాణాను విముక్తం చేసి, దానిని విశాల భారతావనిలో చేర్చడం. అందుకు అవరోధంగావున్న ప్రభువును, ఆయన తాబేదార్లను గద్దెదింపేందుకు రాజీలేని పోరాటం సల్పడం.

రెండో ఆదర్శం నిజాం అండదండలతో ఆయనకు తాబేదారులుగా తొత్తులుగా వాలాయిగా ఉంటూ ప్రజల్ని జలగల్లా పీల్చి పిప్పిచేస్తూ ప్రజాపీడకులై దర్జాలు వెలగబెడుతున్న జమీందార్లు, జాగీర్దార్ల దురాగతాల్ని తుదముట్టించి ప్రజానీకాన్ని విముక్తి చేయడం. ఇక తరతరాల కరువులతో, బరువులతో, పేదరికంతో క్రుంగిపోతున్న పేదప్రజలలో దైన్యాన్ని ద్రోదిసేసి అటుపార్టీ పరంగాను, ఇటు ప్రభుత్వ పరంగాను, అమాయకులైన ప్రజలకు ఎవరూ ఊహించని విధంగా నష్టం సంభవించినప్పటికీ, అనాటి వ్యవస్థలో చెప్పుకోదగిన మార్పును తీసుకొని రాగలిగారు.

ఈ చారిత్రాత్మకమైన పరిణామానికి ప్రముఖంగా తోడ్పడిన వారు శ్రీ చిర్రావూరి.

జీవితంలో ఎన్ని గడ్డు పరిస్థితులెదురైనా, ఎట్టి పరిస్థితిలోను తొణకక, బెణకక, సాఫీగా, సజావుగా, సరళంగా, నిబ్బరంగా ఉండే సహజ స్వభావంగల వ్యక్తి కాబట్టే శ్రీ చిర్రావూరి ఎప్పుడూ పార్టీలో ఉన్నతమైన పదవులకోసం ఆశించలేదు. సింహం తన చెంతకు నెట్టుకొని వచ్చిన ప్రాణినే తన ఆహారంగా స్వీకరించునట్లు శ్రీ చిర్రావూరి తాను అధిష్ఠించిన, పదవుల పట్ల అటువంటి హుందాతనాన్ని పాటించారు. పదవులే ఆయనను వెదుక్కుంటూ వెళ్లాయి తప్ప, ఆయన వాటివెంట పరుగిడలేదనేది వీరి రాజకీయ జీవితం చూచిన వారందరికీ బాగా తెలుసు. తాను ఉన్నత వర్గమనబడే బ్రాహ్మణ కుటుంబంలో పుట్టినప్పటికీ, వృత్తిరీత్యా వీరిది వ్యవసాయ కుటుంబం. స్వయంగా ఈయన రైతు వ్యవసాయంలోని అనుపానుల్ని ఆయనకు బాగా తెలుసు. అందువల్ల ఆయనకు అనేక రైతు ఉద్యమాలకు సారథ్యం వహించి వారి ప్రయోజనాల కొరకు పాటు పడ్డారు.

ప్రథమ పౌరుడుగా చిర్రావూరి:-

ఖమ్మం పురపాలక సంఘానికి అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పదవీ బాధ్యతలను నిర్వహించిన శ్రీ చిర్రావూరి పురపాలక సంఘాల చరిత్రలో మరుపురాని మహా వ్యక్తి. రాజకీయరీత్యా ఏవిధంగా ఉన్నప్పటికీ వారి ఎన్నో ఇతర విషయాలలో ఎవరెవరు ఏ విధంగా వ్యాఖ్యానించినా శ్రీ చిర్రావూరి పట్టణ మునిసిపల్ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న విషయంలో మాత్రం 'నిర్వివాదాస్పదమైన వ్యక్తి' అని సర్వులూ అంగీకరిస్తారు. ఆయన ఆ చైర్మనుగా అందరి క్షేమాన్ని కాంక్షించి, పనిచేశారే తప్ప ఏ ఒక్క పక్షం ప్రయోజనాల ఆలోచనలతో తలవొగ్గి చేసిన వ్యక్తికాదు. పట్టణంలోని రోడ్డు, విద్యుత్తు, నీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఆరోగ్యం మొదలైన వివిధ రంగాలలోని నిర్వహణ వ్యవహారాలను

క్రమబద్ధంచేసి, సత్వరమే ప్రజానీకానికి మేలుకలిగే కార్యక్రమాలను అమలుపరిచారు.

సామాన్య కార్యకర్తలతోనే కాక, ఇతర పౌరులందరికీ సుపరిచితుడు కావడంతో ఆయనవద్దకు అందరూ నిరభ్యంతరంగా, నిర్భయంగా వెళ్ళి తమ సమస్యలు చెప్పుకొని, తక్షణ సహాయం పొంది వెళ్ళేవారు. రూల్సుకు వ్యతిరేకంగా ఒక్క అంగుళం అటుగానీ, ఇటుగానీ వెళ్ళకుండా, అటు ప్రభుత్వ వ్యవస్థను, ఇటు ప్రజా వ్యవస్థను స్వచ్ఛంగా, పవిత్రంగా ఉంచుతూ రెంటికీ సమన్వయత నెరపి నడుపుతూ వచ్చారు.

అధికారులలో అవినీతికి ఆస్కారం లేకుండా, అవకాశమివ్వకుండా అతి జాగరూకతో తాను పనిచేస్తూ అధ్యక్షుడుగా కొనసాగుతున్న నేటివరకూ గల తన హయాంలో ఎటువంటి రాగద్వేషాలకు చోటులేకుండా రాజకీయ ప్రయోజనాలకోసం ఇతరుల ప్రయోజనాలను పణంగా వాడుకోకుండా ఎంతో హుందాగా నడుస్తూవున్న పెద్దమనిషి శ్రీ చిర్రావూరి. అందుకే ఆయన వివాద రహితుడైన ప్రథమ పౌరుడు. పదవిలో ఉన్నా లేకున్నా ఆయనకు ఆ ఘనమైన గౌరవం ప్రజలలో ఉంది. ఒక్కోసారి కౌన్సిలులో ఎదిరి పార్టీకే మెజారిటీ ఉన్నా, శ్రీ చిర్రావూరి చైర్మన్‌షిప్‌కే ప్రజలు ఓటిచ్చి గెలిపించడం ఆయన విశిష్ట వ్యక్తిత్వానికి నిదర్శనం.

శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య గారు తమ 75 సంవత్సరాల సుదీర్ఘ మానవత ప్రజాహిత జీవితంలో ఎన్నో సాహసోపేతమైన ఘట్టాలను ఎదుర్కొన్నారు. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగ అనేక సంవత్సరాలు పనిచేశారు. గొప్ప ఆర్గనైజరుగ, ఉక్కుమనిషిగ పార్టీలో ఆయనకు పేరున్నది.

వారు నాకంటే వయస్సులో పెద్దవారు. ఈ పండిన నిండైన వయస్సులోకూడ పట్టుసడలని ప్రజాహిత జీవితం కొనసాగిస్తూ అందరి మన్ననలను పొందుతూవున్న విశాలాంధ్ర ముద్దు బిడ్డడు - తెలంగాణా రాజకీయ కురువృద్ధుడు అయిన శ్రీ లక్ష్మీనరసయ్య గారికి భగవానుడు దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను.

ఆంధ్ర ప్రదేశ్ ప్రజానీకం వారి ధీరోదాత్తమైన బహుముఖ ప్రజాహిత సేవలను మరిచిపోలేము.

—హీరాలాల్ మోరియా

....o....

# నే నెరిగిన శ్రీ చిర్రావూరి లక్ష్మీనర్సయ్యగారు

—వావిలాల గోపాలకృష్ణయ్య

శ్రీ లక్ష్మీనర్సయ్య గారితో ఖమ్మంలో 1946లో జరిగిన ఆంధ్రమహాసభతో పరిచయం ప్రారంభమయినది. సంస్థానేతరులు ఆంధ్రమహాసభలో ప్రసంగించకూడదని నిషేధం ఉన్నది. అయినా శ్రీ రావినారాయణ రెడ్డి మొదలైన ప్రముఖుల ప్రోత్సాహంతో ఆనాడు నేను మాట్లాడటం జరిగినది.

ఖమ్మంలో ఎరిగిన అనేకులు శ్రీ రావి నారాయణ రెడ్డితోనూ కలిసి ఉండేవారిని. శ్రీ లక్ష్మీనర్సయ్యగారు నా చిన్నతనంలో 16వ ఏట నైజాం ప్రభుత్వమున దురంహకార దానముతో పాఠశాలలో ప్రార్థనలు నిర్బంధము చేయటంతో పాఠశాల వొదిలివేసినారు. అంతకుముందు విజయవాడలో చదువుకుంటూ శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారి ఇంటిలో ఉండటమువలన వారి ప్రభావము వీరిమీద పడినది. అలనాటి రాజకీయ వాతావరణము సత్యాగ్రహ ఉద్యమాలు ఇంపలి దేశభక్తిని ప్రబోధించినవి.

నిజాం ఆంధ్రమహాసభను ఖమ్మంలో జరిపినప్పుడు అందులో ముఖ్యపాత్ర వహించేవారు. ఆంధ్ర మహాసభలో చీలికలు వచ్చినప్పుడు అతివాదిగా కమ్యూనిస్టు పార్టీ సానుభూతితో చివరకు 1938లో పార్టీ సభ్యత్వం స్వీకరించారు. పార్టీలో ఉంటూనే రైతు సంఘము కాంగ్రెస్ ఆంధ్రమహాసభలో పనిచేస్తుండేవారు. కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ కార్యదర్శిగా 11 సంవత్సరములు, ఖమ్మం మునిసిపల్ చైర్మన్‌గా 20 సంవత్సరములు ప్రజాభిమానముతో పనిచేసినారు. వీరు ప్రథమంగా తెలంగాణా రైతాంగ ఉద్యమ సమయంలో అనేక హత్యానేరములు మోపబడి జైలులో ఉన్న సమయములో మునిసిపల్ కౌన్సిలర్‌గా ఎన్నిక అయినారు. విడుదలయిన రోజు ఒక ఓటు మెజారిటీతో అధ్యక్షులుగా ఎన్నిక అయినారు. 1962లో మరియు 1967లోను అధ్యక్షులు అయినారు. 1973 లో పురపాలక సంఘములను రద్దుచేసి మరల ఎన్నికలు జరిపిన 1981 లో కూడా అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు. ఈ లోగా జరిగిన రాజకీయ పరిణామ ఫలితంగా తెలుగు దేశం పార్టీ అధికారములోనికి రావటం పురపాలక సంఘాలకు మండల ప్రజాపరిషత్‌కు జరుగు ప్రజాపరిషత్ అధ్యక్షుల ఎన్నికలు ప్రత్యక్ష ఎన్నికలుగా మార్పుచేసిన తరువాత కూడా 1987 మార్చిలో జరిగిన ప్రత్యక్ష ఎన్నికలలో కూడా పట్టణ ప్రజలందరి నుండి అధ్యక్షులుగా ఎన్నిక అయినారు.

ఖమ్మం పట్టణము జిల్లా కేంద్రము కావడంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలేకాకుండా పట్టణ విస్తరణలో అనేక గృహనిర్మాణ విస్తరణలో మంచినీటి సప్లయి చేయడం సిన సౌకర్యాలలో ఎంతో శ్రద్ధతో సాగిస్తూ వారు ఈనాడు 75వ జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. వారి నిరంతర, నిష్కళంక సేవలు ఖమ్మం పట్టణ ప్రజలలో దానిద్వారా జిల్లా ప్రజలు ఆదర్శప్రాయంగా నిర్వహించుటకు, ప్రజలలో సన్నిహితులుగా, ప్రజాసేవలలో అనేక వసంతాలు నిత్య ఉత్సాహము సేవాపరతత్వ భావముతో మనకు సేవచేయాలి అనే ఆకాంక్షతో ఉన్నారు.

# రామిరెడ్డి - లక్ష్మినరసయ్య

—చార్వాక

అది

వరంగల్‌లో గిర్మాజీపేట. ఆ పేటలో అదో పురాతన గోనెపెంకుటి యిల్లు. పాడుబడక పోయినా పాడుబడినట్టే వుంది. ఓ యిద్దరు ముగ్గురు వ్యక్తులు ఆ యింటిలో వుంటున్నారు. వాళ్ళు యేం పనిచేస్తున్నారో యెక్కడ పనిచేస్తున్నారో యెవరూ పట్టించుకోలేదు. ఆ తీరిక గూడ ఆ పేటలో యెవరికీ వున్నట్లు లేదు. అందరూ పొద్దున్నే లేవగానే పొట్టతిప్పలకై బైటికి పోయే వాళ్ళే. ఇంటి పని వంటపని చేసుకుంటూ కూడా బీడీలు చుట్టడంలోనో మరే పనిలోనో కూరుకపోయి వుండే కార్మికులు వాళ్ళు.

తమ పనేదో తాముగా చేసుకపోయే వాళ్ళకి తమ వినదేవగా పట్టించుకొని వాళ్ళు వుండని యిలాంటి తావే చాలా సరియైనదని తలచె కాబోలు వాళ్ళక్కడ తలదాచుకొంటున్నారు.

ఆ వుంటున్న వాళ్ళలో వొకతను కాస్త పెద్దగా వున్నాడు. ధోవతి, కట్టి పై వుత్తరీయం వేసి తననుతాను దాచుకొనేందుకు ఆయన ఎంత ప్రయత్నం చేసినా మూడు వన్నెలకే ముగ్గుబుట్టలా తయారైన తలకొంత తలనెప్పిగానే వుండేది.

ఎక్కడ తింటున్నారో ఎక్కడ తిరుగుతున్నారో యేమో ఎవరూ పట్టించుకొన్న జాడలేదు అనే బరవాసా బేఫరావామే వొక విధంగా వాళ్ళ కనుకప్పినది, మాటు వేసింది, కాటువేసింది.

సహస్రాక్షమైన సర్కారు మాత్రం వాళ్ళపై నిరంతరాన్వేషణ చేస్తోంది.

అర్ధరాత్రి దాటింది. అయినా రెండో వ్యక్తి వచ్చినట్టు లేదు. మబ్బుపట్టి వుంది. వొకటి అరచినుకులు కూడా పడుతూ వున్నాయి. తిరిగి తిరిగి వచ్చి పడుకొన్న ఆ వ్యక్తికి వళ్ళు తెలియకుండా నిదుర పట్టింది. గాఢ నిద్రలోకి జారిపోయాడు.

అంతలోనే మెలకువ వచ్చింది. లేచి తలుపు తీశాడు. కటిక చీకటి. ఏమీ కనబడటం లేదు. కాలు పడుచుకొందామని కాలవ బీదకు వొంగాడు. అంతే గబీలున పైన బడింది దండోరు మంద పెంకుగాడు, కండలు మెలిదిరిగిన కసాయి పోలీసు మూక. కొండ చిలువలా చుట్టి వేశారు. మారు వేషాల్లో కాదు కాదు మానవాకారాల్లో వున్న మానవభక్షకులుగా ప్రసిద్ధులైన నేటి తరం తాతలు అనాటి యమదూతలు.

దొడ్డుగా మొద్దుగా వున్న అంతమనిషిని అమాంతంగా చప్పటి చుట్టిమెత్తి వ్యాన్‌లోకి విసిరివేశారు. వ్యాను బయలుదేరి హనుమకొండ సుబేదారి యేరియాలోని పోలీసు స్టేషన్‌లో ఆగింది.

ఆ వ్యక్తిని క్రిందికి దింపారు. స్టేషన్‌లోనికి తీసుక వెళ్ళారు. కాళ్ళు చేతులు గొలుసులతో బంధించి కాపలాదార్లు కొంతవరకు కునుకు పట్టారు.

తెల్లవారింది.

వార్త

అటు హైద్రాబాద్ పాలకులదాక, యిటు పత్రికల దాక చేరింది.

అప్పయ్య అనుకొన్నారు అధికార్లు.

అటునుండి యిటు యిటునుండి అటు అధికార్ల వారి హంగువార్లు బంట్రోతులు, పురుకులు పరుగులు పెడుతున్నారు. ఊపిరిసలపని చర్చలు చేస్తున్నారు. ఐ.జి. దాక అందరిలోను విజయగర్వం తొంగి చూస్తుంది.

ఆ ఘనత సాధించిన వాళ్ళ ఆకుమెవ్వరో అడుగున పడిపోయి వుంటుంది.

పై అధికార్ల నుండి స్టేషన్‌కు పిలుపువచ్చింది. ఆ వెంటనే అతన్ని ఆ గొలుసులతోటి వ్యానులోకియెక్కించి అధికార్ల ముందు హాజరు పెట్టారు. అధికార్లందరూ అతన్ని తేరిపార చూశారు. అతన్ని చూడాలనే గదా వాళ్ళు యెన్నాళ్ళ నుండో వేచి చూస్తూ కాపుకాస్తూ వున్నారు.

అధికార్లందరూ వారి వారి హోదాలకు తగు విధంగా ఆసీనులైనారు. అతను మాత్రం అలాగే ఆ గొలుసులతోటి నిలబడి వున్నాడు.

ఎవరు నువ్వు, ప్రశ్నించాడో అధికారి పేరేమిటి? మరొకరి అధికారి ప్రదర్శన, "రామిరెడ్డి" అని ఆ వ్యక్తి సమాధానం.

కాదు కాదు—
నువ్వు "రామిరెడ్డివి" కదూ
గద్దించింది మరో కంఠం.
నువ్వు యెవరో, మాకు తెలుసు.
నీ నుండే చెప్పించాలని అడిగాం.
అధికారగర్వం గర్జించింది.
తెలిసి అడగడం యెందుకు?

నిదానంగానే అదంతే అనేవాడు. అతనిలో నమరు బెమరు, భయ భీతులు యేమీ కానరావడం లేదు.

నిశ్చలంగా, నిబ్బరంగా, నిర్వికారంగానిలబడి వున్నాడు.

నీవు,

"చిర్రావూరి లక్ష్మీనరసయ్య అవునా?

ఖద్దరువారిగా వుండి కమ్యూనిస్టులలోకి దారి తీసిన వాడివి కదూ,

ఆంధ్ర మహాసభ మాటునే *పార్టీని ఆర్గనైజ్ చేశావు కదూ, ఢిల్లీ కని బయలుదేరి వెళ్ళి మళ్ళీ బైట కనిపించకుండా వుండిపోయావా లేదా, ఈ ప్రాంతంలో జరుగుతున్న కార్యకలాపాలన్నిటా నీ హస్తం వుంది.

"అవునా కాదా?"

యీ విధంగా ప్రశ్నల వర్షం కురిపించారు.

ప్రలోభ పెట్టి చూశారు.

శ్రీపతి చిర్రావూరి వారిని తీసుక వచ్చి ఆమె చేత గోల చేయించి చూశారు. అతని మనసు మారలేదు. మాట మార్చలేదు, మార్గం చెదరలేదు.

అందుకే అలసిన అధికార్లు అతన్ని ఆ గొలుసు బంధనాలతోటే వరంగల్ జైలులో వొంటరిగా బంధించారు.

ఆలా బందీ అయిన ఆ లక్ష్మీనరసయ్య.

అసలు రామిరెడ్డి యెలా అయ్యాడు.

ఏ స్ఫూర్తి ఆయనను అక్కడిదాకా నడిపించింది. ఎవరాయనకు ఆదర్శం. యేమిటాయనను ఉత్తేజపరచింది.

యేది ఆయనను కదిలించింది.

అని

కాస్త

తెలుసుకోవాలంటే—

అరవై యేళ్ళు అయినా మనం వెనక్కు నడనక తప్పదు, అప్పుడే మనం అంతో యింతో అవగాహన చేసుకో గలుగుతాం. కాబట్టి ఆనాడు స్వాతంత్ర్యం కొరకు,

స్వరాజ్యం కొరకు

'వందేమాతరం మనదే రాజ్యం' నినాదంతో నింగి నేలను యేకం చేస్తూ నేల నాలుగు చెరగుల విస్తరించిన వుద్యమం స్వతంత్రానికి పునాదులు. బ్రిటిష్ సామ్రాజ్య వాద పునాదులు పెకలిస్తూంది.

సరిగ్గా ఆ రోజుల్లోనే అతని అవతరణ జరిగింది. యావత్ భారతం

"స్వరాజ్యం నా జన్మహక్కు,"
ప్రతివీధీ, ప్రతినోట యిదే వాక్కు
నాడది ప్రజల రుక్కు,

వయస్సు మళ్ళిన వాళ్ళ రక్తమే వుడుకెత్తి పోతూంది.

యువతీ యువకుల సంగతి చెప్పాలా,
విదేశీ వస్తు బహిష్కరణ
స్వదేశీ వస్తు వినియోగం
స్వరాజ్య సాధనకు స్వతంత్ర అవతరణకు
ప్రాథమిక అయుధాలైనవి. ప్రథమ అయుధాలైనవి.
ప్రముఖ అయుధాలైనవి.
అలాగే,
ఖాదీ

స్వదేశీ చిహ్నం అయింది. స్వరాజ్యానికి మరో పేరైంది. మారు పేరైంది. మారణాయుధమైంది. సామ్రాజ్య వాదులకు సింహ స్వప్నమైంది. దేశాభిమానానికి దివ్య ప్రతీకమైనది.

బ్రిటిష్ పాలకులు బెంబేలెత్తి పోయారు.

ఊరూర వాడవాడ వుధృత మౌతున్న యీ విదేశీ వస్తు బహిష్కరణోద్యమ ప్రచారాన్ని, పికెటింగులను నిరోధించాలని నివారించాలని ప్రభుత్వం తన పాశవిక పోలీసు బలగాలకు పని కల్పించి బెత్తాలతో బెదిరించి చూసింది. లాఠీలతో బాదిపించింది. జై అన్నవాడి నల్లా జైల్లో పెడుతూంది.

సరిగ్గా

ఆ రోజుల్లో ఖమ్మంమెట్టు నుండి బెజవాడ చదువుకై వెళ్ళిన విద్యార్థి ఆ వుద్యమాలకు వుత్తేజితుడై తన విరామకాలాన్ని విదేశవస్తు బహిష్కరణ ప్రచారానికి షాపులముందు చౌరాస్తాలలో పికెటింగులు చేయడానికి వినియోగించి మంచి వలంటీరనే మన్నన పొందాడు.

ఆ విద్యార్థి—

రవిగ్రుంకని బ్రిటిష్ సామ్రాజ్య వెన్నెరక్కని పైకి లంఘించిన భారత విప్లవసింహ కిశోరాలు ముఖ్యంగా వీరసావర్కారు మొదలైన వారి చరిత్రలు, సందేశాలు అధ్యయనం చేశాడు వారి అనుభవాలను ఆకళింపు చేసుకొన్నాడు.

ఆ వలంటీరు ఖద్దరు ధారియై ఖమ్మం మెట్టులో అడుగు పెట్టాడు. స్వస్థానమైన ఖమ్మంమెట్టు నిజాం సంస్థానం గదా! ఆనాడు

సాంఘిక, ఆర్థిక, రాజకీయ వాతావరణం అంతా చీకటిమయం, వేకువజాడలేని కాలం.

అందుకే
ఆనాడు
దానిని
నైజాం కాదు—
నజీజాం అనడం జరిగింది.

హైస్కూల్లో విద్యార్థులను సంఘటిత పరచాడు. వుద్యమాలు నిర్వహించాడు. ముందునడిచాడు, నడిపించాడు, నాయకత్వం వహించాడు.

ఏలికలను ఎదిరించి, చీల్చి పేలికలు పేలికలు చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడు.

సమాజ అసమానతలకు మూలకారణాలైన, ఆర్థిక అసమానతల ఆధారంగా మానవసంబంధాలను గణించడంలో గల లోపాన్ని యెత్తిచూపి, కుల, మత తారతమ్యాలను కూలద్రోయాలనే భావాలకు బలం యిచ్చాడు.

సనాతనుల బహిష్కార వస్త్రాలను సరకు చేయలేదు. వారి సవాళ్ళను సమాజం చైతన్య వంతం అవడం ద్వారా మాత్రమే తగు సమాధానం చెప్పగలదనే దృఢ విశ్వాసంతో దాన్ని జాగృతం చేయడంలో ప్రధాన భూమిక వహించగల గ్రంథాలయోద్యమాన్ని చేపట్టాడు.

గ్రంథాలయ స్థాపన, నిర్వహణల్లో ప్రముఖ పాత్ర వహించాడు. సత్యాన్వేషికి సరిహద్దులేవు గదా!

అందుకే కాళోజీ,

కాశీదాక వెళ్లారు, కాని తన కార్యస్థానమైన ఖమ్మం మెట్టును వదలలేక పోయారు.

ఆ అన్వేషణలోనే ఆంధ్ర మహాసభలో అనుబంధం పెంచుకొన్నాడు. ప్రజాసంబంధాలు మరింతగా బలపడినాయి.

ఆ రోజు కారోజు ప్రజాసేవారంగంలో ముందుకు సాగిపోతున్నాడు. సాంఘిక, ఆర్థిక రాజకీయ మార్పుల కోసం కంటే కూడ కనుల ముందరి వెట్టినుండి మట్టి మనుషుల విముక్తికోసం గట్టి కృషి ప్రారంభించాడు.

సంఘాన్ని బలీయశక్తిగా రూపొందించడానికి నిరంతర శ్రమ చేయసాగాడు.

ఢిల్లీలో జరిగిన స్వదేశీ సంస్థాన ప్రజా పద్య మాల ప్రతి నిధుల సభలో తెలంగాణా వాణిని వినిపించి ఖమ్మం ఖిల్లా వదలి లాల్ ఖిల్లా చేరాడు.

ఢిల్లీ వెళ్ళిన వాడు ఖమ్మం తిరిగి రాలేదు ఏ పల్లెలో దిగినాడో, యే అడవి దారిపట్టినాడో గాని రహస్యంగా వుండి నిజాం నిరంకుశ పాలనను తుదముట్టించేందుకై మట్టి మనుషులను జట్లు జట్లుగా పట్టుబట్టి మహా వీరులుగా తీర్చి దిద్దుతూ మహా రణరంగాన్ని తెరచిన తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట నిర్వహణలో ప్రాంతీయ కార్యక్రమాల సమన్వయ కార్యనిర్వాహకుడై తన వంతు కర్తవ్య నిర్వహణలో విక్రమించాడు.

విప్లవ కారుడిగా విజృంభించాడు.

విరోధికి శిరోభారమై విస్తరించాడు.

నిజాం నిర్గమించాడు.

రజాకార్ రాలిపోయాడు.

కాని నెహ్రూ సేనలు నిజాం స్థానం ఆక్రమించాయి. పల్లెలు వదలి పారిపోయిన జాగీర్దార్, జమిందార్, దేశముఖులు యీ సేనల అండదండలతో మరలా పల్లెలలో ప్రత్యక్షమైనారు. ప్రజలపై పాశవికమైన దాడులకు అంకురార్పణ చేశారు. అవతారాలు మార్చారు.

జనం ఛీ కొట్టిన నిజాంను రాజప్రముఖుని చేసి, వాని, వాని సేనల సేవకుల, తాబేదార్ల ఛీకొట్టి వెట్టితో పట్టెడు మెతుకులకు గూడ గతిలేక జీవచ్ఛవాల్లా బ్రతుకు నీడ్చుతున్న బడుగు జనులకోసం వాళ్ళ విముక్తి కోసం మట్టి మనుషులను మహా వీరులుగా తీర్చిదిద్ది నాయకత్వం వహించిన వీరుల మట్టుపెట్టే మహత్తర కార్యక్రమం చేపట్టి ప్రతిచెట్టు,పుట్ట, కొండ కోన గాలిస్తూ కనిపించిన వాడినల్లా కాల్చివేయడం అనేకసాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఆ మండిపోతున్న అడవుల నుండి వుడికి పోతున్న వాళ్ళనుండి శత్రుబారి పడకుండా వుండేందుకై తాత్కాలికంగా తమ కార్య స్థానాలను నగరాలకు తరలించారు. అది గమనించే కాళోజీ కవి

కార్మికలోకంతో కలిసి పోతుంటాది
కూలి జనంతోడ కూడిపోతుంటాది.
రైతులోకంలోనరాస్యంగ వుంటాది.

అంటాడు. కమ్యూ నిజాన్ని గూర్చి

అలా కలిసిపోయి యీనాటి వరకు అలసిపోక

సి.హెచ్.గాను చిర్రావూరి గాను. చిరపరిచితులైన శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య గారి డెబ్బది అయిదేండ్ల నిండు జీవితం వెనుక యింత కథ వుందన్న మాట.

అవును, అంత కథ, అనుభవం వుండబట్టే ఆయన జైల్లో వుండే నగర పాలక సంఘ సభ్యుడైనాడు. ఆ పైన అధ్యక్షుడైనాడు.

పార్టీ కంట్రోల్ కమీషన్ సభ్యత్వం వంటి అతికీలకమైన పదవులు నిర్వహించాడు. రైతు, కూలి కార్మిక సంఘాలలో అనేకమైన క్రియాశీలక పాత్రలు నిర్వహించాడు.

నిరాడంబరతకు నిండు ప్రతిరూపం ఆయన

నిరంతర కార్యవాది ఆయన

ఆయన దీక్షాదక్షతలకు, పౌరులకు ఆయన మీద గల విశ్వాసానికి సుదీర్ఘ కాలంగా ఆయన నిర్వహిస్తున్న పౌరపాలనా మండలి అధ్యక్ష పదవియే ప్రత్యక్ష నిదర్శనం.

ఆయన నిజంగా నిజమైన నగర పెద్ద.

డెబ్బది ఐదేండ్ల నిండు జీవితానుభవం మూర్తీభవించిన ఆ మూర్తిని చూస్తుంటే—

"నిండు మనంబు నవ్య నవనీత సమానము పల్కు-దారుగా ఖండల శస్త్రతుల్యము" అన్న ఆదికవి వాక్కు గుర్తుకొస్తూంది. ఎందుకంటే,

ఆయనంటే మిత్రులకు గూడ భక్తే గాదు కాస్త భయం కూడా వేస్తుంది.

ఇదీ సంగతి—

—చార్వాక

....o...

# మానవతావాది

....సర్వేదేవభట్ల విశ్వనాథం
బి.ఏ., యల్.యల్.బి.,

శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య గారి 75వ జన్మదినోత్సవ సందర్భంగా ఒక ప్రత్యేక సంచిక తీయదలచి, అందుకు ఒక వ్యాసం రాయమని శ్రీ పుల్లాభట్ల వెంకటేశ్వర్లు గారు ఆదేశించారు. వారికి కృతజ్ఞతాభివందనములు తెలియజేస్తూ, శ్రీ లక్ష్మీనర్సయ్య గారిని గురించి నాకు తెలిసినంత, నేను అవగాహన చేసుకోగలిగినంత వరకు సంక్షిప్తంగా మనవి చేసుకుంటాను.

'తమ్ముడు తనవాడైనా ధర్మం తప్పకూడదు' అన్న సామెత ననుసరించి కొన్ని విషయాలను సవినయంగా ఈ వ్యాసంలో ప్రస్తావిస్తున్నాను.

శ్రీ లక్ష్మీనర్సయ్యగారు నాకు సన్నిహిత బంధువు, అన్నగారు కావున నాకు నా బాల్యం నుండి వారికి సన్నిహితంగా ఉంటూ ప్రతి విషయాన్ని సాకల్యంగా పరిశీలించే అవకాశం నాకు బాగా కలిగింది. స్వతహాగా ఆయనకు తోబుట్టువు లెవరులేరు. మరియు బాల్యంలో వారి తండ్రిగారు గతించడం వల్ల వారు అమ్మగారి పోషణలోనే పెరిగారు. మా ఒదినగారు చాలా మందికి తోబుట్టువై వుండి కూడ నాకు జ్ఞాపక శక్తి కలిగిన నాటికి ఆమెగారు ఒక్కర్తె అయినది. ఈ తీరుగా మా పెత్తల్లి, ఒదిన మరియు అన్నయ్య అయిన లక్ష్మీనరసయ్యగారలతో యేర్పడిన యిల్లు దినదినాభివృద్ధి నందుతూ ఇప్పుడు శాఖోప శాఖలుగ విస్తరించి వృద్ధిచెందుతూ వున్నది.

బహుశా అది 1944 లేక 45 సంవత్సరం కావచ్చును. నేను టైఫైడు జ్వరంతో లక్ష్మీనరసయ్యగారి ఇంటిలోవుండి యుంటిని. తెల్లవారు జామున, నిజాం పోలీసులు ఇల్లును ముట్టడించి సోదా చేశారు. ఆ విషయాన్ని పసిగట్టిన లక్ష్మీనరసయ్య గారు తక్షణమే కట్టుబట్టలతో ఇంటి వెనుక భాగం నుంచి వెళ్ళి పోయినారు. అప్పటినుండి మరల వారు 1950 లేక 51 లోనే జైలు నుండి విడుదల అయి, ఖమ్మం వస్తూ వరంగల్లు రైల్వే స్టేషను వద్దగల హోటలులో అనుకోకుండా, ఆకస్మికంగా నాకు కనిపించారు. కఠినమైన జైలు శిక్షకు గురై మానసికంగా, శారీరకంగా కృంగిపోయిన స్థితిలో అన్నయ్యను చూడవలసి వస్తుందనుకున్న నాకు యదార్థంగా ఆయన కంటపడినప్పుడు అలాంటి దేమీ లేకుండా నిశ్చలంగా నిబ్బరంగా నిండుగా చిరునవ్వుతో కనిపించారు. ఒక యోగివలె అప్పుడు నాకు కనిపించాడనడంలో అతిశయోక్తి లేదు. ఇద్దరము కలిసి ఖమ్మం చేరినాము. ఈ ఐదు లేక ఆరు సంవత్సరాల్లో వారి కుటుంబం ఎన్నో ఇబ్బందులకు, తీరని చిక్కులకు గురైంది. పిల్లల చదువులే కాదు వారి పోషణ కూడ సమస్యగానే గడచింది. మధ్య మధ్య ఆయనగారు చనిపోయినట్లు కూడ వదంతులు అందుతూ వుండేవి. అయినప్పటికి ఆయన తల్లిగారు, మరియు సతీమణిగారు ఏ మాత్రం చలించక అతి నిబ్బరంగా కాలం గడిపారంటే, వారి ధైర్యాన్ని మెచ్చుకోవలసిందే. సనాతన సంప్రదాయిక విజ్ఞానం వల్ల కలిగిన చిత్త సంస్కారం తోడు కాగా, మానసిక విశ్రాంతి కోసం వారి తల్లిగారు మాత్రం రెండు మూడు పర్యాయాలు కాశీకి వెళ్ళివచ్చారు. అంతేకాక తమ కుటుంబం కర్మ భ్రష్టత చెందిందనే భావన సంప్రదాయ వాసల్లో

కలుగకుండా వుండాలనే తలంపుతో ఆమె లక్ష్మీనరసయ్య గారి పెద్ద కుమారునికి ఉపనయనం గూడ జరిపించారు. వదంతులు సత్యమైతే కర్మలోపం జరుగరాదనే తలంపు కూడ ఆమెలో లేక పోలేదు.

శ్రీ లక్ష్మీనరసయ్య గారి ఆలోచనలు, వ్యక్తిగత భావాలు, విశ్వాసాలు, ఆయన రాజకీయ దృక్పథం అంద రికీ తెలిసినదే. వాటి పట్ల ఆయనకు తిరుగులేని విశ్వాసం వున్నది. అది గుర్తెరిగిన ఆయన కుటుంబ సభ్యులెవరూ ఆయనగారి కార్యక్రమాలు వేటికీ అడ్డు చెప్పేవారు కాదు. అదే విధంగా ఆయన కూడ కుటుంబంలోని వారల అభీష్ట కార్యక్రమాలకు, సాంప్రదాయక ఆచార తతంగాలను అడ్డుకొనే ప్రయత్నం చేయలేదు. నిండైన సామ్యవాద సహజీవన సరళి వారిది. పిల్లల చదువు విషయంలో కూడ ఆయన పెద్దగా జోక్యం పెట్టుకోలేదు. ఇక వివా హోపనయనాల సందర్భంగా కూడ, తన అభిప్రాయా లను ఎవ్వరిపైన బలవంతంగా రుద్దలేదు. సరికదా ఎవ్వరి ఒత్తిడులకు ఆయన గురికాలేదు. ఈ కుటుంబ సభ్యులు పరస్పర అవగాహన, విశ్వాస సదభిప్రాయాల ప్రాతి పదికతో ఇప్పటికీ అందరు సభ్యతగా ఆదర్శ ప్రాయంగా ఉండి, ఎవరి అభిరుచులకు అనుగుణంగా వారు, యితరు లకు ఇబ్బంది లేకుండ మసలుతున్నారు. అది వారి వారి ఉదాత్త చిత్త సంస్కారానికి, మానవతా దృక్పథానికి నిదర్శనమని చెప్పవచ్చును.

1951 నుండి లక్ష్మీనరసయ్య గారు పురపాలక సంఘ అధ్యక్షులుగ ఉన్నారు. మధ్యన సుమారు 8, 9 సంవత్సరములు ఇతరులు మరియు స్పెషల్ ఆఫీసర్లు ఉండిరి. 1955 లో నేను కీ॥ శే॥ డా. జి. ఉపేంద్రరావు గారి ప్రోద్బలంవల్ల అప్పట్లో నా కంతంగా యిష్టం లేకున్నా మునిసిపాలిటీ తరపున వకీలుగ ఉండటం జరి గింది. శ్రీ ఉపేంద్రరావుగారు ఆ రోజుల్లో ఖమ్మం మునిసిపల్ రాజకీయాల్లో ప్రముఖపాత్ర వహించుతూ ఉండిరి. అప్పటి నుండి 1972 వరకు సుమారు 16 సంవ త్సరములు మునిసిపాలిటీకి వకీలుగా పనిచేసినాను. అదంతా దైవయోగమే. అదే కాలంలో హెచ్చు సంవత్స రాలు శ్రీ లక్ష్మీనరసయ్య గారు పురపాలక సంఘ అధ్య క్షులుగా ఉండటం జరిగింది. అయితే ఆ విధంగా మేము వృత్తిలో పరస్పరం ఎంతో సన్నిహితంగా ఉండి పని చేయాల్సి వచ్చింది. మరింత వారిని నేను అర్థం చేసు కోవడానికి వీలు కలిగింది కూడ. అట్టి మా దీర్ఘకాలిక సన్నిహిత పరిచయంలో కూడ శ్రీ లక్ష్మీనరసయ్యగారు అధ్యక్షుడు గాను, వ్యక్తిగతంగాను నాతో మున్సిపల్ వ్యవహారాల గురించిగానీ, కేసుల గురించిగానీ తమ పరిధికిమించి మాట్లాడ లేదు. అనుచిత జోక్యం కలిగించు కోలేదు. ఆఫీసు సిబ్బందికి ఆయన యందు అపారమైన భయభక్తులుండేవి.

శ్రీ లక్ష్మీనరసయ్యగారు పనిచేసినట్లు కనిపించరు. సహజంగా ఆయన స్వభావాన్ని బట్టి అట్లా అనుకోవ డానికి వీలుంది. కాని ఆయన తను సన్నసూత్రం గానే అక్కడ జరగని పని అంటూ వుండదు. అదే ఆయన మూర్తి మత్వం. ఆఫీసులో మెవ్వరితోను ఘర్షణ పడుట మెరుగరు. ముఖ్యంగా ఇతరుల పనికి ఆయన అడ్డువచ్చే వారు కాదు. ఆయన పనికి మెవరైనా అడ్డువస్తే వారిని లెక్క పెట్టేవాడుకూడ కాదు. ఈ విధంగా ఆయన గారు గత 50 సంవత్సరాలనుండి నిష్కళంక, నిష్కామ కర్మకు అంకితమై ప్రజాసేవ చేస్తున్న మహానుభావుడు.

నిజంగా మా అన్నగారు అచ్ఛమైన, స్వచ్ఛమైన మానవతావాది. ఎవరు ఏ కష్టంలో ఉండి తమ వద్దకు వచ్చినా విసుక్కోకుండా, వారు చెప్పేది ఓపిగ్గా విని, దానికి తగిన పరిష్కార మార్గాన్ని సూచిస్తూ ఉండటం ఆయనలో ఉన్న విశేషగుణం. వారిలో మానవతాదృక్పథం నిండుగా, దండిగా ఉండటం మరో విశేషం. అది ఆయన లోని ప్రత్యేకత. అందుకే ఆయన అందరి మెప్పులను పొందగలుగుతున్నారు. కనుకనే ఆయన ఖమ్మం పట్టణ మునిసిపాలిటీకి ఇంతకాలం నుంచి అధ్యక్షులుగా వ్యవహ రించ కలుగుతున్నారు. మచ్చలేని వారి ప్రజా జీవితం అందరికి ఆదర్శపాత్రమైంది.

అట్టి మా అన్నగారు శారీరకంగాను, రాజకీయంగాను వంటి ఈ నాటికీ నిండైన నిరాశ్రయిన ప్రజాహిత జీవనం సలుపుతూ పుత్ర పౌత్రాది వృద్ధిగా, శాంతి సౌభాగ్య సంపన్నంగా బంధుమిత్రాదులకు, రాజకీయ సహచరులకు తృప్తినీ, ఆనందాన్ని, స్ఫూర్తినీ కలుగ జేస్తుండడం నాకెంతో ఆనందంగా ఉంది. ఖమ్మం పట్టణానికి ఆయనకు విడదీయరాని అవినాభావ సంబంధం ఉంది. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో జరిగిన అన్ని ప్రజోద్యమాలతోను (ఆంధ్ర మహాసభల దగ్గర నుండి) నేటివరకు ఆయనను వేరు చేయలేని సన్నిహిత సంబంధం ఉన్నది. అందుకే నా దృష్టిలో ఆయన వ్యక్తిగాను ఒక సంస్థ లేదా ఒక వ్యవస్థ- కాలవాచకంగా చెప్పాల్సివస్తే ఆయన ఒక తరం లేదా ఒక యుగం- నిజమైన మానవతావాది.

....o....

## కొండపల్లి అనూరాధ—

ఖమ్మం పురపాలక సంఘ అధ్యక్షుడు, పట్టణ ప్రథమ పౌరుడు, ప్రజాస్వామ్య వాది, రాజనీతిజ్ఞుడు, ఆదర్శవాది, ప్రజాభిమాని- శ్రీ చిర్రావూరి లక్ష్మీనర్సయ్యగారు.

నేటి దేశ కాల పరిస్థితులను ఎదిరించలేక రాజకీయాలకు, ప్రజాజీవనానికి ఎందరో దూరంగా యుంటే, ఆనాటి నిజాం– నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్వతంత్ర పోరాటంలో పాల్గొని ఈనాడు మన పట్టణాభివృద్ధికి తన శాయశక్తులా నిరంతరం కృషిచేస్తున్న కురువృద్ధులు, స్వాతంత్ర్య సమర యోధులు- శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు.

నేటి సంకుచిత, స్వార్థ స్వప్రయోజన రాజకీయాలకు అతీతంగా యుంటూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ యువతరానికి మార్గము చూపు తేజోమూర్తి శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు.

పట్టణంలోని కష్టజీవులకు సర్వకాల సర్వావస్థలయందు తోడుగా యుండి వారి ఈతి బాధలను తొలగించటానికి నిరంతరం నిస్వార్థముతో కృషి చేస్తున్న సంఘ సంస్కర్త- శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు.

అనివార్య ఈ వర్గ సమాజంలో కూడ అకుంఠిత ఆత్మ విశ్వాసముతో ఆచరణ సాధ్యమయిన తన ఆశయాల అమలుకు త్రికరణ శుద్ధిగా కృషి చేస్తున్న వాస్తవ వాది కార్యదీక్ష పరుడు శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు.

గుణ సంపద, కార్యదీక్ష, క్రియాశీలత, స్థిత ప్రజ్ఞత మూర్తీభవించిన మానవీయతే మన శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు.

అంతేకాదు పురపాలక సంఘ సమావేశములలో కూడ ప్రజా ప్రతినిధులతో ఆయన వ్యవహరించే తీరు, ఆయన పట్ల గౌరవ భావము పెంపొందేటట్లుగా యుంటుంది.

1987 లో జరిగిన పురపాలక సంఘ ఎన్నికలలో ఛైర్మన్‌గా ప్రత్యేకమయిన వ్యక్తిత్వము గల చిర్రావూరి సాధించటము ఒక గొప్ప విశేషము.

కొండపల్లి అనూరాధ,

మున్సిపల్ కౌన్సిలర్, 9వ వార్డు, ఖమ్మం.

# కామ్రేడ్ చిర్రావూరి లక్ష్మీ నరసయ్యగారు,

శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారి రాజకీయ జీవితం అర్ధశతాబ్ది పూర్తి కానున్నది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రముఖులు పట్టణ ప్రముఖులు, శ్రేయోభిలాషులు, వారు హైద్రాబాద్ నైజాం వ్యతిరేక పోరాటంలోను, అనంతరం ఖమ్మం పట్టణం పురోభివృద్ధి కార్యక్రమంలోనువారు నెరపినవివిధ కార్యక్రమాలను గురించిన ఒక ప్రత్యేక సంచికను వెలువరించటానికి నిర్ణయించటం యెంతో శ్లాఘనీయంగా ఉంది. ఈ సందర్భంగా ఒకమాట స్పష్టం చేయతలచుకున్నాను.

స్వాతంత్ర్యం కొరకు ప్రజాపోరాటాలలో పాల్గొని తమ జీవితాలను అర్పించిన వారి విషయంలోను' తదుపరి సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలోను పాలుగొన్న ప్రముఖులను గురించి, వారి వివిధ కార్యక్రమాలను వారి విభిన్న జీవితాలను గ్రంథస్తం చేసి రాబోవు తరాలవారికి మార్గదర్శకత్వంగా ఉంచేటట్లు చేయడం ఎంతైనా అవసరం. ప్రముఖులైన స్వాతంత్ర్య వీరులు ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించవలసిన అవసరం ఎంతయినా ఉందని భావిస్తున్నాను. అలా జరగని పక్షంలో రాబోవు కాలంలో చరిత్రను వక్రంగా చిత్రించి, దేశాన్ని ప్రజలను వక్రమార్గం పట్టించే ప్రమాదం ఉందని నమ్మేవారిలో నేను ఒకణ్ణి. కనుక దేశభక్తులైన శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారి జీవిత చరిత్రను, వారు దేశసేవకు నిర్వహించిన వివిధ కార్యక్రమాలను గ్రంథస్తం చేయడం ఎంతో ముదావహమైన విషయం. అందుకు పూనుకున్న పెద్దలకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసయ్యగారిని స్వార్థ సేవలను గురించి వ్రాసే అవకాశం కలిగించిన సంమలకు మరో పర్యాయం ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

రాజకీయ పోరాటంలో శ్రీ లక్ష్మీనరసయ్యగారిది, మాది వేరు వేరు మార్గాలైనా, రాజకీయ లక్ష్యము, గమ్యము ఒక్కటే. అది హైద్రాబాదు రాష్ట్రంలో నిజాం నిరంకుశ పాలనను, ఫ్యూడల్ వ్యవస్థను అంతం చేయటం. ఈ రాష్ట్రాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయించటమే కాక, హైద్రాబాదు రాష్ట్రాన్ని మూడు ముక్కలుగా కత్తిరించి భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణానికి జరిపిన పోరాటంలో అందరిది ఏకైక లక్ష్యం అవటం వలన నేను వారిని గురించి నాకు తెలిసినంతవరకు తెలియజేయటం సముచితమని భావించాను.

పోలీసు చర్య అనంతరం కమ్యూనిస్టు పార్టీ తమ పోరాటాన్ని విరమించలేదన్న సంగతి సర్వవిదితం. శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య గారు తమ మిత్రులతో అజ్ఞాతవాసంలో ఉన్న సంగతి కూడా నాకు బాగా తెలుసు. తెలంగాణా ప్రాంతంలో శ్రీ నంజప్ప కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణచటానికి ప్రత్యేక అధికారిగా నియమించబడటం కూడా జగద్విఖ్యాతమే. ఆ సందర్భంలో కామ్రేడ్ శ్రీ లక్ష్మీనరసయ్య గారిని, వారి సహచరులను ఎన్‌కౌంటరు పేరుతో అంతం చేయాలనే తలంపుతో ఉన్నారని తెలిసి ఆ సందర్భంగా ప్రముఖ రాజకీయ నాయకులు కీ॥ శే. బూర్గుల రామకృష్ణ రావు గారు, అప్పటి వరంగల్లు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు. కీ॥ శే. కాలిపాత కిషన్‌రావు గారు సరిహద్దు పోరాట వీరులు. కీ॥ శే. బొమ్మకంటి సత్యనారాయణరావుగారు మరియు ఆనాటి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శినైన నన్ను హైద్రాబాదుకు పిలిపించి మా అభిప్రాయాన్ని కోరియుండిరి. ఆ సందర్భంలో మేము ముగ్గురం ఏకాభిప్రాయంతో వారి విడుదలను గురించి గట్టిగా వాదించిన ఈ రహస్య సంఘటన ఈ

సందర్భంగా ప్రకటించటం అనుచితం కాదని భావిస్తున్నాను.

పోలీసు చర్యానంతరం ఖమ్మం పట్టణానికి వారు బహుశా ఇది నాలుగవ పర్యాయం అధ్యక్షులుగా ఎన్నిక అయినట్లు భావిస్తున్నాను. వారి ఈ ఎన్నిక, వారి సహృదయతకు, మంచితనానికి, నిర్మాణ కౌశల్యతకు, పరిపాలనా దక్షతకు, వివిధ అభిప్రాయాలు గల ప్రజలను, పార్టీలను తమ వెంట నడిపించగల నైపుణ్యతకు విశిష్ట నిదర్శనంగా భావిస్తున్నాను.

ఈ సందర్భంలో నా స్వ విషయాన్ని గురించి ఒక్క సంగతి తెలుపదలచుకున్నాను. నేను మామిళ్ళ గూడెంలో 1955, 56 సంవత్సరాలలో కో - ఆపరేటివ్ సొసైటీ పక్షాన ఒక చిన్న గృహాన్ని నిర్మించుకోవటానికి ప్రారంభించాను. ఆ సమయంలో శ్రీ చిర్రావూరి వారు పట్టణ మునిసిపల్ అధ్యక్షులుగా ఉండేవారు. నేను పరిమిషన్ కొరకు దరఖాస్తు పెట్టలేదు. మునిసిపలు అధికారులు వచ్చి నా గృహ నిర్మాణానికి అడ్డు వచ్చారు. నేను అధికారులతో ఒకటే మాట చెప్పాను. నేను మీ ఆఫీసుకు వచ్చి పరిమిషన్ కొరకు అప్లికేషన్ పెట్టాను. ఈ విషయం మీ అధ్యక్షుల వారితో చెప్పండి అని కోరాను. అప్పుడు నా కాంగ్రెసు మిత్రుడు శ్రీ కోనా పట్టాభి రామయ్య గారు కౌన్సిలరుగా ఉండేవారు. వారికి గూడ ఈ విషయం తెలిపియున్నాను. తరువాత శ్రీ లక్ష్మీనరసయ్య గారు శ్రీ పట్టాభిగారు అధికారులు ఏమి మాట్లాడుకున్నారో గాని నా గృహ నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు మునిసిపాలిటీ నుండి ఎట్టి ఆటంకము రాలేదు. నా గృహ నిర్మాణం పూర్తి అయింది. అనంతరం మునిసిపల్ టాక్సుకు సంబంధించిన ఒక బిల్లు నా వద్దకు పంపారు. వెంటనే నేను ఆ బిల్లును అంగీకరించి పన్నును చెల్లించాను. అంతటితో ఆ కథ ముగిసింది.

దీనివల్ల శ్రీ చిర్రావూరి వారు ఇతర పార్టీ కార్యకర్తల అభిమానం ఏ విధంగా చూరగొనగలిగే నైపుణ్యం వారిలో నిండి నిబిడీకృతమై ఉందో అందరికి దీనివల్ల విశదమౌతుంది.

ఇంతటి వాత్సల్యము, నిష్పక్షపాత వైఖరిగల వారు కావటం వల్లనే వారు గత 30 సంవత్సరాలనుండి ఖమ్మం మునిసిపాలిటీకి అధ్యక్షులు కాగలిగారు. ఎంతో నేర్పుతో, ఓర్పుతో ఈ పదవిని నిర్వహిస్తున్నారు. కనుకనే వారు ఇటీవల జరిగిన డైరెక్టు ఎన్నికలలో గూడ ఘనవిజయం సాధించగలిగారు. అంతేగాక ఖమ్మం జిల్లాలో మార్క్సిస్టు పార్టీకి ఒక ప్రత్యేక స్థానం ఉందని నిరూపించగలిగారు. శ్రీ లక్ష్మీనరసయ్యగారిని చూచి మనం నేర్చుకోవలసిన విషయాలు ఎన్నో ఉన్నాయి. ఈ మాట నేను వ్రాసినందుకు నాతోటి కాంగ్రెసు వాదులకు నా పైన కోపం రాకూడదని భావిస్తాను. ఇదే విధంగా వారి శతజయంతి ఉత్సవాలు గూడ ఘనంగా జరిపించుకోవాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను.

ఇట్లు,

**పింగళి తిరుమలరావు,**

హైదరాబాద్ ఫ్రీడం ఫైటర్ స్క్రీనింగ్ కమిటీ మెంబరు.

ది. 29-10-1987.

# దీక్షాదక్షుడు శ్రీ చిర్రావూరి

## పురపాలక సంఘం - ఖమ్మం

పురపాలక సంఘం అనగానే పూజ్యశ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు వెంటనే మదిలో మెలుగుతారు. శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య గారి పేరు వినబడగానే పురపాలక సంఘం గుర్తుకు వస్తుంది. 1952 నుండి 1987 వరకు గల 35 సంవత్సరాలలో ఖమ్మం పట్టణం అంచలవారీగా అభివృద్ధి చెందింది అంటే దానికి ప్రధాన కారణం శ్రీ చిర్రావూరి వారే అని చెప్పటంలో ఏమీ అతిశయోక్తి లేదు. ప్రస్తుతమున్న మున్సిపాలిటీ ఆఫీసు లోగడ జిల్లా కలెక్టర్‌గారి నివాస భవనముగా వుండేది. ఇట్టి భవనమును మున్సిపాలిటీకి సంక్రమించుటకు కారణం శ్రీ చిర్రావూరి వారి కృషి ఫలితమే. వీధి దీపముల దగ్గర నుండి నీటి సరఫరా వరకు మరియు రోడ్లు, మురికి కాలవలు మరియు ఇతర అన్ని రకములైన ప్రజోపయోగపనుల అభివృద్ధి శ్రీ చిర్రావూరి వారి కాలంలో జరిగినవే. ఇది జగ మెరిగిన సత్యం. పుర పాలక సంఘ కార్యాలయములో ప్రస్తుతమున్న సిబ్బంది మరియు రిటైర్ అయిన మున్సిపల్ సిబ్బంది చాలావరకు 90 శాతం మంది గత 36 సంవత్సరాలుగా వారిహయాం లోనే నియామకము జరిగినది.

శ్రీ చిర్రావూరిగారు గొప్పమేధావి, పరిపాలనా దక్షులు, మరియు మంచి కుటుంబీకులు. శ్రీ చిర్రావూరి వారు ఉర్దూ, తెలుగు మరియు ఇంగ్లీషుభాషలు చక్కగా చదవగలరు, వ్రాయగలరు. గత 35 సంవత్సరాలలో 47 మంది కమీషనర్లు ఈ కార్యాలయంలో పనిచేసి వెళ్ళి నారు. అటు కమీషనర్లతో ఇటు సిబ్బందితో అవినాభ సంబంధం పెంచుకొని, ఓర్పుగా నేర్పుతో మెలగి వ్యవహరించినారు. ఎన్నిసార్లు మున్సిపల్ ఎన్నికలు జరిగినా, ఎక్కువసార్లు శ్రీ చిర్రావూరిగారే మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నికకావటం ప్రజలలో వారి యందున్న ప్రేమ, అభిమానము అని వేరే చెప్పనవసరం లేదు. మున్సిపల్ కౌన్సిల్‌లో వివిధ రాజకీయ పార్టీలకు సంబం ధించిన సభ్యులు ఉన్నప్పటికీ, సమావేశాలను ఏగొడవలు లేకుండా జాగ్రత్తగా జరుపుతూ వచ్చారు. రాష్ట్రంలోని మిగతా మున్సిపాలిటీలతో పోల్చి చూస్తే మన ఖమ్మం మున్సిపాలిటీ పరిపాలనా వ్యవహారాలలో ఎంతోముందుగా వున్నది. పరిపాలనా వ్యవహారంలో వారికి వున్న దక్షత, నిపుణత మరియు గొప్ప మేధావితనము ఈ పట్టణానికే ఎంతో గర్వకారణం. ఇంత పెద్ద వయస్సులో గూడా వారు నిర్విరామకృషి చేస్తూ అన్ని రంగాలలో ఈ పట్ట ణాభివృద్ధికి అనేక రకములైన అభివృద్ధి కార్యక్రమములు చేపడుతూ వాటిని అమలు అయేలా చూస్తున్నారు. వారికి మంచి ఆరోగ్యం చేకూరాలని ఆశిస్తూ ముగిస్తున్నాను.

ఇట్లు,

**ఆర్. వి. కోటేశ్వరరావు,**

జూనియర్ అసిస్టెంట్,

ఖమ్మం మున్సిపాలిటీ.

## నా అభిప్రాయము....

గౌరవనీయులైన శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య గారు నాకు గత 30 సంవత్సరముల నుండి పరిచితులు. వీరు ఖమ్మం పట్టణ పురపాలక సంఘ అధ్యక్షుడుగా 1952లో ఎన్నికై దాదాపు గత 20 సంవత్సరముల నుండి కొనసాగుతూ పట్టణ అభివృద్ధికి మరియు ప్రజల సౌకర్యముల కొరకు తన పరిధిలో నున్నంత వరకు ఎనలేని సేవ చేయుచున్నారు. మనము ఎన్నియో వార్తలు వింటున్నాము. ప్రతి పురపాలక సంఘములో గౌరవ సభ్యులకు మరియు అధ్యక్షులకు వివిధ రకములైన పరిపాలనా తగాదాలు జరుగుచుండుట వాటిని గురించి దినపత్రికలలో తరచు ప్రచురణ జరుగుట అందరికి తెలిసిన విషయమే. కాని ఒక ప్రత్యేకత ఖమ్మం మున్సిపల్ చరిత్ర మాత్రం దిన పత్రికలలో పడకపోవుటయే. దానికి కారణమేమై వుంటుందనే ప్రశ్న మనకు ఉత్పన్నము కాకమానదు. దానికి వీరి యొక్క అధ్యక్షతయే కారణము. ముఖ్యంగా వీరి యొక్క పరిపాలనలో ఖమ్మం పట్టణము అనేక విధములుగా రోడ్లు, మంచినీటి సరఫరా మరియు విద్యుత్ దీపములు, పక్షపాతమనే దృష్టిలేకుండా అందరికి ఒకే విధమైన సౌకర్యములు చేసినారనుటలో అతిశయోక్తిలేదు. ఇటు పట్టణ ప్రజలు గాని అటు ఉద్యోగులు గాని రాజకీయదృష్టితో చూచినారని చెప్పగల సాహసము ఎవ్వరికి వుండదని చెప్పక తప్పదు. ఒక్క విషయములో చెప్పవలెనంటే ఈయన మహామేధావి. ఎంత క్లిష్టమైన సమస్యనైనా మిక్కిలి సహనముతో శాంతియుతముగా నలుగురికి నచ్చినవిధముగా పరిష్కరించగల సమర్థత ఆయనలోని వ్యక్తిత్వం. ఒక కార్యము గురించి వాగ్దానము చేసిన ఎడల దానిని నిలపెట్టుకొనుటకు పదవి పరిత్యాగము చేయుటకు కూడా వెనుకాడని మహామనిషి. పట్టభద్రులైన న్యాయవాదులకు అనుభవజ్ఞులకు కూడా సలహాలివ్వగలిగిన మేధావి. ఉదాహరణకు కలప మండెలు మరియు రంపపు మిల్లులు, కర్మాగారములు పట్టణ మధ్యలో నుండి వెలుపలకు చేరుట. విపరీతమయిన జనాభా పెరిగినా మంచినీటి సరఫరా సమస్యను తగు సూచనలు ఇచ్చిపరిష్కరించుట ప్రస్తుతము యున్న మున్సిపల్ ఆదాయము స్థిరముగా వచ్చు మున్సిపల్ షాపుల నిర్మాణము పట్టణ అభివృద్ధికి దోహదపడు రివైజ్‌డ్ మాస్టరు ప్లాను తయారు వచ్చిన ప్రభుత్వగ్రాంటు మొదలగునవి పూర్తిగా ఖర్చుచేయించగల సమర్థత వారి పరిపాలనకు ఒక నాంది. ప్రస్తుత కార్యాలయ భవనము ఒకప్పుడు రెవెన్యూ డిపార్ట్‌మెంటు ఆధీనములో నుండెడిది. దానికొరకై వీరు 1952 నుండి అనేక విధముల ప్రభుత్వముతో రెవెన్యూ డిపార్ట్‌మెంటుతో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపి చివరకు శ్రీ జె.ఎ. ధర్మరాజ్, జిల్లా కలెక్టరు గారి హయాంలో 18-1-1958 న ఈ భవనము ఖమ్మం మున్సిపల్ అధికారులకు అప్పగించబడినది. దీనికి వీరి యొక్క పట్టుదల, దీక్షయే కారణము. ఖమ్మం మున్సిపల్ బడ్జెట్టు 1959–60లో 3 లక్షలు మాత్రమే. ప్రస్తుతం 1 కోటి 50 లక్షలు. దీనికి కారణము వీరు ప్రభుత్వ ఉత్తర్వులను ఎప్పటికప్పుడు అమలుపరచి పురపాలకసంఘ ఆదాయము వృద్ధి చేయుటకు వీరు పాటుపడుట విశేషము. అవినీతికి వ్యతిరేకము స్వార్థమునకు దూరముగా వున్న మహోన్నతమైన మహానుభావుడు.

ఇట్లు

ఒక ఉద్యోగి.

# నిర్మాణదక్షుడు నిస్వార్థజీవి శ్రీ చిర్రావూరి

శ్రీ చిర్రావూరి లక్ష్మినరసయ్య గారి 75వ జన్మదిన విశేష సంచికకు, కార్మికోద్యమంలో శ్రీ చిర్రావూరి వారి పాత్రను గురించి వ్రాయమని నన్ను సంచిక కన్వీనరు గారు కోరారు. వారికి కార్మికోద్యమంలోనే కాదు ఇక్కడ జరిగిన అన్ని ఉద్యమాలలోను అపారమైన పాత్రవుంది.

1974 లో దేశవ్యాప్తంగా జరిగిన చారిత్రాత్మక రైల్వే సమ్మె సందర్భంలో వారిని అరెస్టు చేయటానికి ప్రయత్నించారు. వారంటు జారీ చేశారు. కాని ముగిసే వరకు ఆయన కనిపించలేదు. నేను ఈ ఘటననుఎందుకు పేర్కొన్నానంటే రైల్వే కార్మిక యూనియన్‌లోగాని, మరే యూనియన్‌లోగాని, అధికారయుతంగా ఆయన ఏ పదవిలో లేకపోయినా ఖమ్మంలో ప్రభుత్వం అందరి కన్న ముందుగా ఆయన్ను అరెస్టు చేయటానికి కారణం ఆ సమ్మె నిర్వహణలో ఆయన కీలక పాత్రధారి కావడమే.

ఆ సమ్మెకు కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) మద్దతు నిచ్చి రంగంలో నిలబడింది. కనుక ఖమ్మం జిల్లా మార్క్సిస్టు పార్టీ కార్యదర్శిగా ఆయన కీలకపాత్ర ధారి కాబట్టి, పారిశ్రామిక కార్మికోద్యమాలలోనే గాదు రైతు వ్యవసాయ కార్మిక,మహిళా,విద్యార్థి యువజనోద్య మాలన్నింటికి ఆయన తలమానికం.

ఏ ఉద్యమం సందర్భంలోనైనా ప్రభుత్వండిటేన్ చేసే వారి మొదటి శ్రేణిలో ఆయన్ని తప్పక అరెస్టు చేస్తుంటారు. ఆ ఉద్యమాన్ని నీరు గార్చాలని.

తెలంగాణా పోరాట సందర్భంగా అరెస్టు చేసి నప్పుడు కూడా ఆయనంటే ప్రభుత్వానికున్న హడలు కారణంగా సెంట్రల్ జైల్లో కాళ్ళకు, చేతులకు బేడీలు తగిలించి ఖైదీలతోపాటు గాకుండా విడిగా గంక్‌లలో నిర్బంధించారు.

1962 సంవత్సరంలో భారతచైనా సరిహద్దు యుద్ధమప్పుడు, నేడు కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు)లో నాయకులుగా వున్న వారిని ఆనాడు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో రివిజనిస్టు పంథాను వ్యతిరేకించిన కారణంగా జైళ్ళకు పంపిన మొదటి శ్రేణి డిటెన్యూలలో చిర్రావూరి ఒకరు. కమ్యూనిస్టు పార్టీ నుండి మార్క్సిస్టులం విడి పోయాక 1964 సంవత్సరంలోనూ, ఇందిరాగాంధీ అమలు జరిపిన అత్యవసర పరిస్థితి కాలంలోనూ, ఆయన వయస్సును కూడా దృష్టిలోకి తీసుకొనకుండా డిటెన్యూగా అరెస్టు చేసి సంవత్సరాల తరబడి నిర్బంధంలో వుంచారు. తెలంగాణా పోరాట కాలంలో కుటుంబాన్ని చిత్రహింసల పాలు చేయటమే గాక ఆస్తిని జప్తు చేశారు. ఆయన త్యాగనిరతికి నాకు తెలిసిన కొన్ని ఉదాహరణలు మాత్రమే యివి.

ఆయన నిర్మాణదక్షుడు:- ఆంధ్ర మహాసభల కాలంలో ఖమ్మంలో జరిగిన మహాసభ నిర్వహణలో శ్రీ చిర్రావూరి ప్రముఖుడు. అప్పటి నుండి ఖమ్మంలో జరిగిన ఏ వామపక్ష మహాసభకైనా ఆయనే రథసారథి. ఆఖరికిఖమ్మంలో వేలమందితో జరిగిన ఐక్య ఉపాధ్యాయ మహా సభల ఏర్పాట్లు కూడా ఆయన నేతృత్వంలోనే జరిగాయి.

తెలంగాణా పోరాట కాలంలోకూడా శ్రీచిర్రావూరి పార్టీ అగ్రనైజరుగా పనిచేసారు. ఏ క్రొత్త ప్రాంతం లోకి ఉద్యమం విస్తరించాలన్నా వారినే పంపేవారు.

కమ్యూనిస్టు పార్టీ 1964 లో చీలినప్పుడు, రివిజనిజానికి వ్యతిరేకంగా ఊగిసలాటకు తావు లేకుండా గట్టిగా నిలబడటమే గాక పార్టీలోని పెద్ద మెజారిటీని కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) వెనక నిలబెట్టారు. ఖమ్మంజిల్లా పార్టీ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఇవన్నీ ఆయనకు సాధ్యం అయ్యాయంటే, ఆయనకున్న నిర్మాణ దక్షత నిస్వార్థ జీవితం మూలం గానే.

1964 లో జిల్లా పార్టీ కార్యదర్శిగా ఎన్నికై 1981 నవంబర్ వరకు ఆయన కొనసాగారు. కార్యదర్శి బాధ్యతనుండి తప్పుకున్నా వృద్ధాప్యంలో కూడా మున్సిపల్ చైర్మన్ బాధ్యతలు నిర్వహిస్తూనే, జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వహిస్తూనే వున్నారు. ఈ వయస్సులో కూడా ఆయన తప్పనిసరిగా ప్రతిసమావేశానికి హాజరవుతుంటారు.

పార్టీ మొతం ద్వేషం గలవారు ఆయనను ఎప్పుడయిన అక్రమంగా విమర్శించారేమోగాని, ఏఆరోపణలు లేని నిస్వార్థపరుడు. ఆయన వ్యక్తిగత జీవితంలోగాని, కుటుంబ విషయాలలో గాని మచ్చన్నది లేదు. పిల్లల చదువుల విషయంలోగాని, ఉద్యోగాలు సంపాదించటంలోగాని,(ట్రాన్స్‌ఫర్ల విషయంలోగాని) లేదా ఎటువంటి స్వంత విషయాలలోనూ, ఆయన తన పలుకుబడినిగాని లేదా పార్టీలోని పెద్దల పదవులను గాని ఉపయోగించుకొని ఎరుగరు. శ్రీ చిర్రావూరి నిస్వార్థులకు ఆదర్శప్రాయుడు.

ఖమ్మంలో 1958 సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభ సందర్భంగా బహిరంగసభ దయాస్ ముందు డెలిగేట్సుకు ఏర్పాటు చేసిన స్థానంలో, నేను,ఆయన ప్రక్కన కూర్చోవటం సంభవించింది. ఆయన నన్ను "విద్యార్థి కార్యకర్తవా" అని అడిగారు. కాను "భద్రాచలం డివిజన్ పార్టీ కార్యదర్శి"నని చెప్పాను. అది తొలిసారిగా ప్రత్యక్షంగా వారితో నా సంబంధానికి నాంది. అప్పటినుండి నాకు వారికిచక్కటి సాన్నిహిత్యం ఏర్పడింది. దీర్ఘకాలంగా పార్టీలో కలిసి పని చేస్తున్నాము. ఆయనంటే నాకు ప్రత్యేకప్రేమ, అభిమానం, ఆయన్ను నేను నా జీవితంలో ఆదర్శంగా తీసుకుంటూ, ఆయన నడిచిన మార్గంలో ప్రయాణం సాగిస్తున్నాను.


**టి. వి. ఆర్. చంద్రం**

ఉపాధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం,
మార్క్సిస్టు కార్యాలయం,
విజయవాడ-2
5-9-1987.


....o....

# నేనెరిగిన శ్రీ చిర్రావూరి

—కథారె అప్పారావు

ఖమ్మం పట్టణంలో ద్వంద్వ పరిపాలన సాగుతున్న రోజులవి. ఒకభాగం జాగీరు మరొక భాగం ఖాల్సా. ఆనాటి ఖమ్మం ఈనాటివలె జిల్లాకు ముఖ్యపట్టణం కాదు. వరంగల్ జిల్లాలోని ఒక తాలూకాకు ముఖ్య పట్టణం. జనాభా దాదాపు 18 వేలు. ఆ రోజులలో షేర్వానీలు, కుచ్చుటోపీల ధారణ మనిషి యొక్క విలువలో ప్రాధాన్యత కలిగి వుండేవి. ఒక పోలీసు కానిస్టేబులుతో పరిచయం కలిగి వుండమంటే, మంత్రిగారితో పరిచయమున్నంత గొప్పగా సామాన్య ప్రజలు భావిస్తూ వుండే రోజులవి.

అలాంటి కాలంలో

అవి 1938-39 సంవత్సరాలనుకుంటాను ఎర్రగా బొద్దుగా యువప్రాయంలో వున్న ఒక వ్యక్తి పట్టణంలోని శ్రామికవాడలో కార్యకర్తల ఇండ్లలో చిన్న చిన్న సమావేశాలు జరుపుతూ ఉపన్యాసాలిస్తూవుండేవారు. వారికి పట్టణంలోని పద్మశాలీలవాడు (శుక్రవారప్పేట) నిజాం పేట, గుట్టల బజారు, బురదరాఘవాపురంలలో మంచి పలుకుబడి వుండేది. ఇవన్నీ శ్రామికులు అధికంగా నివసిస్తున్నవాడలే.

పద్మశాలీల వాడలో జరిగిన ఒకటి రెండు సమావేశాలలో నేను పాల్గొనడం కూడా జరిగింది. అదేవాడ నివాసమైన మా మేనమామగారి కుటుంబంతో సన్నిహితంగా వుండే కుటుంబాలు పద్మశాలీలలో ఎన్నో వుండేవి. ఆయనకు రాజకీయాలతో సంబంధంలేదు కాని ఆయన్ని ఆ చుట్టుప్రక్కల కుటుంబాలవారు తమలో ఒకరుగా భావిస్తూ వుండేవారు. వారిలో కీ॥ శే॥ మసనం రత్తయ్య మరియు కీ॥ శే॥ మాణిక్యాల నర్సయ్య ముఖ్యులు. వీరు నాతోనూ అంతే చనువుగా వుండేవారు. వీరి ప్రోత్సాహం కారణంగానే నేను ఆ సమావేశాలలో పాల్గొనడం. వారి ప్రసంగం వినడం సంభవించింది. అప్పటికే 18, 19 సంవత్సరముల ప్రాంతంలోవున్న నేను మహాత్మగాంధీ పండిత జవహర్‌లాల్ నెహ్రూ, జయప్రకాష్ నారాయణ ముఖ్యంగా ఆచార్యరంగా. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం వంటి జాతీయ నాయకుల ఉపన్యాసాల వలన భారత జాతీయ కాంగ్రెస్ పట్ల ఆకర్షితుడనై వున్నా, నేనూ చిన్న చిన్న కార్యక్రమాలలో పాల్గొంటూ వుండేవాడిని. నేను పాల్గొన్న ఆ సమావేశంలో ముందుగా మసనం రత్తయ్య నన్ను వారికి పరిచయం చేశారు. అలా జరిగింది ఆయనతో నా పరిచయం.

వారి ఉపన్యాసం సమావేశంలో పాల్గొన్న ఎందరినో ప్రభావితం చేసేదిగా వుండేది. అలా ఆయన తాను నమ్మిన మార్గంలో ప్రజలను ముఖ్యంగా కార్యకర్తలను సమీకరించడంలోనూ, సంఘ నిర్మాణంలోనూ తీవ్రంగా కృషిచేసేవారు. ఆయనే త్వరలో 75 సంవత్సరముల వయస్సును సంతరించుకోనున్నప్పటికి ఇంకా యువ ఉత్సాహంలోనే వున్న మన పురపాలక సంఘ చైర్మన్ శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య.

ఆ తరువాత

వీరు రెండవ ప్రపంచ యుద్ధ కాలంలోనూ, బంది పట్టాల ఉద్యమంలోనూ, నల్లగొండ జిల్లాలో ప్రారంభమైన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలోనూ వారి పార్టీ నిర్ణయానుసారం ఉద్యమాల నిర్వహ

ణలో ప్రముఖ పాత్ర వహించారనేది అందరికీ తెలిసిన సత్యం.

ఆ రోజుల్లో నిజాం నిరంకుశ ప్రభుత్వానికి ఎదిరి నిలిచి కృషి చేయడానికి అందరికీ ఆంధ్ర మహ సభ ఒకవేదికగా వుండేది. కాలక్రమంలో ఈ మహా సభ రెండుగా చీలిపోయింది.

అది 1946 సంవత్సరం అనుకుంటాను ఒకరోజు శ్రీ తొమ్మకంటి సత్యనారాయణరావుగారితో వీరి సమావేశం శ్రీ కల్వల రాజారాం అడ్వకేటుగారి గృహంలో ఏర్పాటు అయింది. ఆ సమావేశానికి వీరిని పిలుచుకొని రావడానికి నేను వెళ్ళాను. వీరు వీరితో పాటు శ్రీ సర్వదేవభట్ల రామనాథంగారు శ్రీ పెరవళ్ళి వెంకట రమణయ్యగారు శ్రీ పెండ్యాల సత్యనారాయణగారు పాల్గొన్నారు. (అప్పటికే వీరు ప్రముఖ కమ్యూనిస్టు నాయకులుగా పేరు గడించారు.) ఆ సమావేశంలో ప్రముఖంగా ప్రజా ఉద్యమాల నిర్వహణకు సంబంధించి చర్చ జరిగింది. జాతీయ వాది అయిన శ్రీ సత్యనారాయణ గారికి వీరికి ఏకీభావం కుదరలేదు ఆయినా ఒకరి పట్ల మరొకరికి ద్వేషభావం లేదు. ఎవరి భావం వారిది. ఎవరి మార్గం వారిది అలా సాగేవి ఆనాటి రాజకీయాలు.

1946లో నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రారంభించింది. ఆనాటి నైజాం ప్రభుత్వం పార్టీని నిషేధించడంతో కమ్యూనిస్టు ఉద్యమ నిర్వాహకులంతా రహస్య ఉద్యమానికి పూనుకున్నారు.

1947 ఆగస్టు 7వ తేదీన నాటి హైదరాబాదు సంస్థానంలో పూజ్యస్వామి రామానంద తీర్థ నాయకత్వాన స్టేట్ కాంగ్రెస్ స్వాతంత్ర్య పోరాటం ప్రారంభించింది (అప్పుడు నేను స్టేట్ కాంగ్రెస్ స్థాయీ సభ్యున్ని, ఖమ్మం పట్టణ కాంగ్రెస్ కార్యదర్శిని) కమ్యూనిస్టులతో పొత్తులేదు. సంస్థానంలో కాంగ్రెస్ ఒకవైపు సత్యాగ్రహ ఉద్యమాన్ని చేపట్టింది. మరొవైపు సంస్థాన సరిహద్దులలో క్యాంపులను ఏర్పాటుచేసి పోరాటాన్ని తీవ్రతరం చేసింది.

ఫలితంగా

1948 సెప్టెంబరు 13వ తేదీన ప్రారంభమైన యూనియన్ మిలటరి పోలీసు చర్యతో హైదరాబాదు సంస్థానం రాచరికపాలన నుండి విముక్తమైంది.

కాని కమ్యూనిస్టు రహస్య ఉద్యమం కొనసాగుతూనే వచ్చింది. ఈ ఉద్యమంలో ప్రముఖంగా నిలచి పోరాడిన శ్రీ చిర్రావూరి మరియు వీరితో పాటు ప్రముఖ కమ్యూనాయకుడు శ్రీ సర్వేదేవభట్ల రామనాథం 1949లో వరంగల్‌లో పోలీసులకు చిక్కిపోయారు. రెండు సంవత్సరాలకు పైగా జైలులో వున్నారు.

1952లో ఖమ్మం పురపాలక సంఘానికి ఎన్నికలు జరిగినవి. ఆ ఎన్నికలలో శ్రీ చిర్రావూరి తొలిసారిగా జైల్లో వుండి కౌన్సిలరుగా ఎన్నికై, చైర్మన్‌గా కూడా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంలోనే వీరు జైలునుండి విడుదలయ్యారు. అప్పటినుండి 1987 వరకు మధ్య కాలంలో దాదాపు 20 సంవత్సరములకు పైబడి పురపాలక సంఘం చైర్మన్‌గా వున్నారు. 1987 మార్చిలో జరిగిన ప్రత్యక్ష ఎన్నికలలో తిరిగి చైర్మన్ ఎన్నుకోబడి పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

1967వ సంవత్సరం నాటి మాట పురపాలక సంఘం చైర్మన్ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా, నేను కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ చిర్రావూరి పోటీ చేశాం. మెజారిటీ కౌన్సిలర్సు కాంగ్రెస్‌వారే అయినా 10-14 ఓట్లతో శ్రీ చిర్రావూరి గెలిచారు.

1972 వరకు కొనసాగిన ఈ కమిటీ పరిపాలనలో మాకు ఎప్పుడు ఘర్షణలేదు. మా దృష్టి అంతా పట్టణాభివృద్ధి పట్ల సమస్యల పరిష్కారం పట్ల మాత్రమే వుండేది. ఒకసారి కౌన్సిల్‌లో సామాన్య ప్రజానీకానికి సంబంధించిన ఇండ్లపై పన్నును రద్దు

పర్చాలనే నా ప్రతిపాదన ఎజెండాలో చర్చకు వచ్చింది. అప్పుడు కౌన్సిలరుగావున్న శ్రీ పురుషోత్తమరావు అడ్వకేటుగారికి నాకు మధ్య ఈ విషయమై తీవ్రమయిన చర్చ జరిగింది. ఆ సమయంలో శ్రీ చిర్రావూరి, శ్రీ పురుషోత్తమరావుగారికి తన ఛేంబరులోనికి తీసుకొని వెళ్ళి మాట్లాడారు అంతే, నా ప్రతిపాదన కౌన్సిల్‌లో ఆమోదించబడింది అలా సమస్యకు ప్రాధాన్యతనిస్తూ పరిపాలన కొనసాగింది. అనేకసమస్యలపై వాదరహితంగానే ఎజెండాలోని అంశాలు ఆమోదించబడేవి. వాస్తవ సమస్యలపై కౌన్సిలర్ల పట్టుకు బలం చేకూరేది చైర్మన్ శ్రీ చిర్రావూరి సమయస్ఫూర్తితో వ్యవహరించేవారు. అయితే అవసరమయినప్పుడు ఎవరం వెనుకడుగు వేసే వాళ్ళం కాదు. విమర్శలకు జంకేవాళ్ళం కాదు. సమావేశాలలో చర్చలు రసవత్తరంగా కొనసాగుతూ వుండేవి భావాలు ఏమైనా, మార్గాలు వేరైనా చైర్మన్‌గా వారిని ఎంతో గౌరవించే వాళ్ళం. శ్రీ చిర్రావూరి కూడా మా పట్ల అంతే.

కార్మిక రంగంలో

నేను ఈ రంగంలో వున్న మూడు దశాబ్దాలకు పైబడిన కాలంలో ఎన్నో సమస్యలను ఎదుర్కోవలసి వచ్చేది. పట్టణంలో పనిచేసే అన్నిరంగాలలోని కార్మికులు ఒకే సంఘం నీడన నడుస్తూ, తమ హక్కుల సాధనలో రక్షణలో శాంతియుతంగా ముందుకు సాగేవారు. అయినా సమస్యలు అనవసరంగా ఉత్పన్నమవుతూ వుండేవి. ఎలాంటి పరిస్థితిలోనైనా ఒక స్వచ్ఛమైన కాంగ్రెస్ వాదిగా, కార్మిక సంఘం అధ్యక్షుడుగా కార్మికుల అభ్యున్నతి కొరకు నా విధిని నేను నిర్వహిస్తూ వుండేవాడిని.

నేను కాంగ్రెస్ వాడిననే విషయం తెలిసివున్నా కార్మిక రంగంలో నా స్పష్టమైన పాత్ర నెరింగిన వారిలో శ్రీ చిర్రావూరి ఒకరు. అనేక సమస్యలలో మాతో ఏకీభవించేవారు. సహకరించేవారు మాకు అన్యాయం జరిగిన ప్రతి సందర్భంలోనూ మాకు వ్యతిరేకంగా పనిచేసిన వారి విషయంలోనూ ఎంతో బాధపడేవారు. తమ ఆవేదనను వ్యక్తం చేసేవారు. వ్యతిరేకించేవారు ఎవరైనప్పుడు తర్కించేవారు కూడా.

1956 లో నేను కార్మికుల సమస్యల పట్ల గాంధీ చౌకులో నిరశనవ్రతం పూనినప్పుడు, ఏర్పడిన అఖిలపక్ష కమిటీలో శ్రీ చిర్రావూరి ఒకరు. అప్పుడు పెల్లుబికిన కార్మికుల అఖండ ఐక్యతా శక్తికి దద్దరిల్లిన కార్మిక యజమానులు, అధికారులు ఈ కమిటీతో సంప్రదింపులు జరిపి దిగిరాక తప్పలేదు.

ఇలా నేను, శ్రీ చిర్రావూరి అనేక సమస్యల పట్ల ఏకీభావంతోనూ మా మార్గాలలో భిన్నంగాను మా మా పరిధుల్లో వ్యవహరిస్తూ వుండేవాళ్ళము. ఒకరిపట్ల మరొకరు సద్భావము, గౌరవము, అభిమానము కలిగివున్న వాళ్ళము రాజకీయ సిద్ధాంతాలు, ఆశయాలు వేరైనా ప్రజాసేవలో ఆంధ్ర రాజకీయాలకు తావులేదనుకునే వాళ్ళము.

శ్రీ చిర్రావూరి తన రాజకీయ జీవిత ప్రారంభ దశలో కాంగ్రెస్ అయినా కొద్ది సంవత్సరాలలోనే కమ్యూనిస్టు సిద్ధాంత ఆశయాల పట్ల ఆకర్షితులై అనతి కాలంలోనే ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడుగా నిలిచారు. తాను నమ్మిన మార్గంలో లక్ష్యసాధనకు పూనుకొని ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారు. మూడు పర్యాయాలు జైలు జీవితాన్ని గడిపారు.

75 సంవత్సరాల ప్రాయానికి చేరువలో నున్న శ్రీ చిర్రావూరి తన ఈ సుదీర్ఘ జీవన గమనంలో అందరి అభిమానాన్ని చూరగొన్నారు. ఎందరిచేతనో గౌరవించబడ్డారు వ్యక్తిగా ఉన్నతస్థాయికి ఎదిగారు త్వరలో పురపాలక సంఘం చైర్మనుగా రజతోత్సవానికి చేరువవుతున్న వీరు మున్ముందు ఇంకెంతగా ఎదగనున్నారో ఎవరికి తెలుసు.

—కఠారె అప్పారావు

# స్త్రీ విద్య – ఖమ్మం జిల్లాలో – ఒక పరిశీలన

ప్రపంచం మొత్తంలో 88 కోట్ల నిరక్షరాస్యులు ఉంటే, ఒక్క భారత దేశంలోనే 46 కోట్ల మంది నిరక్షరాస్యులు ఉన్నారు. ప్రపంచంలోని నిరక్షరాస్యులలో సగానికి ఎక్కువే భారతదేశంలో ఉన్నారన్నమాట. కాగా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నదనుకున్న భారతదేశం నిరక్షరాస్యతలో మాత్రం ముందుగానే ఉందన్న మాట. ఇక స్త్రీల విద్యా విషయములో వేరే లెక్కలు అనవసరం.

2000 సంవత్సరముల నాటికి 15-19 సంవత్సరముల లోపు వయసున్న నిరక్షరాస్యులలో 54.8 శాతము మంది భారతదేశంలోనే ఉంటారని ప్రపంచబ్యాంకు అంచనా. భారతదేశ ప్రభుత్వం తయారుచేసిన విద్యా నివేదికలో కూడ దీనిని అంగీకరించడం జరిగింది.

దారిద్ర్యానికి నిరక్షరాస్యతకు దగ్గర సంబంధం వుంది. దేశంలో 35 కోట్ల మందికి తిండికి గడవటమే కష్టమైతే పిల్లలను బడికెట్లా పంపగలుగుతారు.

ప్రాథమిక విద్య ప్రభుత్వ బాధ్యత అయినా ముఖ్యంగా ప్రభుత్వ బాలికల పాఠశాలలు లేవు. నిర్బంధ ప్రాథమిక విద్య అక్షరాలా పాటిస్తే ప్రస్తుతం వున్న పాఠశాలలు స్త్రీల విద్యకు ఏ మాత్రం సరిపోవు. ప్రభుత్వం స్కూళ్ళను స్థాపించక పోగా ప్రైవేటు విద్యాసంస్థలపై జులుం సాగిస్తోంది.

స్వాతంత్ర్యం సిద్ధించి 40 సంవత్సరములయిన స్త్రీల విద్యావిషయంలో ఇంకా వెనుకబడి ఉండటం ఎంత మాత్రం ఆమోదదాయకం కాదు.

నేటి స్త్రీ జనాభాకు, కళాశాలల నిష్పత్తి సరిపోయేదిగ లేదు. ముఖ్యంగా 12-15 సంవత్సరముల వయసు లోపు ఆడపిల్లలకు కో-ఎడ్యుకేషన్ కాక, ప్రత్యేకంగా పాఠశాలలు ఉండాలన్నది విజ్ఞుల అభిప్రాయం. అది మానసికంగా వారిలో పూర్తి పెరుగుదల కల వయసు కాదు కాబట్టి వారికి ప్రత్యేకంగా పాఠశాలలు లేకపోతే ఇతరత్రా సమస్యలు ఉత్పన్నమౌతాయన్నది వారి ఆలోచన, ప్రస్తుత కాలమాన పరిస్థితులననుసరించి ఇది ఎంతవరకు సబబు అయినదో ఆలోచించాల్సి వుంది. బహుశ ఇది పూర్తిగ కొట్టివేయాల్సిన అభిప్రాయం అయితే మాత్రం కాదు.

ఇక భారతదేశం మొత్తంలో స్త్రీ విద్యా విషయకంగ ఆలోచిస్తే 20 ఏళ్ళ క్రితం 1966లో "విద్యాకమిషన్" రూపొందించిన నివేదిక, 1986లో నూతన విద్యా విధానంపై ప్రభుత్వం ప్రకటించిన పత్రాన్ని పోల్చి చూస్తే స్త్రీ విద్యా విషయంలో గణనీయమైన మార్పులు కన్పిస్తాయి. మనం సాధించింది ఏమీ లేదని చెప్పలేం.

1964-66లోని నివేదికలో స్త్రీ విద్యను పెంపొందించవలెనన్న విషయానికి కారణం చిన్నపిల్లలకు వారి శైశవ దశలో వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడానికి ఆ స్త్రీ విద్య ఉపయోగపడుతుంది అని చెప్పబడింది. ఇంటా బయట స్త్రీ ఎలా పనిచేయగలుగుతుందన్న కారణానికి పరిష్కారంగ వారి గృహిణీ కార్యక్రమాలకు ఆటంకం రాకుండా పార్ట్‌టైమ్ ఉపాధి అవకాశాలు కల్పించాలని 1966 నివేదికలో సూచించడం జరిగింది.

1986లో జాతీయ విద్యావిధాన పత్రంలో సంఘంలో మహిళల స్థాయి పెంపొందుటకు విద్యను సాధ

వంగ వాడాలని ఆ నివేదిక సూచించింది. చదువుకోవ
దానికిస్త్రీలకున్న ప్రతిబంధకాలనుతొలగించేందుకు, సాంప్ర
దాయక రంగాలలోనే కాక ఇతర వృత్తి విద్య, సాంకే

తిక రంగాలలో కూడ వారికి ప్రవేశం కల్గించేందుకు
చర్యలు తీసుకోవాలని సూచింపబడింది.

క్రింది పట్టిక పరిశీలించిన ఇండియాలో

| | 1950 - 51 | | 1955 - 56 | | 1982 - 83 | |
|---|---|---|---|---|---|---|
| | బాలురు | బాలికలు | బాలురు | బాలికలు | బాలురు | బాలికలు |
| ప్రాథమిక | 100 | 39 | 100 | 55 | 100 | 63 |
| మాధ్యమిక | 100 | 21 | 100 | 35 | 100 | 51 |
| సెకండరీ | 100 | 15 | 100 | 26 | 100 | 42 |
| విశ్వవిద్యాలయం | 100 | 14 | 100 | 24 | 100 | 37 |
| వృత్తి విద్య | 100 | 5 | 100 | 14 | 100 | 11 |

ఇండియాలో బాలుర, బాలికల విద్యావిషయక నిష్పత్తి ఇది చూపుతుంది.

ఈ క్రింది పట్టిక పరిశీలిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో విద్యా విషయకంగ బాలుర, బాలికల నిష్పత్తి, ఉద్యోగరీత్యా వారి నిష్పత్తి అవగాహన చేసుకోవచ్చు.

1986 - 87 ఆంధ్ర ప్రదేశ్

స్కూలు

| క్రమసంఖ్య | స్కూలు | బాలురు | బాలికలు |
|---|---|---|---|
| 1) | ప్రైమరీ స్కూలు | 30,06,961 | 22,34,570 |
| 2) | అప్పర్‌ప్రైమరి స్కూలు | 10,64,992 | 6,92,113 |

| | | | |
|---|---|---|---|
| 3) | హైస్కూలు | 12,85,715 | 7,46,427 |
| 4) | హైస్కూలు(జూనియర్ కాలేజిలో కలిసి వున్న) | 1,66,508 | 69,607 |
| | మొత్తం | 55,24,176 | 37,42,717 |

ఉపాధ్యాయులు :

| క్రమ సంఖ్య | స్కూలు | పురుషులు | స్త్రీలు |
|---|---|---|---|
| 1. | ప్రైమరీ | 68,703 | 25,191 |
| 2. | అప్పర్ ప్రైమరీ | 29,251 | 12,700 |
| 3. | హైస్కూలు | 46,686 | 17,383 |
| 4. | హైస్కూలు(జూనియర్ కాలేజితో కలిసి ఉన్న) | 5,090 | 1,647 |
| | మొత్తము | 1,49,370 | 56,921 |

ఇక నిజాం కాలం నాటి కాలమాన పరిస్థితులు ఆలోచిద్దాం. ముఖ్యంగా ఖమ్మం పట్టణానికి సంబంధించి మీర్ ఉస్మాన్ అలీఖాన్ అసఫ్‌జాన్ 1911లో నిజాం రాజ్యానికి వచ్చేవరకు స్త్రీల విద్యారంగంలో చెప్పుకో దగిన అంశములు ఏవీ లేవు. స్త్రీల విద్యావిషయకంగ సమాచారం ఏమి తెలీదు. 1910-11 వరకు స్త్రీల కొరకు ప్రత్యేక స్కూళ్ళు లేవు. 1911లో మొదటగా స్త్రీలకోసం ఒక మిలిటరీ స్కూలు, ఖమ్మంలో స్థాపించబడింది. ప్రభుత్వము ఎక్కువ శ్రద్ధ కనబరిచినా హిందూ బాల్య వివాహాలు, ముస్లీములలో పరదా పద్ధతి, అర్హత పొంది వున్న ఉపాధ్యాయినులు లేకపోవడం-మూలాన చెప్పుకో దగ్గ ప్రగతి లేదు.

స్వపరిపాలనా సంస్థలు కూడ స్త్రీ విద్యపై శ్రద్ధ కనబరిచినా, 1920 వరకు, అనగా ప్రభుత్వం ఒక విధానం విద్యాభివృద్ధికై ఏర్పరచువరకు ఎక్కువ అభి వృద్ధి కనబడలేదు. అప్పుడు కూడ 1911లో 0.28 శాతంనుండి 1920లో 0·55 శాతము వరకు అభివృద్ధి

కనిపించింది. ఈ స్వల్ప అభివృద్ధి అయిన ఈ క్రింది కారణాల వల్ల వీలు అయ్యింది.

1) 1918-19ంలో (అప్పుడు ఖమ్మం వరంగల్లు జిల్లాలో వుంది) వరంగల్లులో స్త్రీలకు ట్రైనింగ్ స్కూలు ఏర్పాటు చేయుట ద్వారా ట్రైన్డ్ లేడి టీచర్స్‌ను, ఆడపిల్లలను స్కూళ్ళకు పంపు అవకాశము కల్పించుట.

2) పరదా స్త్రీలకు రవాణా సౌకర్యములు కల్పించుట అనునవి కారణములు.

1937-38ంలో మాతృభాషలో విద్యాబోధన ప్రవేశ పెట్టబడినది (ఇన్ లోయర్ సెకండరీ క్లాసెస్) ప్రైమరీ క్లాసులలో కోఎడ్యుకేషన్ ఉండినది. పై అన్ని కారణాలవల్ల స్త్రీ విద్యావిషయంలో ఒక కొంత అభివృద్ధి కనిపించుచున్నది. 1941లో 3 శాతముకు చేరినది.

హైద్రాబాదు రాష్ట్రము భారత యూనియన్‌లో కలుపబడుటలో 1948 నుండి స్త్రీల విద్యా విషయంలో చెప్పుకోదగిన మార్పులు వచ్చినవి.

1967-68లో 19 — ప్రైమరీ స్కూళ్ళు
1 — అప్పర్ ప్రైమరీ స్కూల్స్
8 — హైస్కూళ్ళు

స్త్రీల కొరకు ప్రత్యేకముగా ఏర్పాటు చేయబడినవి.

మొత్తము విద్యార్థినుల సంఖ్య 5042 ఇది కో ఎడ్యుకేషన్ చదువుతున్న బాలికలను మినహాయించి.

శ్రీ రాంకిషన్‌రావు, శ్రీనివాసరావు గార్ల ఉత్సాహ కారణముగా 1943 ఆంధ్రబాలిక పాఠశాల, ఎలిమెంటరీ స్కూలుగా స్థాపింపబడెను. ముఖ్యంగా జిల్లాలో స్త్రీ విద్యకోసం పాటుపడిన వారిలో ముఖ్యులు శ్రీ పర్చా శ్రీనివాసరావుగారు, అది మిడిల్ స్కూలుగా 1946లోను హైస్కూలుగా 1951 లోను అభివృద్ధి చెందినది. తమ పతి జూనియర్‌కాలేజి నేడు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్స్ అయినది. ఇంకా ఒక బాలికల జూనియర్ కాలేజి వారిచే నడుపబడుచున్నది. ఇంకను కొన్ని విద్యా సంస్థలు, ప్రొఫెషనల్ కాలేజీలు స్త్రీల విద్య కోసం కృషి చేయుచున్నవి. అవి ఆంధ్ర గర్ల్స్ కాలేజి, సెంట్ జోసెఫ్స్ బేసిక్ ట్రైనింగ్ స్కూలు (ఖమ్మములో) మొదలైనవి. బాలురకు 10వ తరగతి వరకు, బాలికలకు 12వ తరగతివరకు ఫీజు మాఫీ కలదు. అది నేడు ఇంకను విస్తృత పరచబడినవి.

ప్రభుత్వ ప్రతినిధి కాకుండ ఒక ప్రభుత్వేతర వ్యక్తి, స్త్రీ ఛైర్మన్‌గా రాష్ట్ర స్థాయిలో ఒక కౌన్సిల్ స్థాపింపబడి స్త్రీల విద్యా విషయంలో శ్రద్ధ తీసుకోవడం జరిగింది. స్త్రీ గెజిటెడ్ ఆఫీసరును పర్యవేక్షణ అధికారిగా నియమించి స్త్రీ విద్యా సంస్థలకు మార్గ దర్శకత్వము ఇప్పించుట జరిగినది. జిల్లా స్థాయిలో కూడ నేడు ఇట్టి విద్యాపురోభివృద్ధి కార్యక్రమములు అమలు పరచుటకు యత్నములు జరుగుచున్నవి.

నాడు ఆంధ్ర బాలిక పాఠశాల స్థాపించబడుటలో అభివృద్ధి మార్గగాములు చాలా మంది తమ ఆడపిల్లలకు చదువు చెప్పించుకోగలిగిరి. వారిలో శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు, ప్రస్తుతము ఖమ్మం ఛైర్మన్‌గారు కూడ ఒకరు. వారి ఇద్దరు ఆడపిల్లలకు నాడు వారు ఎదుర్కొంటున్న సమస్యల నడుమ కూడ వారి చదువు కుంటుపడకుండ ముందుకు నడిపి, వారి పార్టీ విధానములలో ఒకటైన స్త్రీ విద్యా వ్యాప్తికి వారి వంతు కృషిని వారు చేసి ఉన్నారు. ఆ పరిస్థితిలో వారిని వారి కుటుంబాన్ని సాంఘికంగా వెలివేసినా కూడ ఆడపిల్లల చదువు విషయంలో వారు ఏమాత్రం వెనుకాడక, ప్రోత్సహించారు. బాలికల పాఠశాల, కాలేజిలో కమిటీ మెంబరుగా ఉండి స్త్రీ విద్యాభివృద్ధికి తోడ్పడ్డారు. అంతేకాక ఆ రోజులలో ఆడపిల్లలకు సరిఅయిన వసతి సౌకర్యాలు

... పిల్లల్ని అటువంటి ఆడపిల్లలను ఉంచు కొని, వారి చదువు కొనసాగించేలా చేసారు. వివాహ మయిన తరువాత స్త్రీ విద్య కుంటు పడుతుంది. కాని శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు, వారి భార్య వెంకట లక్ష్మిగారు వారి కోడళ్ళ చదువులకు, వివాహం తరువాత కూడ చదువుకోడానికి అన్ని విధాల సహకారము అందించారు. ఇందులో కుటుంబ సభ్యుల సహకారం లేకపోలేదు. ముఖ్యంగ మున్సిపల్ పాఠశాలలు గణనీయ ముగా తెలంగాణాలో లేకపోవుట కూడ స్త్రీ విద్య వెనుకబడుటకు ఒక కారణమని చైర్మన్ శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారి అభిప్రాయము.

పోలీసు చర్య తరువాత తెలంగాణాలో పాఠశాలల సంఖ్య, స్త్రీ విద్యా విషయకంగ పెరుగుదల కనిపించినా ఇది సరిపోదు. ప్రస్తుతము ఖమ్మం జిల్లాలో 48 బాలికల పాఠశాలలు ఉన్నాయి.

ఖమ్మం టౌన్‌లో
మిషన్ గరల్స్ స్కూలు — 1 (ప్రైవేట్)
గౌట్ — హై స్కూలు 1
కాలేజిలు — 1 డిగ్రీ కాలేజి (ప్రభుత్వ)
1 ప్రైవేట్ జూనియర్ కాలేజి.
స్త్రీల కోసం ప్రత్యేకంగా ఉన్నాయి.

1987-88 స్త్రీ విద్య ఇంకా పెరుగుదల కలిగి ఉన్నది. అయినను విశ్వ విద్యాలయ, వృత్తి విద్యా స్థాయిలో ఇంకా పెరుగుదల అవసరం, కారణం జనాభాలో సగం శాతము స్త్రీలు కాబట్టి.

చైనా, సోవియట్ యూనియన్ అతితక్కువ వ్యవధిలో పూర్తిగా నిరక్షరాస్యత నిర్మూలనలో కృతకృత్యులయ్యారు. మొత్తంలో 95 శాతము నిరక్షరాస్యత ఉన్న పరిస్థితి నేడు పూర్తిగా తొలగిపోయింది. అది నేటి మన భారతదేశంలో 60 శాతం మాత్రమే కాబట్టి దాన్ని నిర్మూలించడం కష్టంకాదు. స్త్రీల నిరక్షరాస్యత శాతము ఇంకా కొంచెం అధికం కావచ్చు అయినా, నిర్మూలన అసాధ్యం కాదుకదా.

ప్రజలకు కావలసింది కనీసం పత్రికలు చదవటానికి పనికొచ్చే విద్య, పన్ను కట్టాలనో, బిల్లు చెల్లించాలనో వచ్చే నోటీసులు చదువుకొని అర్థం చేసుకోడానికి ఉపయోగపడే విద్య, కనీసం చదవడం, రాయడం, ఒక భాష వచ్చినచాలు. ముఖ్యంగ స్త్రీలకు వారిలోని నిరక్షరాస్యతను వారిలోని బలహీనతలను ఇంకా పెంచేదిగా ఉండకూడదు. కనీసం సంఘంలో తాము మోసగింపబడకుండ బ్రతుకు బాటలో సాగిపోవడానికి సరిపడ్డపాటి విద్య కనీస అవసరం. నేటి సమాజంలో స్త్రీలు కాంక్షించడం అత్యాశ కాదు. తీర్చడం ప్రభుత్వ బాధ్యత. సమాజంలో నేడు స్త్రీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు, వారిపై జరుగుతున్న అత్యాచారాలకు స్త్రీల నిస్సహాయతే కారణం. దీనిని ఎదుర్కొనటానికి స్త్రీలకు ఆర్థిక, సామాజిక స్వావలంబన అవసరం. దీని కోసం స్త్రీలు తమలోని నిరక్షరాస్యతను తొలగించుకోవాలి. దాని అవసరం ఎంతైనావుంది. దీనిని ఒక ఆదర్శంగా నమ్మటమేకాకుండ, ఆచరణలో దాని కొరకు కృషి చేసిన వ్యక్తి శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు.

ముఖ్యంగా తెలంగాణ పోరాట కాలంలో పశువుల కాపరితో సహా మొలలో పలకా బలపం పట్టుకొని తిరిగే వారట, ఎందుకు అన్న ప్రశ్న వస్తే పార్టీ కరపత్రాలు చదువుకోవాలిగా అన్నది సమాధానం. మరి ఆ మాత్రం చైతన్యం నేడు స్త్రీలలో, అందరిలో కావాల్సింది కాదు. దాన్ని మనకు అందించిన నాయకులు చిరస్మరణీయులు.

ఇట్లు,
సి. హెచ్. కామేశ్వరి.

....o....

# పోరాటాల మిస్టరీ - శ్రీ చిర్రావూరి

—చెకూరి శ్రీనివాసరావు

మానవుని అస్తిత్వరహస్యం మామూలుగా జీవనాన్ని గడపటంలో గాక, ఎందుకు జీవించాలిఅని శోధించటంలోనే అన్నది ("The Secret of Human existence is that man must not Simply live But must discover why he should live- –Dostoyevsky) అన్న ప్రఖ్యాతరష్యన్ రచయిత దాస్తొయేవ్‌స్కీ మాటల్ని పరిశీలించినట్లయితే కొంతమంది వ్యక్తులు మామూలు వ్యక్తులకంటె భిన్నంగా ఉంటారనేది విశదమౌతుంది. ఎందుకు జీవించాలి? అనే దానిలో ఒక విశిష్ట కార్యక్రమం వుంటుంది. ఆ విశిష్ట కార్యక్రమం వున్నవారే విశిష్ట వ్యక్తులు. అలాంటి కార్యక్రమం తనకోసం గాక సమాజంలోని తనతోటి వ్యక్తుల కోసమై వుంటుంది. అలాంటి కార్యక్రమాన్ని తన నిత్యజీవితంలో ఎన్నుకున్న శ్రీ చిర్రావూరి ఒక విశిష్ట వ్యక్తి. ఆయన egotist గా తన కార్యక్రమాన్ని ఎన్నుకున్నారా లేక Altruist గా తన కార్యక్రమాన్ని ఎన్నుకున్నారా అని పరిశీలిస్తే వారు అనేక రంగాలలో నిమగ్నమై గడిపిన ఉద్యమాలే యిందుకు తార్కాణం. తనకోసం, తన కుటుంబం కోసం అనేది· egotistactivity యీ సమాజంలో తన తోటి వారికోసం ఆయన సల్పిన పోరాటాలే ఆయన Altruist activity. ఆయన తనసొంతం కోసం జీవించటం లేదు. తనతో వున్న శ్రామిక వర్గం కోసం క్రియాశీలంగా జీవిస్తున్నారు· ఎందుకు జీవించాలి అని ప్రశ్నించుకుంటూ జీవిస్తున్నారు. ఆ ప్రశ్నకు అర్థం తెలుసుకోవటానికి ప్రయత్నిస్తూ జీవిస్తున్నారు. ఆజీవితం అర్థం తెలుసుకోవటానికి చేసే ప్రయత్నమే real essence of human life. అందుకే ఆయన ఓ విశిష్ట వ్యక్తి.

కొంతమంది వ్యక్తులు one dimensionalగా జీవిస్తారు· మరికొంతమంది Multidimensionalగా జీవిస్తారు.one-dimensionalగా జీవించేవారిలో egotist activity ఎక్కువగా ఉంటుంది. కాని Multi-dimensional వ్యక్తులుగా జీవించే వారిలో altruistic activity ఎక్కువగా ఉంటుంది. అలాంటి వారికి యీ సమాజమే ఒక కుటుంబం అనే humanist భావన ఏర్పడుతుంది· అలాంటి మనిషే యీ శ్రీ చిర్రావూరి·

జాతీయ వాదిగా, కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతగా తెలంగాణా సాయుధ పోరాట యోధుడుగా, రైతుకూలి బాంధవుడుగా, సాంఘిక సంస్కరణోద్యమాల నిర్మాతగా ఆయన చేసిన త్యాగాలను పరిశీలిస్తే ఆయన Multi dimensional character మనకు అవగతమౌతుంది. ఇన్ని కార్యక్రమాలను గూడ ఆయన ఒక మార్క్సిస్టుగానే నిర్వహించారు. మార్క్సిజాన్ని ఆలోచనలోను, ఆచరణలోనూ నిరూపించిన క్రియాశీలి ఆయన. సిద్ధాంతం వేరు, ఆచరణ వేరుగాను ఆయనకు. ఆయనకు జీవితానుభవంలోంచి-పోరాటాల ఉద్యమాల అనుభవంలోంచి ఉద్భవించిందే వారి మార్క్సిస్టు ఆలోచన అనుభవమే వారి ఆచరణ. ఆచరణ, ఆలోచనల మేళనే వారి ఉద్యమ చరిత్ర· ఆ ఉద్యమ చరిత్రే వారి జీవిత చరిత్ర· ఆ చరిత్రే వారి సంస్కృతికి పునాది· వారి సంస్కృతి పోరాట సంస్కృతి, అదే వారి శ్రామిక వర్గ సంస్కృతి (Protectarich–culture) భూస్వామిక భావ జాలం లోంచి విడిపోయిన జన సంస్కృతి (mass culture) ఆ జన సంస్కృతి లోంచి వికసించిందే వారి సంస్కరణోద్యమ చరిత్ర· 1948 లో

నిజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలో అగ్రగాన నిల్చి విముక్తి ఉద్యమాన్ని నడిపిన దిట్టపుగుండె శ్రీ చిర్రావూరి. "History is nothing but the activity of man purshing his aims. అని మార్క్సు ఎంగెల్సు చరిత్ర కిచ్చిన నిర్వచనాన్ని శ్రీ చిర్రావూరి జీవితానికి అన్వయించిచూచినట్లయితే వారు ఆశించిన సోషలిస్టు వ్యవస్థకోసం వారు నడిపిన పోరాట కార్యక్రమాలే ఒక సామాజిక చరిత్ర:- ఆ సామాజిక చరిత్ర వారి జీవిత చరిత్ర. అందుకేఆయన ఒక సామాన్యుడుగాకనిపించే అసామాన్యుడు-మాన్యుడు- "History calls those men The greatest who have ehbotoled themselves by working for the common good" (Marx) సామాన్యుడి కోసం పోరాటం చేస్తూ తనపైన ఒక చరిత్రను నిర్మించుకుని ఆ చరిత్రలో 'The greatest' గా నిల్చిన వ్యక్తి శ్రీ చిర్రావూరి.

తన విభిన్న కార్యక్రమాల ద్వారా తాను అభివృద్ధి చెందుతూ, సమాజాభివృద్ధికి నిరంతరం పాటుపడుతూ విశిష్టతను సంపాదించుకున్నారు. శ్రీ చిర్రావూరి "What is Important is not whether one lives a long life but whether. one livas correctly" అని గ్రీకు తత్వవేత్త Seneca చెప్పినట్లుగా శ్రీ చిర్రావూరి అందరిలా ఏదో జీవించటమేగాక తన జీవితాన్ని correct:గా జీవిస్తున్నారనే చెప్పాలి. నేనెందుకు జీవించాలి ? అని ప్రశ్నించుకుంటూ జీవిస్తున్నారు గనుక అలాగే మాంటేన్ (Montaigne) అనే తత్వవేత్త "The measure of life is not its duration but the way you use " అని చెప్పిన దాన్ని శ్రీ చిర్రావూరికి అన్వయించినట్లయితే ఆయనడెభైఏండ్లు జీవించినా, ఆయన తన జీవితాన్ని సరియైన పంథాలో ప్రజలకోసం త్యాగం చేయక పోయినట్లయితే అది సరియైన జీవితం కాకపోయి ఉండేది. ఆయనకు బాగా తెల్సు జీవితాన్ని ఎలా ఉపయోగించుకోవాలో. ఆయనకు తెల్సు సిద్ధాంతం- ఆయనకు తెల్సు ఆచరణ-సిద్ధాంతంలో ఆచరణ- మార్క్సిజం- అదే ఆయన జీవితం. అదే ఆయన చరిత్ర. అదే ఆయన సంస్కృతి-

"The ethics of Socialism lies ingiviig smaller personsThe Souls ofgreat individuals అని M.M prishoim. అనే రష్యన్ రచయిత చెప్పినట్లుగా Integral personalityకలిగిన శ్రీ చిర్రావూరిలో గొప్ప వాళ్ళ ఆత్మ చోటుచేసుకుంది. యీ సామాజిక సమస్యల్ని తన పోరాటాల ద్వారా పరిష్కరించే శక్తి ఆయనలో వుంది. ప్రజా ఉద్యమాలే ఆయనకు ఊపిరి. వాటి కోసమే జీవిస్తారు. వాటిని గురించి ఆలోచిస్తారు. వాటికొరకే ఎన్ని కష్టాలైనా ఎదుర్కొంటారు. "I want to live. and Think, and Suffer. అనే తాత్విక చింతన కలిగిన వారు శ్రీ చిర్రావూరి.

Man is a mystery that must be solved, and if you shonld spend your entire life insolving it do not say thatyou havewasted your time"–Dostoyevsky–

శ్రీ చిర్రావూరే ఓ Mystery ఆMystery ని మీ ముందుంచటానికి నే చేసిన యీ నా ప్రయత్నం వృథా గాదని నా నమ్మకం—

శ్రీ చిర్రావూరి సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఆయన ఆశించిన సామాజిక లక్ష్యాలను కొంతవరకైనా మీ ముందుంచ గలిగినందుకు సంతోషిస్తున్నాను.

—చేకూరి శ్రీనివాసరావు

....o....

# ప్రగతివాది శ్రీ చిర్రావూరి

రచన :
రావెళ్ళ వేంకటరామారావు
ప్రధాన కార్యదర్శి,
ఖమ్మంజిల్లా రచయితల సంఘం.

నిజాం నిరంకుశ పరిపాలనలో ప్రజలు తరతరాలు దరిద్రాల బరువులతో, కరువులతో అణగారి పోయారు. బుక్కెడు బువ్వ, జానెడు గుడ్డ, దోప్పి సెగల్లో రగులుకొన్న మంటే తెలంగాణా సాయుధ పోరాటం. ఆనాడు శత్రువుల ముట్టడిలో, మిత్రుల నయవంచనలో అడుగు తడబడని గుండె దిటువుతో పోరాడిన యోధులనేకులున్నారు. జాతి వారికి ఎంతగానో ఋణపడియున్నది.

ప్రజలు పడ్డ బాధలు వర్ణనాతీతం. ఈతాకు తాటాకు ఏదిముట్టినగాని, "బొండలేయించారు. బండలెత్తించారు." పాలకులు జనం బానిసత్వానికి లొంగిపోయినారు. నీ కాల్మొక్కుత, నీ బాంచను, అన్న పదం నిత్యమైంది. వెట్టి చాకిరి చేయించుకోటం, ప్రజల్ని గులాంలుగా చూడ్డం జోహుకుందార్లకు సర్వసాధారణమైంది.

ప్రజలకు హక్కులే తెలియవు. పత్రికలు చదవడం, గ్రంథాలయాలు ఏర్పాటు చేసుకోడం మహాపరాధమైంది. ఇక సభలు సమావేశాల మాట తలపనేరాదు. తొత్తులకుబడి తొత్తుల రాజ్యమది. దొరలు, జాగీర్దార్లు, పటేలు పట్వార్లు నైజాం నిరంకుశపాలనకు మూలస్తంభాలు. క్రూరత్వం జడలు విరబోసుకొని నగ్నతాండవం చేసింది. జనాన్ని పీడించుకు తినడం మామూలైంది.

విసిగి వేసారిన జనం తిరగబడక తప్పలేదు. దోపిడి దారుల, గుండాల, దౌర్జన్యానికి ఎదురు తిరిగారు. రెచ్చిపోయిన పెత్తందార్లు పోలీసు మిల్టరీని ఆశ్రయించారు. రజాకారు లెన్ని కిరాయి మూకల్ని గ్రామాల మీదకు ఉసిగొల్పారు. విధిలేక ప్రజలు చేతికందిన పలుగు పార, కొడవలి గొడ్డలి, చిల్ల వడిసెల అందుకొన్నారు. తమ ధనమాన ప్రాణాలను కాపాడుకొనేందుకు కలిసికట్టుగా నిలబడ్డారు. ఈ నాటి వరకు అణగి మణగి తాబేదార్ల అడుగులకు మడుగులొత్తిన సామాన్యులు విక్రమించి, అరివీర భయంకరులైనారు.

దీనితో వెర్రెక్కిన కసాయీలు గ్రామాలను దోచుకొన్నారు. ఇండ్లకు నిప్పంటించి, నిండుప్రాణుల్ని బలవంతంగా మంటల్లోకి నెట్టినారు. కాలుతున్న వాళ్ళ్ని, కూలుతున్న యిళ్ళను చూసి పైశాచికంగా ఆనందించారు. ముసలీ ముతక అనకుండా ఆడవాండ్లను చెరిచారు.

సాయుధుల ముందు నిరాయుధులుగా నిలబడలేమని జనం తెలుసుకొన్నారు. గ్రామ రక్షణ దళాలుగా ఏర్పడ్డారు. పిట్టలు గొట్టే బర్మార్లతోనే ఆధునిక ఆయుధాలున్న వాళ్ళ్ని ఎదుర్కొన్నారు. ఒకవైపు దినబత్యానికి చేరిన కిరాయి మూకలు. మరోవైపు తమ మానప్రాణాలు కాపాడుకోవాలన్న దీక్షపరులు. సమైక్య శక్తితో ప్రజలు గుండాల్ని పొలిమేరలు దాటించారు. అదునుజూసి శత్రువు ఏమర్చి ఉన్నప్పుడు దాడిచేసి ఆయుధాల్ని లాక్కున్నారు. శత్రువాడి నుండి కన్నుల్లో ఒత్తులతో గ్రామాల్ని కాపాడుకొన్నా యిదళాలు.

తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం మరుపు రాని వీరవిప్లవ చరిత్ర. ప్రపంచ ప్రజాపోరాటాల్లో అజరామరమైంది. నిరంకుశ ప్రభుత్వ మిల్టరీ బలగాల్ని ఎదిరించి పారద్రోలడం సామాన్యం కాదు. ఈ పోరాట అనుభవం రానున్న తరాలకు ఆశాజ్యోతి. దాన్ని నడిపించిన నాయకుల త్యాగాల్ని మననం చేసుకోడం జాతికర్తవ్యం.

ఈ చారిత్రక పోరాటానికి నాయకత్వం వహించి, మట్టిలో మహావీరుల్ని సృష్టించిన ఘనత ఆంధ్రమహాసభ, స్టేటు కమ్యూనిస్టు పార్టీలకు దక్కింది. కార్యకర్తలు నీటిలో చేపల్లా కలిసి బ్రతికారు. నాయకులు అతి జాగరూకతతో ప్రజల్ని ముందుకు నడిపించారు.

ఆనాటి నాయకుల్లో సునిశిత మేధావిగా పేరొందినవారు శ్రీచిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు. పరిస్థితుల్ని వాస్తవ అవగాహనతో అంచనా వేయగల్గిన ప్రజ్ఞాశాలి. అనుభవానికి ఆచరణను జోడించి, నిర్ణయాలు చేయగల్గిన నాయకుడు చిర్రావూరి.

పుట్టింది ఖమ్మం దగ్గరున్న కైకొండాయగూడెంలో పెరిగింది సనాతన ఆచారాల మధ్యన. బాల్యం నుండి జాతీయ భావాలవైపు మొగ్గినాడు. స్వానుభవంతో ప్రజాదాస్య విముక్తికి సామ్యవాదమొక్కటే శరణ్యమని తెలుసుకొన్నాడు. కళ్ళెదుట కనుపించే దాన్ని సాధించడానికి నడుంబిగించాడు.

ఖమ్మంలో 1945 లో జరిగిన 12వ, ఆంధ్ర మహాసభ కాలంనుండి చిర్రావూరి పరిచితుడు. ధన బలానికి తల ఒగ్గక, జనం దీనత్వాన్ని మర్చిపోని అచంచల వీరుడాయన. తలపైన చురకత్తులు ఎగురుతున్నా, అడుగడుగునా అపాయాలు ముంచుకొస్తున్నా లెక్కచేయని ధీశాలి.

కొండకోనల్లో విషసర్పాల బసల్లో మసిలినా, క్రూర మృగాల మధ్య తిరిగినా ప్రమాదకరమైన, రహస్య జీవితం గడిపినా, ప్రజా విముక్తే ఏకైక లక్ష్యం జాతికి వచ్చిన చీకట్లు పారద్రోలి, సామ్యవాద కాంతితో దేశాన్ని నింపాలన్నదే ధ్యేయం. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడ్డ వ్యక్తి సమాజ శాంతిసుఖాల్ని పదుగురితో పంచుకోవాలన్నదే ఆయన తపన. అడుగు జాడ కనిపించని కీకారణ్యాల్లో తిరిగినా గుండెదిటవు జారనివాడు లక్ష్యాన్ని విడువని నాయకుడు చిర్రావూరి.

పోలీసు దాడిలో ఎవరో చనిపోతే చిర్రావూరిగా ప్రచారం చేసుకొంది ప్రభుత్వం. తాను దొరకలేదన్న కసితో తల్లిని భార్యను చెరసాల్లోకుక్కినారు. ఆస్తి పాస్తుల్ని కొల్లగొట్టారు. ఇవేవి ఆయన దృఢత్వాన్ని సడలించలేవు. ఒళ్ళు పరికి ముళ్ళతో పుండ్లయినా, కాళ్ళు కత్తిరాళ్ళరాపిడికి నెత్తురు చిమ్మినా చలించని అచంచల యోధుడాయన.

పోరాట కాలంలో ఏరియా కమిటీ ఆర్గనైజరుగా పనిచేశాడు. కొంత కాలం కొత్తగూడెం, మరికొంత కాలం పలు ప్రాంతాల పార్టీ దళాలను నడిపించాడు. అనేక మారు పేర్లతో రహస్య జీవితం గడిపాడు. ప్రమాద కారిగా ప్రభుత్వం ముద్రవేసింది. పార్టీ నిర్మాణానికి, విస్తృతికి అవిరళ కృషిచేశాడు. పార్టీ కార్యక్రమ నిర్వహణలో సిద్ధహస్తుడని పేరొందినాడు. కనుకనే తదుపరి చాలాకాలం ఖమ్మంజిల్లా పార్టీ సెక్రటరీగా రాష్ట్ర, కేంద్ర కమిటీల, సభ్యునిగా పనిచేశాడు.

ఒకద్రోహి ఆచూకీ యిచ్చినందున ప్రభుత్వం చిర్రావూరిని నిర్బంధించ గల్గింది. 1952లో జరిగిన ఖమ్మం పట్టణ తొలి మున్సిపల్ ఎన్నికల్లో జైల్లో ఉండి ఘన విజయం సాధించాడు. ఆనాటి నుండి ఏ కొద్ది కాలమోతప్ప, యీ నాటివరకు మున్సిపల్ చైర్మన్‌గా కొన సాగుతున్నాడు.

ఒక మారు మున్సిపల్ అధ్యక్షుని ఎన్నిక జరుగుతుంది. ఒక కాంగ్రెస్ వాది ఆదుర్దాగా ఫోన్‌చేశాడు. అధ్యక్షుడుగా ఎవరు ఎన్నికైనారని. చిర్రావూరి గెలిచాడని విని "అమ్మయ్య" అని నిట్టూర్చాడు: అతని నిట్టూర్పు

చిత్రమనిపించింది. అదేమాట ఆయనతో అన్నాను. అతను చిరునవ్వు నవ్వి అన్నమాటలివి. "పరాకదేవ రొచ్చినా జనాన్ని పీక్కుతినడం ఖాయం. ఎవరి పక్షం పనిపైనా చిర్రావూరి ఆ పనిచేయడు పనిచేసినంతచేస్తే" అన్నాడు. అప్పుడు తెలిసింది. చిర్రావూరి విజయ రహస్యం.

వయసు పై బడినా, శరీరం పటుత్వం సడలినా, యీ నాటికి ఆయన మేధస్సు మొక్కపోలేదు. సామ్యవాద సమసమాజస్థాపన కోసం జీవిత కాలం కృషిచేసిన యోధుడు. నిరంతర ప్రగతిగామి శ్రీ చిర్రావూరి లక్ష్మి నరసయ్య అభినందనీయుడు.


చిరునామా :
రావెళ్ళ వేంకట రామారావు
కవితా కుటీరము,
గోకినేపల్లి – 507 158
ఖమ్మంజిల్లా.


....o....

# పురపాలక సంఘాలు – వాటి నిర్వహణ తీరు తెన్నులు


....శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య
(ఖమ్మం పురపాలక సంఘాధ్యక్షులు)


"ప్రజాస్వామిక వ్యవస్థలో అధికారవికేంద్రీకరణ" అనే సూత్రాన్ననుసరించి ఆలోచిస్తే పౌర జీవనంలో పురపాలక సంఘాలు, గ్రామపంచాయితీలు, పంచాయితీ సమితులు జిల్లా పరిషత్తులు మొదలగు స్థానిక సంస్థలకు అత్యంత ప్రాముఖ్యత వుంది. అవి ఆయా స్థాయిల్లో విద్య, వైద్యము, ప్రజారోగ్యము పారిశుధ్యము, వీధి దీపాలు మురుగుదొడ్లు మంచినీటి సరఫరా లాంటి సౌకర్యాలను పౌరులకు సమకూర్చడమే గాక అవి సక్రమంగాను సమర్థవంతంగానూ నడుచునట్లు చూస్తుంటాయి. ప్రజలతో సజీవసంబంధాలు కలిగి అనునిత్యం వారికి సన్నిహితంగా మెలుగుతుంటాయి. వయోజనులద్వారా ఎన్నుకోబడే ఈ సంస్థల నిర్వహణలో ప్రజలకు ప్రధానంగా వారి ప్రతినిధులకు తగినంత జోక్యం వుండడం అత్యంత ముఖ్యం.

1952కు పూర్వం హైద్రాబాద్ రాష్ట్రంలో నామినేటెడ్ పురపాలక సంఘాలుండేవి. మొదటిసారిగా 1952లోనే వీటికి ఎన్నికలు జరిగాయి. ప్రజాస్వామికంగా పురపాలక సంఘాలు ఏర్పడ్డాయి. ఆనాటినుండి మున్సిపల్ పరిపాలనతో నాకు సన్నిహిత సంబంధం వుంది. ఆ అనుభవాన్ని పురస్కరించుకొని ప్రస్తుతం మున్సిపల్ పరిపాలన కొనసాగుతున్న తీరు, మున్సిపాలిటీల యెడల ప్రభుత్వము దాని అధికారులు, పాలకవర్గ పార్టీ దాని పెద్దలు అనుసరిస్తూ వచ్చిన పద్ధతులు పరిశీలిస్తే పాలకుల

మాటలకు చేతలకు పొంతనే వుండదని చెప్పవలసి వస్తుంది.

హైద్రాబాద్ రాష్ట్రంలో ఎన్నికలద్వారా మున్సిపాలిటీలు ఏర్పడిన తరువాత అంతకుముందు అడుగడుగునా అధికారులు జోక్యానికి వారి దాష్టీకానికి మాత్రమే అవకాశాలు కల్పిస్తున్న మున్సిపల్ చట్టాన్ని మార్చి మున్సిపల్ ఛైర్మన్‌కు, కౌన్సిలర్‌కు ముఖ్యమైన నిర్ణయాలలోను, పరిపాలనలోనూ జోక్యంముండే రీతిగా మార్చాలనే దానితో పాటు ప్రజాస్వామిక సూత్రాలకు ప్రజాప్రతినిధులకు తగినంత ప్రాధాన్యత ఇచ్చేరీతిగానూ, వారి నిర్ణయాలకు తగు విలువవుండే రీతిగానూ, మున్సిపల్ పరిపాలన ఛైర్మన్‌ల పరంగా నడుసునట్లుగా చూడాలనే సరియైన ఆలోచన ఆనాటి పాలకులలో ఒకమేరకు ఉండింది. అందుకే ఆనాటి ప్రభుత్వంలో స్థానిక స్వపరిపాలనా శాఖామంత్రిగా ఉండినశ్రీ గోపాలరావు ఎక్బోటే గారు 1956లో ఒక మున్సిపల్ చట్టాన్ని తెచ్చారు. కొంతమేరకు ప్రజల పరంగా ఆలోచించి తెచ్చిన చట్టమని దానిని గురించి చెప్పుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత అది మూలన వేయబడి దానిస్థానాన్ని మాంధాతలనాటి మున్సిపాలిటీల చట్టం ఆక్రమించింది. మూలకు నెట్టబడిన చట్టాన్ని వెలికితీసి దుమ్ముదులిపి ఈనాడు అమలులో వున్నదానితో పోల్చిచూస్తే దాని విశిష్టత అర్థమవుతుంది.

అమలులోవున్న చట్టమే అభివృద్ధి నిరోధకమైనది కాగా ఆ తర్వాత కాలంలో చట్టంలోనూ, రూల్సులోనూ తేబడిన మార్పులు పురపాలక సంఘాల అధికారాలను, ఛైర్మన్‌తో సహా ఎన్నుకోబడిన ప్రజానిధులకు పరిపాలనలోనూ, నిర్వహణలోనూ ఉండిన కొద్దిపాటి జోక్యాన్ని కూడా కుదింపుతూ వచ్చాయి. క్రమక్రమంగా అధికారాలన్నీ కమీషనర్లకు దత్తం చేయబడ్డాయి.

ఈ కారణంగా కమీషనర్లకు, మరియు ఛైర్మన్లకు మధ్య తలెత్తిన విభేదాలు ఎవరికి ఎక్కువ అధికారాలుండాలనేది తేల్చుకోవాలనే దాకా దిగినవి. కమీషనర్లు మరియు ఛైర్మన్‌ల సంఘాలు విడివిడిగా ఏర్పడి పని చేశాయి. ఈ పరిస్థితిని గమనంలోనికి తీసుకొని ప్రజాస్వామిక విలువలకు ప్రాధాన్యతనిచ్చి సమస్యను పరిష్కరించ వలసిన ప్రభుత్వం పరాకుగా వుండి పోయింది. ప్రభుత్వంలోని నిరంకుశాధికార వర్గం కమీషనర్ల కొమ్ము కాచింది. మంత్రివర్గమూ దానికే వంతపల్కింది. తుదకు 1972 వచ్చేసరికి మున్సిపల్ ఎన్నికల నిర్వహణకే స్వస్తి చెప్పి ఒక దశాబ్దికాలం పాటు స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన ప్రజలపై రుద్దబడింది.

స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన సాగిన పదిసంవత్సరాల కాలంలో అనవసరమైంది కొన్ని అధికారదాహంతో కొన్ని అభివృద్ధి నిరోధక మార్పులు చట్టాలలోనూ, రూల్సులోనూ తీసుకరాబడ్డాయి. మున్సిపల్ కమీషనర్ల పదవులు సర్వం సహాధికారాలు గలవిగా రూపొందించబడ్డాయి. ప్రజాప్రతినిధుల జోక్యం బొత్తిగా లేనిస్థితి ఏర్పడడంతో ప్రతిచిన్న విషయానికి ప్రజలను అధికారుల చుట్టూ దేబరిస్తూ తిరగవలసిన గతి పట్టింది. ఇది అధికారులకు సిబ్బందికి వరప్రసాదమయింది.

మున్సిపాలిటీలకు ఎన్నికలు జరపాలనే ఆందోళన ఎంతో కొనసాగింది. అన్నివైపులనుండి ప్రభుత్వంపై వత్తిడి తేబడింది. అయినా కమీషనర్ల పాలన భ్రష్టు బట్టి మున్సిపల్ వ్యవహారాలలో ప్రజల సహకారం బొత్తిగా లభించని దుర్దశ దాపురించిన తర్వాతనే విధిలేక ప్రభుత్వం 1981 లో మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిపించింది. ఎన్నుకోబడిన మున్సిపాలిటీలు రంగంలోకి వచ్చాయి.

ప్రభుత్వం ఎన్నికలైతే నిర్వహించింది గానీ పరిపాలన ప్రజాస్వామికంగా జరుగునట్లుగాను, ఛైర్మన్‌లకు కౌన్సిలర్‌లకు పాలనావ్యవస్థలో తగినంత జోక్యం ఉండే రీతిగాను తిరిగి చట్టాన్ని రూల్సునూ మార్చాలనే ధ్యాసే దానికి లేకుండా పోయింది. గుర్తుచేసినా ఆవైపు ఆలోచించడానికే ప్రభుత్వం సిద్ధపడడంలేదు.

ఎన్నుకోబడిన మున్సిపాలిటీలైతే ఏర్పడ్డాయి కానీ అవి కమీషనర్ల అధికారాలకులోబడి వారి కనుసన్నలలో పని చేయవలసిన దయనీయస్థితిలో వుంచబడ్డాయి. ఏదైనా ఒక చిన్న ఇంటికిగానీ, కట్టడానికిగానీ పర్మిషన్ ఇవ్వాలంటే దానిలో ఛైర్మన్‌కు ఎంతమాత్రం జోక్యం వుండదు. ఛైర్మన్‌కిగానీ, కౌన్సిల్‌కుగానీ తెలియకుండానే అవన్నీ జరిగిపోతుంటాయి. యల్.డి.సి ని నియమించుకొను అధికారం ఛైర్మన్‌కుగానీ మున్సిపాలిటీకి గానీలేదు. మున్సిపల్ ఉద్యోగులను ట్రాన్సుఫర్ చేయునప్పుడు ఛైర్మన్‌ను గానీ మున్సిపాలిటీనిగాని సంప్రదించనైనా సంప్రదించరు. ప్రభుత్వాధికారులు ఇష్టం వచ్చినట్టుగా చేస్తుంటారు. ఇవన్నీ వాటంతట అవి జరిగిపోతుంటే ఛైర్మన్ నిమిత్త మాత్రుడిగా కండ్లప్పగించి చూస్తుండవలసిందే చేయగలిగిందేమీ లేదు. ఇది ప్రజలచే ఎన్నుకోబడిన ఈనాటి మున్సిపాలిటీల దుస్థితి. ఈ రీతిగా ప్రజాప్రతినిధులను నమ్మనిస్థితి. అధికారుల మీదనే ఆధారపడి మున్సిపాలిటీలను నడిపేదుర్దశ దాపురించింది.

ప్రభుత్వానికి పాలకవర్గానికి ప్రజాస్వామిక సూత్రాలమీద ఏ మాత్రం గౌరవం ఉన్నా, అధికార వికేంద్రీకరణను గురించి వారు చెప్తున్న దానిలో కొద్దిగానైనా నిజాయితీ వుంటే వెంటనే 1956 నాటి ఎక్స్పైటే గారి చట్టంలాంటి దానిని వెంటనే తేవాలి ప్రజలచే ఎన్నుకోబడిన కౌన్సిలర్ల, ఛైర్మన్ల అధ్వర్యంలో ప్రజాస్వామ్యయుతంగా మున్సిపాలిటీలు నడుపుటకు దోహదపడు మార్పులు తీసుకురావాలి. అధికారులు మున్సిపల్ ఛైర్మన్‌కు, కౌన్సిల్ నిర్ణయాలకు లోబడి పనిచేయునట్లుగా చూడాలి. కనీసం ఈ మార్పులు లేకుండా ప్రజాస్వామ్యాన్ని గురించి, ప్రజాభిప్రాయాన్ని గౌరవించడాన్ని గురించి పాలకవర్గ నేతలు ఎంత ఎలుగెత్తి అరచినా ప్రయోజనం వుండదు. ప్రజాస్వామిక వాదులనెవరినీ మెప్పించదు.

—o—

# అభివృద్ధి కార్యక్రమాలు

....పి. వెంకన్న

ఖమ్మం పట్టణం త్వరత్వరగా అభివృద్ధి చెందుతోంది. కాని యీ అభివృద్ధి ఇండ్ల నిర్మాణంలోగాని, వీధుల యేర్పాట్లలోగాని ఒక క్రమ పద్ధతిలో మాత్రం జరగడం లేదనేది వాస్తవం. యిటు మున్సిపాల్టీగాని, అటు రెవెన్యూశాఖగాని ఈ పద్ధతిని నివారించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోలేదు. ముందు-ముందు మంచి విలువ పలుకగలదనే పేరాసతో పట్టణంలో దాదాపు ఇరవైరెండు భూవిక్రయసంఘాలు సేద్యపు భూములు కొని, చట్ట విరుద్ధంగా ప్లానులు తయారుచేయించి, ప్లాట్లు అమ్మకం జరుగుతోంది. ఇలా అడ్డ-దిడ్డంగా పెరటంవల్ల పట్టణ సౌందర్యానికేగాక పౌరసౌకర్యాలకు కూడా ప్రయోజనకరంగా లేకుండా పోతున్నది.

మున్సిపాల్టీలకు నిధులు అతిస్వల్పం, విధులు మాత్రం మహావిస్తృతం. అదే విధంగా కౌన్సిలుకు, అధ్యక్షునికి వున్న అధికారాలు కూడా నామమాత్రమే. అన్ని విషయాల్లో అధికార యంత్రాంగానిదే పెత్తనం. ప్రభుత్వం యిచ్చే ఆర్థిక సహకారం కూడా అత్తు-బిత్తుగానే వుంటోంది. 1972 అనాటి ప్రభుత్వంలో చెక్‌పవరు మొదలు నిర్మాణాలకు సంబంధించిన ప్రతి చిన్న అధికారాన్ని కమీషనర్లకు (స్పెషల్ ఆఫీసర్ల) అప్పగించింది. స్పెషల్ ఆఫీసర్ల పాలన రద్దయి 1981లో ఎన్నికలు జరిగి ప్రజాప్రతినిధులతో కౌన్సిళ్ళు యేర్పడినా 1972 నాటికి అధ్యక్షులకు వున్న అధికారాలనైనా ప్రభుత్వం పునరుద్ధరించలేదు. 1956 మున్సిపల్ చట్టంలోని హక్కులను కూడా అమలువర్చలేదు. ఫలితంగా కౌన్సిళ్ళు, అధ్యక్షుల స్థితి అనామకమైపోయింది. ఈ పరిస్థితిని అర్థంచేసుకోగల అవకాశంలేని సామాన్యుల దృష్టిలో కౌన్సిలర్లు, అధ్యక్షుడు అసమర్థులుగా మిగిలి పోవటంలో ఆశ్చర్యమేమీలేదు. ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రతినిధులపైన పాలకులు అధికార్లపై వుంచినంత విశ్వాసం, నమ్మకం వుంచలేకపోయారు. అలాంటప్పుడు ఎన్నికలు జర్పటం నిరర్థకమనటంలో తప్పులేదు. యిది మన ప్రజాస్వామ్యానికి మచ్చుతునక.

## పురపాలక సంఘం విధులు

పురపాలక సంఘం తాను పట్టణ ప్రజలకు నిర్వర్తించవలసిన అత్యంత ప్రధానమైన విధులు మూడు. ఒకటి, ప్రజలకు ఆరోగ్యకరమైన మంచినీరు అందించటం, రెండు-పరిసరాల పరిశుభ్రత. మూడు-వీధి దీపాలు యితర సంక్షేమ కార్యకలాపాలు.

ముఖ్యమైన యీ మూడు విధుల నిర్వహణలో ప్రభుత్వ సహాయ-సహకారాల కొరతవల్ల, సిబ్బంది విధి నిర్వహణలోపాలవల్ల ఆర్థికపరమైన యిబ్బందులవల్ల పట్టణ ప్రజలకు సంతృప్తికరంగా సేవచేయలేక పోతున్న మాట యదార్థం "గుడ్డికన్న మెల్లనయము" అన్నట్లుగా స్పెషల్ ఆఫీసర్లపాలనతో గత అయిదు సంవత్సరాల కార్యకలాపాలను బేరీజు వేసుకున్నప్పుడు కొంత మెరుగైన విషయం కూడా వాస్తవమే.

ఈ మూడు విషయాలలో ఒక్కొక్కదానిని పరిశీలిద్దాం.

ఎన్నుకోబడిన మున్సిపాలిటీలైతే ఏర్పడ్డాయి కానీ అవి కమీషనర్ల అధికారాలకులోబడి వారి కనుసన్నలలో పని చేయవలసిన దయనీయస్థితిలో వుంచబడ్డాయి. ఏదైనా ఒక చిన్న ఇంటికిగానీ, కట్టడానికిగానీ పర్మిషన్ ఇవ్వాలంటే వాటిలో చైర్మన్‌కు ఎంతమాత్రం జోక్యం వుండదు. చైర్మన్‌కిగానీ, కౌన్సిల్‌కుగానీ తెలియకుండానే అవన్నీ జరిగిపోతుంటాయి. యల్.డి.సి ని నియమించుకొను అధికారం చైర్మన్‌కుగానీ మున్సిపాలిటీకి గానీలేదు. మున్సిపల్ ఉద్యోగులను ట్రాన్స్‌ఫర్ చేయునపుడు చైర్మన్‌ను గానీ మున్సిపాలిటీనిగాని సంప్రదించనైనా సంప్రదించరు. ప్రభుత్వాధికారులు ఇష్టం వచ్చినట్టుగా చేస్తుంటారు. ఇవన్నీ వాటంతట అవి జరిగిపోతుంటే చైర్మన్ నిమిత్త మాత్రుడిగా కండ్లప్పగించి చూస్తుండవలసిందే చేయగలిగిందేమీ లేదు. ఇదిప్రజలచే ఎన్నుకోబడిన ఈనాటి మున్సిపాలిటీల దుస్థితి. ఈ రీతిగా ప్రజాప్రతినిధులను నమ్మనిస్థితి.అధికారుల మీదనే ఆధారపడి మున్సిపాలిటీలను నడిపేదుర్దశ దాపురించింది.

ప్రభుత్వానికి పాలకవర్గానికి ప్రజాస్వామిక సూత్రాలపెడల ఏ మాత్రం గౌరవం ఉన్నా, అధికార వికేంద్రీకరణను గురించి వారు చెప్తున్న దానిలో కొద్దిగానైనా నిజాయితీ వుంటే వెంటనే 1956 నాటి ఎక్స్పేటే గారి చట్టంలాంటి దానిని వెంటనే తేవాలి ప్రజలచే ఎన్నుకోబడిన కౌన్సిలర్ల,చైర్మన్ల అధ్వర్యంలో ప్రజాస్వామ్యయుతంగా మున్సిపాలిటీలు నడుపుటకు దోహదపడు మార్పులు తీసుకురావాలి. అధికారులు మున్సిపల్ చైర్మన్‌కు, కౌన్సిల్ నిర్ణయాలకు లోబడి పనిచేయునట్లుగా చూడాలి. కనీసం ఈ మార్పులు లేకుండా ప్రజాస్వామ్యాన్ని గురించి, ప్రజాభిప్రాయాన్ని గౌరవించడాన్ని గురించి పాలకవర్గ నేతలు ఎంక ఎలుగెత్తి అరచినా ప్రయోజనం వుండదు. ప్రజాస్వామిక వాదులనెవరినీ మెప్పించదు.

—o—

# అభివృద్ధి కార్యక్రమాలు

....పి. వెంకన్న

ఖమ్మం పట్టణం త్వరత్వరగా అభివృద్ధి చెందుతోంది. కాని యీ అభివృద్ధి ఇండ్ల నిర్మాణంలోగాని, వీధుల యేర్పాట్లలోగాని ఒక క్రమ పద్ధతిలో మాత్రం జరగడం లేదనేది వాస్తవం. యిటు మున్సిపాల్టీగాని, అటు రెవెన్యూశాఖగాని ఈ పద్ధతిని నివారించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోలేదు. ముందు-ముందు మంచి వెల పలుకగలదనే పేరాసతో పట్టణంలో దాదాపు ఇరవైరెండు భూవిక్రయసంఘాలు సేద్యపు భూములు కొని, చట్ట విరుద్ధంగా ప్లానులు తయారుచేయించి, ప్లాట్లు అమ్మకం జరుగుతోంది. ఇలా అడ్డ-దిడ్డంగా పెరటంవల్ల పట్టణ సౌందర్యానికేగాక పౌరసౌకర్యాలకు కూడా ప్రయోజనకరంగా లేకుండా పోతున్నది.

మున్సిపాల్టీలకు నిధులు అతిస్వల్పం, విధులు మాత్రం మహావిస్తృతం. అదే విధంగా కౌన్సిలుకు, అధ్యక్షునికి వున్న అధికారాలు కూడా నామమాత్రమే. అన్ని విషయాల్లో అధికార యంత్రాంగానిదే పెత్తనం. ప్రభుత్వం యిచ్చే ఆర్థిక సహకారం కూడా అస్తు-బిస్తుగానే వుంటోంది. 1972 ఆనాటి ప్రభుత్వంలో చెక్‌పవరు మొదలు నిర్మాణాలకు సంబంధించిన ప్రతి చిన్న అధికారాన్ని కమీషనర్లకు (స్పెషల్ ఆఫీసర్ల) అప్పగించింది. స్పెషల్ ఆఫీసర్ల పాలన రద్దయి 1981లో ఎన్నికలు జరిగి ప్రజాప్రతినిధులతో కౌన్సిళ్ళు యేర్పడినా 1972 నాటికి అధ్యక్షులకు వున్న అధికారాలనైనా ప్రభుత్వం పునరుద్ధరించలేదు. 1956 మున్సిపల్ చట్టంలోని హక్కులను కూడా అమలుపర్చలేదు. ఫలితంగా కౌన్సిళ్ళు, అధ్యక్షుల స్థితి అనామకమైపోయింది. ఈ పరిస్థితిని అర్థంచేసుకోగల అవకాశంలేని సామాన్యుల దృష్టిలో కౌన్సిలర్లు, అధ్యక్షుడు అసమర్థులుగా మిగిలి పోవటంలో ఆశ్చర్యమేమీలేదు. ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రతినిధులపైన పాలకులు అధికార్లపై వుంచినంత విశ్వాసం, నమ్మకం వుంచలేకపోయారు. అలాంటప్పుడు ఎన్నికలు జర్పటం నిరర్థకమనటంలో తప్పులేదు. యిది మన ప్రజాస్వామ్యానికి మచ్చుతునక.

## పురపాలక సంఘం విధులు

పురపాలక సంఘం తాను పట్టణ ప్రజలకు నిర్వర్తించవలసిన అత్యంత ప్రధానమైన విధులు మూడు. ఒకటి, ప్రజలకు ఆరోగ్యకరమైన మంచినీరు అందించటం, రెండు-పరిసరాల పరిశుభ్రత. మూడు-వీధి దీపాలు యితర సంక్షేమ కార్యకలాపాలు.

ముఖ్యమైన యీ మూడు విధుల నిర్వహణలో ప్రభుత్వ సహాయ-సహకారాల కొరతవల్ల, సిబ్బంది విధి నిర్వహణలోపాలవల్ల ఆర్థికపరమైన యిబ్బందులవల్ల పట్టణ ప్రజలకు సంతృప్తికరంగా సేవచేయలేక పోతున్న మాట యదార్థం "గుడ్డికన్న మెల్లనయము" అన్నట్టుగా స్పెషల్ ఆఫీసర్లపాలనతో గత అయిదు సంవత్సరాల కార్యకలాపాలను బేరీజు వేసుకున్నప్పుడు కొంత మెరుగైన విషయం కూడా వాస్తవమే.

ఈ మూడు విషయాలలో ఒక్కొ-క్కదానిని పరిశీలిద్దాం.

## మంచినీటి సమస్య

1952 లో పట్టణ జనాభా సుమారు 28 వేలు. పట్టణానికి పడమరగా మున్నేరు నది ప్రవహిస్తున్నది. 1949 లో ఆనాటి ప్రజల అవసరాలను దృష్టిలో వుంచుకొని నిజాంకాలంలో ఒక లక్ష యిరవై వేల గ్యాలన్ల నీరు నిల్వచేయుశక్తిగల ఒకే ఒక రిజర్వాయరు నిర్మించబడింది. దీని ద్వారా రోజుకు అయిదు లక్షల గ్యాలన్లనీరు మాత్రమే అందించవీలవుతుంది. ఆ తర్వాత 1956 లో పురపాలక సంఘం పట్టణ ప్రజలకు పదిలక్షల గ్యాలన్ల మంచినీరు అందించగలిగే పేరొక పథకాన్ని ఆమోదించింది. ఆధునిక పద్ధతుల్లో దానవాయిగూడెం వద్ద నిర్మించ తలపెట్టిన ఫిల్టర్ బెడ్‌ను ప్రభుత్వం 1972 నాటికిగాని పూర్తి చేయలేము. ఈ ఫిల్టర్‌బెడ్ ద్వారా జమ్మిబండవద్ద నున్న రిజర్వాయరుకు నీరు పంపుచేయబడుతుంది. ఈ పథకం పూర్తవటం వల్ల 1972 నుంచి పట్టణవాసులకు రోజుకు 15 లక్షల గాలన్ల నీరు సరఫరా చేసేందుకు వీలుకలిగింది. ఈ రెండు రిజర్వాయర్ల ద్వారా 30 వేల జనాభాకు మనిషికి రోజుకు 20 గ్యాలన్ల నీటిని 1980వాకా అందించవచ్చని అంచనా కాని 1981 నాటికి పట్టణ జనాభా లక్షకు పెరగటంతో యీ అంచనా తారుమారైంది. ఇదిలావుండగా ఈ పథకం పూర్తయిన రెండేళ్ళకే స్పెషల్ ఆఫీసర్ల పాలన ప్రారంభమై పదేండ్లపాటు నడిచింది. ఈ కాలంలో పట్టణ జనాభా విపరీతంగా పెరిగినా అందుకనుగుణంగా మంచినీటి కోసం ప్రభుత్వం తీసుకొన్న చర్యలంటూలేవు

1981లో ప్రజలెన్నుకున్న పురపాలక సంఘం తిరిగి అధికారంలోకి వచ్చింది. నీటి సమస్య మళ్ళీ పునరావృతమైంది. ముప్పైమూడు లక్షల యాభై ఎనిమిది వేల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన పథకాన్నొకదానిని మున్సిపాల్టి ఆమోదించి ప్రభుత్వానికి పంపింది. అందుకవసరమైన రిజర్వాయరును కూడా పురపాలక సంఘం తన స్వంత నిధుల నుంచి 9 లక్షల రూపాయిలు ఖర్చుపెట్టి నిర్మించింది. మరో రూ. 16 లక్షలు తనవంతు వాటాలో సగం ఆరోగ్యశాఖకు చెల్లించింది. అయినా ఫిల్టర్‌బెడ్ నిర్మాణానికి యింత వరకు శ్రీకారం చుట్టనేలేదు. మరోవైపు ప్రభుత్వం అయిదేండ్లు గడిచినా యింతవరకు నిధులు విడుదల చేయలేదు. యేది యేమైనా ఈ పథకం పూర్తవుతే జనాభాకు రెండుపూటలా మంచినీరు అందించగల్గుతుంది. అన్ని ప్రాంతాలవారికీ మంచినీరు అందించాలనే ఆతుర్దాతో నిర్మాణం సత్వరం పూర్తి చేయాలని మున్సిపాల్టి రూ. 25 లక్షలు ఖర్చు చేసింది స్వంత నిధులతో నిర్మించుకున్న రిజర్వాయరు కూడా నిరుపయోగముగా పడివున్నది.

గత అయిదారు సంవత్సరాలుగా వర్షపాతం ప్రతియేటా తగ్గిపోతున్నది. మునేరులో నీటిమట్టం కూడా తగ్గుతున్నది. ఈ సంవత్సరం నీటి మొత్తడి విపరీతంగా పెరిగింది. పురపాలక సంఘం ఈ పరిస్థితిని తట్టుకునేందుకు లోగడవున్న బోర్ వెల్సుకు తోడు యిరవై లక్షల రూపాయిలు వెచ్చించి మరో 328 గొట్టపు బావులు వేయించింది. వీటికితోడు ప్రస్తుతం 300 వీధి కొళాయిలు, 5600 ప్రయివేటు పంపుకనక్షన్లు పనిచేస్తున్నాయి. పంపుకనక్షన్లకోసం చాలమంది డిపాజిట్లు కట్టి ఎదురు చూస్తున్నారు. అవకాశం వుండి యిస్తే తీసుకోదలచినవారు ఎంతోమంది వుండవచ్చునన్నారు.

## నీటి కాలుష్యం—నివారణ

ఒకవైపు సంవత్సరాల తరబడి వర్షాభావ పరిస్థితి, పట్టణ జనాభా పెరుగుదల, మున్నేటిలో తగ్గిపోతున్న నీటిమట్టం, మొదలైన సమస్యలకుతోడు మరోవైపు వున్న నీరు కలుషితం కాకుండా చూడటం ప్రధాన సమస్య అయింది.

మున్నేటిపై గోళ్ళపాడు వద్ద అడ్డుకట్టవేసి యిరిగేషను కొరకు త్రవ్వబడిన కాలువ మున్నేరు ఖమ్మం మధ్యనుంచి ప్రవహిస్తు ధ్వంసలాపురం చెరువులో కలుస్తుంది. పట్టణ ఉత్తర, పడమర, దక్షిణ సరిహద్దుల్లోని భూములకు నీరందిస్తుంది. పట్టణంలోని అన్ని

ప్రాంతాలనుంచి వచ్చే మురుగునీరు కూడా ఈ కాలవ లోకే చేరుతుంది. కాలువ పొర్లినప్పుడు ఈ నీరు మూసేటి లోకి జారుతుంది. కాలువ మూసివేసిన తర్వాత వెంకట లక్ష్మి టాకీస్ వెనుకనున్న పొలాలను ఈ మురుగు నీటితో దాదాపు 20 ఎకరాల సేద్యం చేయటం, పొలాల నుంచి జారిన మురుగు, పాత పంపింగ్ బావికి ఎగువన మూసేటిలో కలిసి నీరు కలుషితం కావటం జరుగు తున్నది. అందువల్ల నిత్యం అయిదులక్షల గ్యాలన్ల నీటిని అందించే ఈ బావిని వేసవిలో మూసివేయవలసి వస్తున్నది.

ఈ స్థితిని ప్రభుత్వ రెవెన్యూశాఖ నివారించ గలుగుతుంది. సూర్యాపేట రోడ్డు-మూసేరు-కాలువ-123వ- నెంబరు బంచరాయిల మధ్యగల సుమారు 30 ఎకరాల భూమిని సేద్యం చేయకుండా రెవెన్యూ శాఖ ఆపగలుగుతుంది. ఈ భూమి భూసేకరణ చట్టం క్రింద పురపాలక సంఘం ఆధీనంలోకి వస్తే తప్ప ఈ సమ స్యకు పరిష్కారంలేదు. లేనిచో ఈ బావిని శాశ్వతంగా మూసివేయాల్సిన పరిస్థితి యేర్పడవచ్చు. యిదిలా వుండగా ప్రభుత్వం నియమించిన కాలుష్య నివారణ బోర్డు ఒకటి హైద్రాబాదులో వున్నది. నీటి కాలుష్యాన్ని గూర్చి పురపాలక సంఘం పలుమార్లు ఈ బోర్డు దృష్టికి తెచ్చినా అయిదేండ్లు గడిచిపోయినా యింతవరకు యిచ్చే సలహాలంటూ ఏమీలేవు. కాగా పదే-పదే వత్తిడి చేసిన ఫలితంగా పబ్లిక్ వర్క్సు శాఖవారేజబీపం పథకాన్నొక దానిని తయారుచేసి యిచ్చారు. యిది ఎప్పటికి పూర్తవు తుందో చెప్పలేం.

ఇన్ని ఇబ్బందుల మధ్య ఈ సంవత్సరంవేసవిలో యేర్పడ్డ నీటి యెద్దడిని తట్టుకొని పట్టణప్రజలు ఇబ్బంది పడకుండా మంచినీరందించగలిగింది. ఈ విషయంలో ఖమ్మం పురపాలక సంఘం అవిరళకృషి చేసిందని చెప్ప వచ్చు. వేసవిలో సయితం రెండుపూటలా నీరు అందించ గల శాశ్వత పథకం ఒకటి పురపాలక సంఘం పరిశీ లనలో వున్నట్లు దీనిని ఒకకోటి రూపాయలు ఖర్చు కావచ్చునని తెలుస్తున్నది. ప్రస్తుతం తలపెట్టిన ఫిల్టర్ బెడ్ నిర్మాణం పూర్తవగానే బహుశా దీనిని చేపట్ట వచ్చు.

## పారిశుధ్యం

ప్రతివారికీ నీరెంత ముఖ్యమో పరిసరాల పరి శుభ్రత కూడా అంతే ముఖ్యం. ప్రస్తుతం పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బంది 1952 నాటి జనాభా ప్రాతిపదికగా యేర్పడింది. జనాభా పెరిగినా, పట్టణ విస్తీర్ణం పెరిగినా సిబ్బందిలో మాత్రం ఎదుగూ-బొదుగూలేదు. ప్రభుత్వ నిధులకొరత కారణంగా సిబ్బంది కొరత తాపాడేందుకు శతవిధాలా ప్రయత్నం చేస్తున్నది. మురుగు కాల్వల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత యివ్వబడుతున్నది. యిలాంటి స్థితిలో పట్టణ పారిశుధ్యం విషయంలో పుర జనుల తోడ్పాటు కూడా చాల అవసరం.

ముప్పైయేడు లక్షల రూపాయిలు సబ్సిడీక్రింద వెచ్చించి నాలుగువేల యిండ్లకు మురుగు దొడ్లు (Low Cost Sanitation)నిర్మించబడ్డాయి. వీటితోబాటు పబ్లిక్ పాకీదొడ్ల నిర్మాణం కూడా చేశారు. ఈ విషయంలో యితర పురపాలక సంఘంలకన్నా ఖమ్మం మున్సిపాలిటీ ముందుపీఠిన వున్నదనటంలో అసత్యమేమీలేదు.

## వీధి దీపాలు

గత అయిదేండ్లలో వీధి దీపాల విస్తరణలో గణ నీయమైన అభివృద్ధి జరిగింది. లోగడ తక్కువ కాంతి నిచ్చే సాధారణ బల్బుల స్థానే ట్యూబ్‌లైట్లు అమర్చ బడ్డాయి. ఎం.వి. ల్యాంపులు, ఎస్.వి. ల్యాంపులు కలిసి 200 దాకా వివిధ రోడ్ల సెంటర్లలో వెలుగుతున్నాయి. 2400 విద్యుత్ స్థంభాలకు ట్యూబులైట్లు అమర్చారు. మున్సిపాల్టి యిప్పటివరకు నిర్మించిన129 రోడ్ల మొత్తం పొడవు 44 కిలో మీటర్లు. సందు గొందులు అనే విచక్షణ లేకుండా మారుమూల ప్రాంతాల్లోని అన్నిండ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించబడింది.

## సంక్షేమ కార్యక్రమాలు

బాలలకు పౌష్టికాహారం సప్లయి పథకం క్రింద పట్టణంలోని యిరవై కేంద్రాలు యేర్పాటుజేసి నెలకు నాలుగు వందల బస్తాల పౌష్టిక ఆహారాన్ని నిత్యం బాలలకు పంపిణీ చేయబడుతున్నది.

మున్సిపల్ సిబ్బందికి తక్కువ వడ్డీరేటుపై ఇళ్ళ నిర్మాణానికి, వివాహాది కార్యాలకు, అప్పులు ఇవ్వటం జరుగుతోంది. యిందుకోసం పురపాలక సంఘం రెండు లక్షల రూపాయిలు కేటాయించింది. సిబ్బంది దీనిని విని యోగించుకోటం ద్వారా ఎంతోకొంత లాభం పొందు తున్నారు.

ఖమ్మం కోతులకు ప్రసిద్ధి. పట్టణ ప్రజలను యిబ్బి చికాకుపరచని రోజంటూ వుండదు. యిండ్లమీద పెంకు లుండవు. ఎంత విలువైనదైనా ఆరవేసిన బట్టలకు భద్రత వుండేదికాదు. తినుబండారాల మాట సరేసరి. వీటి బెడ దను నివారించేందుకు పురపాలక సంఘం పూనుకున్నది. రూ. 50 వేలు ఖర్చుచేసి వీటిని పట్టించి అడవుల్లో వదిలి పెట్టించింది. అయినా చెదురు-మదురుగా తప్పించుకొన్న కోతులు ఒక చిన్నగుంపుగా తిరుగుతున్నాయి. సంఖ్య తక్కువగా వుండటం వల్ల ప్రస్తుతం వీటిబెడద అంతగా లేదు.

....o....

3-6-378
హిమాయతునగరు,
హైదరాబాదు-29,
28-9-1978.

కామ్రేడ్ చిర్రావూరి లక్ష్మీనరస్యయ్యగారి 75వ జన్మదినోత్సవం జరగనున్నదని తెలిసికొని సంతోషించి, వారికి నా హృదయపూర్వకమైన అభినందనలు అంద జేస్తున్నాను.

చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టుపార్టీ తరపున నైజాం వ్యతిరేకానికి, రజాకారు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామికానికి, దున్నేవాడికే భూమి, కూడు గుడ్డ కొరకై జరిగిన సాయుధ పోరాటములో ధైర్యంగా పాల్గొన్న పోరాటయోధుడు-ప్రజానాయకుడు.

లక్ష్మీనరసయ్యగారు నిస్వార్థ ప్రజా సేవకుడు. వారు వరుసగా దశాబ్దముల కొలది ఖమ్మం పట్టణ మునిసిపల్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడుటయే వానికి నిదర్శనము.

నైజాం వ్యతిరేక ఉద్యమ కాలములో ఖమ్మం మెట్టు నందుండు వారి గృహము ప్రజాసేవకులకు ఒక అతిథి గృహముగా ఉండేది. నేను మా కుటుంబ సభ్యు లము ఎన్నో పర్యాయాలు వారి ఆతిథ్యము స్వీకరించాము.

మరొక పర్యాయము నా హృదయ పూర్వక అభి నందనలు కామ్రేడ్ లక్ష్మీనరసయ్యగారికి అర్పించాను. వారు దీర్ఘ కాలము జీవించి ఇదేవిధంగా ప్రజాసేవ చేయా లని నా శుభాకాంక్షలు తెలియజేయుచున్నాను.

—రావి నారాయణరెడ్డి

# చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు

—బి. సుందరలాల్

శ్రీ లక్ష్మీనరసయ్యగారితో నాకు సుమారు 20 సంవత్సరములనుండి పరిచయము గలదు. 1970లో వీరి రెండవ కుమారునికి మా రెండవ కుమార్తెను ఇచ్చి వివాహము జరుపుట జరిగినది.

నాకు వీరిలో ముఖ్యముగా కనబడిన గుణము వీరి యొక్క దాపరికముగాని, మొహమాటముగాని లేకుండా ఖచ్చితముగాను క్లుప్తముగాను మాట్లాడుట.

వీరి తల్లిగారు చనిపోయిన సందర్భములో నేను వీరిని పరామర్శచేయుటకు వెళ్ళినాను. నాకు చాంధస నమ్మకములు గలవని వీరికి నాపై అభిప్రాయముండి ననుకుంటాను. నేను వెళ్ళిన ఒక పదినిముషములలో వీరి బంధువు యెవరో ఒకరువచ్చి హడావిడిగా ఇది ముట్టుకోవచ్చునా? ఇటు వెళ్ళవచ్చునా? అని తొందర తొందరగా వీరిని నేను అక్కడ కూర్చుని ఉండగానే అడిగినాడు. వీరు వెంటనే ఇంకొకడు వచ్చాడా? అని అన్నారు. అనగా అప్పుడే ఒక ఛాందసుడు (నేను) ఇక్కడ ఉన్నాడు నువ్వు ఇంకో ఛాందస్తుడివి వచ్చావా? అని భావము. అప్పుడు నేను ఖమ్మంలో డిస్ట్రిక్టు మునిసిఫ్‌గా పనిచేయుచున్నాను. వారి అబ్బాయికి మా అమ్మాయిని ఇవ్వవలెనని మాటలుగూడ జరుగుచుండినవి. అయినప్పటికీ ఆయన సూటిగా నిర్మోహమాటముగా మాట్లాడు తన స్వభావమును మానుకొనలేదు.

ఒకసారి వీరు నా కోర్టులో సాక్షిగా వచ్చినారు. వీరి ప్రత్యర్థి ఒక ధనికుడైన వ్యాపారస్తుడు వీరిని క్రాసు ఎగ్జామిను చేయు వకీలు వీరి ప్రత్యర్థిని గూర్చి ఇలా ప్రశ్నించారు. ఏమండీ ఇతను ప్రత్యర్థి గౌరవముగల వ్యాపారస్తుడు గదా? దీనికి వీరి జవాబుఇది. వ్యాపారస్తుడేగానీ గౌరవము మాత్రము ఏ మాత్రము లేదు.

వీరితో వియ్యము పొందిన కొద్దిరోజులకే నాకు ఈ వూరినుండి ట్రాన్స్‌ఫర్ వచ్చినది. 13-5-1970 ఉదయం గోల్కొండలో హైదరాబాదుకు వెళ్ళవలెను. మమ్మల్ని భోజనము చేసి వెళ్ళవలెనని పిలిచినారు. నేను కొద్దిగా ఆలస్యము చేసినాను. వియ్యాలవారి ఇంటికి వెళ్ళగానే వియ్యంకులవారు నన్ను మాములుమర్యాదలతో ఆహ్వానించలేదు సరిగదా వారు ఈ విధముగా నాతో అన్నారు. ఏమండీ, ఇట్లా అయితే రైలు అందుతుందా? వెంటనే భోజనము చేయండి. వెంటనే భోజనము చేసి రైలుస్టేషను జేరి గోల్కొండ అందుకొన్నాము. వీరు మాతో మాములు వియ్యంకులవలె స్టేషనుకు సాగనంపుటకు రాలేదు. కాని ఆశ్చర్యము వీరిని విజయవాడవైపు వెళ్ళే రైళ్ళు ఆగు ప్లాటుఫారముపైకి వచ్చుట చూచినాను. మావద్దకు రాలేదు ఇంకా గోల్కొండరాలేదని తెలిసికొని వారి పనిపై మాతో మాట్లాడకుండానే వెళ్ళిపోయినారు. మర్యాదలు ఆర్భాటములు లేవు. వీరికి కావలసినది పని సానుకూలమగుట, పనులు చెడకుండుట, మితభాషి, కడుపునిండా ప్రేమగలవ్యక్తి ఋషితుల్యుడు.

పక్షపాతములేని వ్యక్తి వియ్యంకుడి ఇంటిముందు దారిలో కంపవేసినను, తాను జైర్మను అయినను ఆదరాబాదరగా దానిని తీయించు మనిషికాదు. కానూను పాటించు గొప్ప వ్యక్తి.

వీరికి ఇవే నా వేలకొలది శుభాకాంక్షలు.

# ప్రజల మనిషి చిర్రావూరి

రచన :

...వీరవల్లి నరసింహారావు

ఖమ్మం పట్టణ పురపాలక సంఘ చరిత్రలో మరపురాని, మరువలేని మహనీయ వ్యక్తి, ఎవరన్న ప్రసక్తి వస్తే ఎవరయినా చెప్పగలరు. అటువంటివ్యక్తి శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య గారని, కారణం ఆయన గత నాలుగు దశాబ్దాలుగా మధ్యలో ఒకటి, రెండు సంవత్సరాలు మినహాయిస్తే ఖమ్మం పురపాలకసంఘానికి అధ్యక్షులుగా ఎన్నికై ఆ పదవికి ఒక ఉన్నతోన్నత మైన ప్రామాణికతను, ప్రాముఖ్యాన్ని కలిగించి, పట్ట ణాభివృద్ధియే తన పదవీ ధర్మంగా భావించి, నిస్వార్థంగా సర్వజనామోదముగా పని చేయడమే.

శ్రీ చిర్రావూరి లక్ష్మీనర్సయ్యగారికి, నాకు గత నాలుగు దశాబ్దాలుగా పరిచయం వున్నది. ఆయన చైర్మన్‌గా వున్న మున్సిపల్ కౌన్సిల్‌లో సభ్యునిగా దాదాపు 14 సంవత్సరాలపాటు నేనూ వుండి ఆయనతో పాటు పట్టణాభివృద్ధి కృషితో పాలుపంచు కొనగలిగి రావడం వలన మా పరిచయాలు మరింత దగ్గరై వ్యక్తిగతంగా మా ఉభయుల మధ్య ఆత్మీయత పెంపొం దుతూ వచ్చింది. శ్రీ లక్ష్మీనరసయ్యగారు జగమెరిగిన బ్రాహ్మణులు. ఆయన కమ్యూనిస్టుపార్టీ తరఫున, నేను కాంగ్రెస్ పార్టీ తరఫున వేరు, వేరు వార్డులలో అభ్యర్థు లుగా ఎన్నికలలో పోటీచేసి గెలుపొంది, కౌన్సిలులోకి వచ్చినప్పటికీ, మున్సిపల్ కార్యక్రమాలలో, అభివృద్ధి పథకాల రచనలలోను, నిర్మాణనిర్వహణలోను, మా మా పార్టీల దృక్పథాలను, వ్యక్తిగత అభిప్రాయాలను ప్రక్కకు నెట్టి, ఆయా వార్డుల, లేక పట్టణ ప్రజానీకం యొక్క మెజారిటీ అభిప్రాయాలను దృష్టిలో వుంచుకొని నిర్ణయాలు తీసుకొని యుండేవారము.

ఖమ్మం పట్టణ రాజకీయాలు, పట్టణవాసు లెవరికీ తెలియనవికావు. మొదటనుంచి యిక్కడ ప్రతీసారి ఎన్నికైన కౌన్సిల్ సభ్యులలో ఒకటి, రెండు పర్యాయ ముల కంటే ఎక్కువ సార్లు ఎన్నికయిన సభ్యుల సంఖ్య వ్రేళ్ళమీద లెక్కపెట్టవచ్చును. కాగా పురపాలక సంఘా నికి జరిగిన ఎన్నికల్లో పార్టీ తరఫున అభ్యర్థిగా నిలబడి, ఓటమినంటూ చవిచూడకుండా, పార్టీసభ్యులు, అభిమానులే కాకుండా ఇతరత్రానాన్ కమిటెడ్ ఏ పార్టీకి నిబద్ధత లేని వ్యక్తులు సయితం శ్రీ చిర్రావూరినే బల పరుస్తూ వచ్చినందున ఆయన గెలుపు అనివార్యమవుతూ వచ్చింది. ఆయన మూర్తిత్వం అలాంటిది. ఆయనలోని జనాకర్షణ శక్తిమహా అనితరసాధ్యమైనదని చెప్పక తప్పదు.

నేను కాంగ్రెస్ వాదినైనప్పటికిని, నేను ప్రతి పాదించే వార్డు అభివృద్ధి పనులను ఎట్టి ప్రతిబంధకాలు కలుగచేయకుండా యధాశక్తంగా ఆమోదించి అమలు జరిపేవారు. సాధారణంగా ఆయనలో ఎన్నడూ తొందర పాటు తనం ఎరుగము. ప్రతి పనిని ఆచి,తూచి, బాగా ఆలోచించి చేయడం ఆయనకు అలవాటు. అట్లా అని అప్పుడయ్యేపనిని, గంటకు గంటకు అయ్యేపనిని రోజు లకు, రోజులలో అయ్యేపనిని నెలలకు, యేండ్లకు వాయిదా వేసే స్వభావం కాదు. వచ్చిన వ్యక్తిని తనను యితరులు మెచ్చుకోవాలనే విధంగానో ఆయన ఎన్నడూ ఎవరి పనులు చేసి పెట్టలేదు. న్యాయమనీ చట్టసమ్మత -

మని తోచి, ఇంతలో ఎవరికి ఇత్తిడి లేదా ప్రలోభంలేదని బాగా మనస్సును సమాధానపరచుకొని చేసేవారు.

శ్రీ లక్ష్మీనరసయ్యగారిని ఎరుగని వారు ఖమ్మం పట్టణంలో లేరనటములో ఎంతమాత్రము అతిశయోక్తి లేదు. అదే విధంగా ఖమ్మం పట్టణం ప్రజానీకంలో ఆయన ఎరుగని వారు చాలా తక్కువ. అందుకుకారణం ఆయన పురపాలక సంఘ అధ్యక్షులుగానే కాక, రాజకీయంగా, జిల్లా కమ్యూనిస్టుపార్టీలో ముఖ్య నాయకులుగా వ్యవహరిస్తూ వుండటమే. పార్టీ కార్యకర్తలు వీరిని ఉక్కు మనిషిగా పేర్కొంటారు. ఆయన నిర్ణయాలు కూడా అలాంటివే నంటారు. అయితే పురపాలక సంఘ నిర్ణయాలలో మాత్రం ఆయన పాటించేది ఖచ్చితంగా ప్రజాస్వామ్య సూత్రాలనే. పార్టీల తారతమ్యం లేకుండా వ్యక్తిగత వ్యవహారాలలో, వివాదములలో తలదూర్చకుండా తూచ తప్పక ప్రభుత్వ చట్టాలను పాటిస్తూ పనిచేసేవారు. ఏకీభవించక పోయినా, వారి పట్ల అసహన భావం చూపరు. వారి సన్నిహిత కుటుంబ బంధుకోటిలో సనాతన ధర్మానుష్ఠానపరులు పెక్కురున్నారు. ఉంటేనేం? వారు వారే. వీరు వీరే.

వయస్సులో శ్రీ చిర్రావూరి నాకంటె చాలా పెద్ద వారు. రాజకీయ సిద్ధాంతాలు ఏవైనా, తెలంగాణా ప్రజా ఉద్యమాలన్నింటిలోనూ, ఉన్న రాజకీయ ధీమంతులవారు. ఆంధ్ర మహాసభలతోనూ, కాంగ్రెస్ రాజకీయాలతోను తొలుత కొంత సంబంధం కలిగివున్నా వారి జీవితకాలం అంతా అంతే ఈనాటివరకు వామపక్ష కమ్యూనిస్టు ఉద్యమాలతోనే గడిచిపోయింది. కష్టాలను, కడగండ్లను కఠినమైన జైలు శిక్షలను అనుభవించిన దేశ భక్తులలో ఒకరు.

ఆయన పదవిలో ఉన్నా లేకపోయినా ఒకేతీరు మనిషి- ప్రజలమనిషి. మనీషలకు మనీషి నొప్పింపక తానొవ్వక, సమస్యలనుండి ప్రక్కకు తప్పుకొనకుండా, అటు పార్టీలోనూ, ప్రజాహిత కార్యక్రమాలలోను, పురపాలక సంఘ అధ్యక్షునిగా పౌర పరిపాలనలోనూ తన ఉనికిని పదిలం చేసుకొని ప్రతిష్ఠను యినుమడింప చేసుకొని పదికాలల పాటు ప్రజలకు సేవచేసి, ఈ నాటికి ఖమ్మం పురపాలక సంఘ చైర్మన్ హోదాలో ప్రజా సేవ చేస్తున్న నిష్కలంక చరిత్రుడు.

1958 నుండి 1961 వరకు మరియు 1987 నుండి 1971 వరకు వున్న మున్సిపల్ కౌన్సిల్‌లో నేను కాంగ్రెస్ పార్టీ సభ్యుల తరఫున పార్టీనాయకునిగా వ్యవహరించాను. ఆ సమయంలో వారి యొక్క, మా యొక్క వైఖరులు వైషమ్యాలతోగాక పరస్పర ప్రేమాదరాలతో ఎంతో హుందాగా యుంటూ కార్యక్రమాలు కొనసాగింప బడుతుండేవి.

శ్రీ చిర్రావూరి 75 సంవత్సరాల ప్రాయాన్ని పండించుకొన శుభ తరుణంలో, వారితో ఉమ్మడి అందువలన ఆయన పౌర పరిపాలనా వ్యవహారాలలో ఆరితేరిన వృద్ధమూర్తిగా ఈ నాటికి నెగ్గుకొని వస్తూన్నారు.

శ్రీ లక్ష్మీనరసయ్య గారిపట్ల పురపాలక సంఘ సిబ్బందికి, సహ సభ్యులకు ఎనలేని గౌరవ-ఆదరాలు యున్నవి. సమస్యను పార్టీపరంగా ఎవరైనా మలచ జూస్తున్నారని భావిస్తే, వెంటనే అవెంతాలోని తమపరిశీలనకి వెళ్ళడం ఆయన బాణీగా యుంటుంది. కాని ఆయన ఎవరిపట్ల ద్వేషభావంతోగాని ఉదాసీనంగా గాని ఉన్నట్లు కనిపించరు. ఇతరులతో అటువంటి భావం కలుగనీయరు.

శ్రీ చిర్రావూరిలో వున్న మరో విశేషం ఏమంటే మిన్ను విరిగి మీదపడినా చలించని ధీర లక్షణం. సమస్యలపై కౌన్సిల్‌లో, సభ్యుల మధ్యన ఉరుములురిమినట్లు తీవ్రమయిన వాదోపవాదములు, రచ్చలు, ఖండనలు వంటివి జరిగేవి. అపుడు అందరిచూపులు, మనస్సులు ఉద్వేగభరితమైయుండేవి. తానైతే చలించకుండా, అత్యంత ప్రశాంతతో వుండి, సభను తిలకించే వ్యక్తి అధ్యక్ష స్థానంలో వున్న ఒక్క చిర్రావూరి మాత్రమే. ఇదాయనతోవి వైశిష్ట్యం. ఎంతో స్థితి ప్రజ్ఞత ఉంటేగాని ఆవిధంగా వుండటం సాధ్యంకాదు.

శ్రీ లక్ష్మీనరసయ్యగారు మితభాషి. సన్నిహితులు సైతం అవసరానికి మించి మాట్లాడరు. తనకు ఇష్టం లేకపోతే పట్టించుకోవడం మానేస్తారు. కాని అదేపనిగా విమర్శలకు ప్రతి విమర్శలకు పూనుకోరు. నిర్మాణాత్మక కార్యకర్తకు ముఖ్యంగా నాయకునికి వుండవలసిన లక్షణం యిది. సమన్వయంతో వ్యవహరించకపోతే శత్రువుని గాని ప్రత్యర్థినిగాని వధించడం యుద్ధరంగములో ఏమోగాని, రాజకీయ రంగములో చాలా కష్టము. ఎందుకంటె రాజకీయరంగంలో శాశ్వతంగా ఎవరికీ ఎవరూ శత్రువులుగా గాని మిత్రులుగా గాని ఉండరనే అభిప్రాయం ఉండనే ఉన్నది కదా!

శ్రీ లక్ష్మీనరసయ్యగారికి సాంప్రదాయ విశ్వాసాలపై విశ్వాసం లేకపోయినా, అలాంటి వారంటే విముఖత చూపరు. వారి భావాలతో విశ్వాసాలతో ప్రజాసేవ సంస్థ అయిన పురపాలక సంఘంలో సహసభ్యునిగా పనిచేయ గలిగినందుకు సంతోషిస్తూ వారికి నా హార్దిక అభినందనలు తెలుపుచున్నాను. వారు సహస్ర మాసాధిక జీవులై సేవా కార్యక్రమములు కొనసాగించు సావకాశము కలుగాలని భగవంతుని ప్రార్థించుచున్నాను.

—o—

## ....కోనా పట్టాభిరామయ్య

నాకు చిర్రావూరిగారితో పరిచయం 1944 నుండి రాజకీయములలో ఆనాడు ఆంధ్ర మహాసభ కార్యక్రమములు అపుడె రాజకీయములలో నేను రావటము అప్పటికే వీరు ఆంధ్రమహాసభ వనుల్లో ప్రముఖుడుగా, జిల్లా నాయకులలో వొకరిగా వుండిరి. 1945 రాజకీయ మార్పులు ఆంధ్ర మహాసభలు రెండుగా చీలుట నేను ఆంధ్ర మహాసభలో పనిచేయుట జరిగినది. 1947 లో నిజాం పరిపాలనపై పోరాటము కలిసి పనిచేసితిమి. తర్వాత తెలంగాణా పోరాటమువారు అజ్ఞాతములో వుండి చాలా కష్ట నష్టములు అనుభవించినారు.

1952 ఖమ్మం పట్టణ పురపాలక సంఘ ఎన్నికలలో వీరు చైర్మన్‌గా ఎన్నిక అవుట నేను సభ్యుడిగా వుంటిని 1972 వరకు మేము పురపాలక సంఘ పనులలో పట్టణాభివృద్ధి కార్యక్రమాలలో కలిసి పనిచేసితిమి. 1972 నుండి 1981 వరకు ప్రభుత్వము పురపాలక సంఘ ఎన్నికలు జరుపలేదు. 1981లో జరిగిన ఎన్నికలలో చైర్మన్‌గా ఎన్నికయినారు. 1987 డైరెక్టు ఎన్నికలలో చైర్మన్‌గా ఎన్నికయినారు. 1952 నుండి మరలా కొద్దిరోజులు మినహా యిప్పటివరకు చైర్మన్‌గావున్నారు. రాజకీయముగా అభిప్రాయములు వేరైనా వీరిలో మేము మంచి అభిప్రాయముతో కలిసి పనిచేసితిమి యిప్పుడు వీరి వయస్సు 75 సంవత్సరములు ఆయినా 60 సంవత్సరముల వయస్సు వలె చురుకుగా ప్రజాసేవ చేయుట వీరి ప్రత్యేకత. జిల్లాలో కమ్యూనిస్టుపార్టీలో ప్రముఖ నాయకునిగా చాలా గౌరవము వున్నది. అనేక మారులు జైలుకు వెళ్ళి కష్టనష్టములను అనుభవించినవారు వీరు మంచి నియమములవల్ల ఆరోగ్యముగా వున్నారు వీరిలో కలిసి పనిచేసిన రోజులు గుర్తు చేసుకొనినచో నాకు చాలా సంతోషముగా వుండును. యిప్పటికీ రాజకీయములలో పేరుగా ఉన్న వ్యక్తిగా వారంటే మాకు గౌరవమున్నది. వీరు ఆరోగ్యముగా వుండి ప్రజాసేవ చేస్తు వుండవలెనని మనస్ఫూర్తిగా కోరుతూ ఉన్నాను.

# జాతీయ వాదిగా శ్రీ చిర్రావూరి

-గెల్లా కేశవరావు

ఎక్స్ మున్సిపల్ ఛైర్మన్, ఖమ్మం.

ఖమ్మం పట్టణ మున్సిపల్ అధ్యక్షులుగా, ప్రధమ పౌరుడుగా చాలాకాలంనుంచి, ఈ పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్న శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య గారిని గత 50 సంవత్సరాలనుంచి నేను ఎరుగుదును వారు నేను మంచి మిత్రులం. ఈనాడు మేమిద్దరం వేరు వేరు పార్టీలలో పనిచేస్తున్న ఒకనాడు జాతీయవాదులంగా ఆంధ్ర మహాసభల కార్యకర్తలుగా ఇద్దరం కలిసి పని చేశాం.

శ్రీ లక్ష్మీనరసయ్యగారు విద్యార్థి దశలో స్వాతంత్ర్య సమరయోధులు, గ్రంథాలయోద్యమ నాయకులు అయిన శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య గారి ప్రోత్సాహంతో మహాత్మాగాంధీ, ఆదర్శాలకు అను గుణంగా రంగంలో దూకి పనిచేశారు. ఆ రోజులలో తాను ఖద్దరు ధరించటం, ఇతరులను ఖద్దరు ధరించ టానికి ప్రోత్సాహం చేస్తూ ఉండటం వారి కార్యక్రమం. విద్యార్థులలో గాంధీయభావాలను, ఆదర్శాలను ప్రేరే పిస్తూ ఆనాడు గాంధీజీ నడిపిన మహోద్యమాలలో వారిని పాల్గొనేటట్లు చేసిన క్రియాశీలకార్యవాదిఆయన.

నిర్వాణమై ఉన్న నైజాం పాలనలోని ప్రజలను మేలుకొలపటానికి గ్రంథాలయోద్యమాన్ని చేపట్టి మారు మూల గ్రామాలలో తిరుగుతూ ఆ రంగంలో గణనీయ మైన కృషిచేశారు. ఆ పిమ్మట ఆయన తెలంగాణాలో జరి గినఆంధ్రమహా సభలలో కార్యకర్తగా ప్రవేశించి, అనేక మహాసభలు దిగ్విజయం కావటానికి అవిరామ కృషిచేసిన ముఖ్య కార్యకర్తలలో ఒకరు కాగలిగారు.

వెట్టిచాకిరి విధానాన్ని నిరసిస్తూ, పెట్టుబడిదారి పద్ధతిని గర్హిస్తూ, నిరంకుశ విధానాన్ని ద్వేషిస్తూ, నైజాం నిరంకుశ పరిపాలనకు కూకటివ్రేళ్ళతో పెకలించి వేయటానికి తెలంగాణా ప్రాంతం అంతా తిరిగి ఆంధ్ర మహాసభల కార్యకర్తగా గట్టి కృషిచేసిన ఘట్టాలెన్నో నాకు తెలుసు. ఆయన ఏ కార్యక్రమాన్ని చేపట్టినా చిత్త శుద్ధితో నీతికి నిజాయితీకి కట్టుబడి పనిచేసే వ్యక్తిఅని నిస్వార్థపరుడని అందరూ ఆయన్ని గౌరవిస్తారు. ఆద రిస్తారు. అది ఆయనలో ఉన్న ప్రత్యేక గుణం పెద్దలతో పెద్దగా ఉంటూనే, సామాన్య కార్యకర్తల వలె పాటు పడి పనిచేయటం ఆయనలో ఉన్న విశేష గుణం విశిష్ట గుణం నేను ఇంతవాణ్ని అంతవాణ్ని అనే గర్వందర్పం వారిలో ఎంతమాత్రం కనిపించదు. అది ఆయనలో ఉన్న ప్రత్యేకత.

శ్రీ చిర్రావూరి గాంధేయవాదిగా ఉన్నా మొదటి నుంచి వామపక్ష రాజకీయాలవైపు మనస్సు పరుగులు తీస్తూ ఉండేది. కనుకనే ఆనాటి కాంగ్రెసు రాజకీయా లలో తీవ్రవాది అయిన శ్రీ సుభాస్ చంద్రబోసు పక్షం వహించి పనిచేశారు. ఆ పిమ్మట భువనగిరిలో శ్రీ రావి నారాయణరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన 13వ ఆంధ్ర మహాసభలో (అతివాదులు లేక కమ్యూనిస్టులు) పాల్గొని ఆయన తన విధానాలను కార్యక్రమాలను పూర్తిగా మార్చుకొని కమ్యూనిస్టు పార్టీకి తన సర్వస్వాన్ని అంకితం చేశారు. ఆ పార్టీ నిర్మాణంలో ప్రముఖపాత్ర వహించారు. ఆ పిమ్మట ఆయన తెలంగాణాలో జరిగిన

సాయుధ రైతు పోరాటంలో అగ్రగామియై నిలిచి అజ్ఞాత వాసంలో పలు కష్టాలను అనుభవించినా అంచంచల మైన ఆత్మవిశ్వాసంతో మొక్కవోని మనోధైర్యంతో నైజాం నిరంకుశ ప్రభుత్వాన్ని గడగడలాడించిన వీరుడు ఆయన మార్క్సిస్టు సిద్ధాంతాలను, కార్యకలాపాలను హృదయ పూర్వకంగా సమ్మెకార్మిక కర్షకుల ప్రగతికి అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతూ ఉన్న ధీశాలి ఆయన.

ఖమ్మం మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత నేను చిర్రావూరి కలిసి ఖమ్మం మున్సిపాలిటీలో సుమారు 20 సంవత్సరములు కలిసి మెలిసి పనిచేశాము మేమువెన్నడూ ముష్టిణ పడలేదు. స్పెషలు ఆఫీసరు పరిపాలనలో ఉన్న కాలం కాక, మిగిలిన కాలంలో దాదాపు 25 సంవత్సరాలు శ్రీ లక్ష్మీనరసయ్యగారు అధ్యక్షులుగా ఉన్న కాలంలోనే నేను మున్సిపల్ కౌన్సిలరుగా ఉండటం జరిగింది. కాంగ్రెస్ పక్షాన నేను కమ్యూనిస్టు పార్టీ పక్షాన ఆయన ఉండేవారు. అయితే ఆయన తన అధికార హోదాతో ఎవరితోను వివాద పడేవారు కారు. ఎదుటివారి అభిప్రాయాలను శ్రద్ధగా విని ఆ అభిప్రాయాలు సలహాలు మంచివైతే తన పార్టీ కార్యకర్తలకు నచ్చచెప్పి ఆ మంచి పనులను చేపట్టటానికి సంసిద్ధులవటం వారిలోని ప్రత్యేకత, వారు ఎవరిని ద్వేషించటం నేను ఎన్నడూ చూడలేదు. పరుషవాక్యాలు వారినోటివెంట ఎన్నడూ వినలేదు. కనుకనే ఆయనఇంతకాలం ఖమ్మం మున్సిపల్ అధ్యక్షులుగా మన కలుగుతున్నారు. అన్ని పార్టీల అధిక సంఖ్యాకుల ఆదరాభిమానాలను, గౌరవ మర్యాదలను చూరగొన గలుగుతున్నారు. ఎన్నో విశిష్ట లక్షణాలు, ప్రత్యేక గుణాలు ఆయనలో ఉండబట్టే ఇంతటి సుదీర్ఘకాలం వారు అధ్యక్షులుగా వ్యవహరించకలుగుతూ ఉన్నారు. ఇంతకంటే ఆయన మంచితనానికి వేరే నిదర్శనం చూపనవసరంలేదు.

ఇకపోతే నేడు ప్రతివ్యక్తి పదవుల వెంట పరుగులు తీస్తూ తమ స్వంతఆస్తులను గోరంతలను కొండంతలు చేసుకుంటూ వుంటే శ్రీ లక్ష్మీనరసయ్య గారు తద్భిన్నంగా వ్యవహరిస్తూ సర్వేజనాః సుఖినో భవంతు అన్న పెద్దల మాటలను గౌరవిస్తూ సమసమాజ నిర్మాణంకోసం కృషిచేస్తూ రైతుకూలీల అభ్యున్నతికిపాటు పడుతూఉన్న నిస్వార్థ ప్రజాసేవకుడు తమ జీవిత సర్వస్వాన్ని ప్రజలకు అంకితంచేసి మానవసేవే మాధవ సేవ అని భావించిన స్వార్థరహిత రాజకీయవాది కనుకనే ఆయన మార్క్సిస్టు పార్టీలో అందరి ఆదరాభిమానాలను చూరగొన కలుగుతున్నారు.

శ్రీ లక్ష్మీనరసయ్యగారు ఏభై సంవత్సరాల రాజకీయ చరిత్రలోను, 25 సంవత్సరాలు మున్సిపల్ అధ్యక్ష పదవిలోను, ఎవరిచేత వేలుఎత్తి చూపించుకోకుండా, తమ 75వ జన్మదిన వేడుకలను వైభోవపేతంగా జరుపుకుంటున్నారంటే మిత్రులమైన మా అందరికి ఎంతో ఆనందంగా ఉంది. ఆయన నిస్వార్థ ప్రజాసేవ నేటి యువతరానికి ఎంతో ఆదర్శవంతమైంది. ఇదే విధంగా శ్రీ చిర్రావూరి వారు తమ మార్గంలో దేశసేవచేస్తూ అశేష ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటూ శతాయుష్మంతులై జీవించాలని ఆ పరమేశ్వరుణ్ణి వేడుకుంటున్నాను.

పార్టీలు వేరైన అత్యంత స్నేహ పూర్వకముగా స్నేహితులుగా కలిసిమెలిసి ఉన్నాము.

....o....

# "భాస్కర మాల"

రచన :


పాలాది నారాయణ

"పద్మశాలి" రిటైర్డు టీచర్, ఖమ్మం.


1. తే: శ్రీయుతంబైన మున్సిపల్ ఛైర్మనార్యమను
దవో చిర్రావూరి లక్ష్మీనరసయ్య మీదు జన్మ
దినోత్సవ మింపుదనర, ఆయురారోగ్యసౌభాగ్య
సంపదనకు.

2. క: అయ్యంకిరమణం యాఖ్యల నెయ్యంబమితంబు
జేసి, నిర్మలమతివై, కయ్యంబులబోనాడుచు
చయ్యనఖాద్రపచార సాధకుడైతో,

3. గీ: బ్రాహ్మణాచారపరతకు స్వస్తిబల్కి, ఆంధ్ర
సభలకై చందాలనడిగి తిరిగి త్రిపురకాంగ్రెస్
సంఘాల తెలుపుగాంచి, నాగపూరు సాహిత్యమ్ము
నంతనెటిగి మార్క్సిసిద్ధాంత మెంతయో మాకు
నేర్పుకామరేద, చిర్రావూరి ఘనచరిత్ర.

4. మ: అమరెన్ సంఘ మహమ్మలెన్నగ, సమైక్యంబౌచు
మేముండ, లోకముక్తి రించగ, తారతమ్యములు
వితంబూడె మాలోన, లోపములన్ మచ్చుకునుండ
వెంక, పరితాపంబేమీ నేర్పుసన్, విమలా
నంమదవేపు, నెంతయు, భళా, పేమేలమే
మెంచగా,

5. తే: మంపరయ్య కమ్యూనిజాంసూక్తులంది, రామ
నాధము, మగూము, రావి, మంచికంటి, బద్దము,
వారితో ఘనతమెలయ, మైత్రి నెఱపితివయ్య
పవిత్ర చరిత.

6. చ: విడువకపోరు సల్పితివి బీదల బాధకు గాన్న
మెంటుకో, గడుసరి బావిసత్యమను కొలు విహా
వము దూపు మావనై, గుడుసమ, కూడు, నీడ
కును, గూడును, లేకనేయున్నవానలన్, ఖడువడి
కానలంబ్ గలిసి, గావగలేధగె, మమ్మలన్ ప్రభో,

7. శా: కారాగార నివాసులైన విములన్ ఖమ్మం నిటే
మున్సిపాలిటీ రావించెగ చేరుమన్‌షి కు నన్నే
మీరలై కోదపా, రారా జోలెను చైర్మనై తిరిగ
చిర్రావూరి వంశాగ్రణీ, రానమ్మంచును చీల్చి
నంతటనె ధర్మైక్యాను సారంబగాన్,

8. క: శ్రీకర ఖమ్మం పట్టణ, ప్రకటితముగు మున్సి
పాల్టి ప్రతిభల చేర్పన్, అకళంక లక్ష్మీనర
సయ్య సకలైశ్వర్యములతోడ సౌఖ్యము
లొందుమన్,

9. తే: ఘనుడవో చిర్రావూరి లక్ష్మీనరసయ్య పట్టణ
మ్ములో మీరలు ప్రముఖెన, ఛైరుమనుగ, మున్సి
పలుకు శ్రేష్ఠులౌచు, యెన్నికై తిరి రాష్ట్రిమ్ము
కింపుదనర,

10. ఉ: మెచ్చినకార్యశూరతను మించిన వారిక్కనుగావ
నాతో, హెచ్చుగన్యాయ మారుమపహించిన
శీలప్రతాపత్యాగివో, సచ్చరితాత్మనిశ్చల ప్రసన్న
ప్రకాసిత లక్ష్మీనరసయ్యా, వచ్చితివాక చేరు
మనువై, కొరతుండునె మున్సిపాలిటికిన్.

11. ఉ: కంటిమి మీమశక్తి ఘనకార్యచెరంధర మున్సి
పాల్టిలో వింటిమి మీవిరాజిత వివేకవిలక్షణ
న్యాయరీతిచే, కంటెను వేవేయుంమరచె ఖాతుర
జేసటుటీదవారితో, మెంటనే సంప్రదింతురట
ప్రేమిడి ఛేర్మను శ్లాఘ నీయుడా,

12. ఉ: వాసనపూలమాలనరు ప్రావగుఖ్యాతివి గోరి
కూర్చినే వ్రాసితిబీజమాల, యిది, "భాస్కరతేజ
మొసంగుచుండనే, పేసితి మీగళమ్మకడుపేదతో,
కీర్తినివాద, దక్షము, లాస్యగ, నాంద, నాంద"
యనిబర్పిడి భాసిల "లక్ష్మీనరసయ్యా,"

# " అభినందనలు "

బ్రహ్మశ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారికి 75 సం॥రాలు నిండిన సందర్భంగా వృద్ధకించిజ్ఞుడనైన పర్చా శ్రీనివాసరావు అందజేయు శుభాకాంక్షలు మరియు ఆశీస్సులు.

శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారిని నేను 45 సంవత్సరముల నుండి బాగా ఎరుగుదును. ఆయన అప్పటికే కమ్యూనిస్టు పార్టీలో అగ్రశ్రేణికి చెంది ఖమ్మం డివిజనులో ప్రముఖ నాయకుడిగా వెలుగొందుచుండెను. 1944 సంవత్సరములో మడికొండ (ఓరుగల్లు) మహాసభలో నన్ను ఓరుగల్లు ఉమ్మడి జిల్లా జాతీయాంధ్ర మహాసభ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకొనబడినప్పటి నుండి వారితో రాజకీయంగా, సిద్ధాంతరీత్యా విభేదములున్నను ఎన్నోపనులు కలిసి చేశాము. ఆయన కమ్యూనిస్టుపార్టీకి పట్టుగొమ్మ, నీతినిజాయితీపరుడు. 40 సంవత్సరములపై నుండి ఆ పార్టీకి ఆయనచేసిన సేవలు అమోఘములు. అవి ఈ జిల్లావరకే పరిమితములుకావు. రాష్ట్రస్థాయిలోను, కేంద్రస్థాయిలోను ప్రముఖవ్యక్తిగా పరిగణింపబడుచున్నారు. వ్యక్తిగత విరోధము లెవరితోనూ పెట్టుకొనరు. పార్టీలో నిష్కళంకుడు. ఖమ్మం మున్సిపాలిటీ అధ్యక్షుడుగా ఆయన తప్ప మరొకరు రాలేని ప్రావీణ్యత ఆయనలో కరడుకట్టుకొని పోయినది. కమ్యూనిస్టు పార్టీ వారికేకాక ఖమ్మంపట్టణ వాసులందరికి ఆయన అజాతశత్రువని పేరొంది ఆ పార్టీ ఈపార్టీ అనుభేదభావములేకుండా పురపాలనా సౌకర్యములు అందచేసి పొగడ్తలందుటలో తనకు తానే సాటి. ఆయన ఎలక్షను ద్వారా గెలుపొంది అధ్యక్షులుగా, నేను ప్రభుత్వ సభ్యుడుగా పది సంవత్సరముల కాలము రెండుసార్లు వారితో కలిసి కౌన్సిలరుగా పనిచేసే సన్నిహితం లభించినది. సమన్వయ పద్ధతిలో పట్టణ వాసులకు వీలయినంత సౌకర్య సౌలభ్యములను సమకూర్చుటయందే ఆయన ఆకాంక్ష. పరిపాలనా దక్షత, క్రమశిక్షణా, పారిశుద్ధ్య పర్యవేక్షణలో పెట్టినదిపేరు. కాంగ్రెస్ ప్రభుత్వ కాలములో కూడా తన కార్యకలాపములను యధావిధిగా ఎవరికి లొంగకుండా నిరభ్యంతరముగా నిర్వహించిన ప్రజ్ఞాశాలి. వృద్ధాప్య దశలో కనుదృష్టి మందగించినను మేధా సంపత్తిలోను, వ్యవహార దక్షతలోను లోపంలేదు. పార్టీపటిష్టత విషయంలో ఖమ్మం జిల్లాకేకాక పరిసర జిల్లాలలో కూడా ఆయన సింహస్వప్నంగా చెప్పుకొనబడుచున్నాడు.

ఆయన ఇల్లాలు పరమసాధ్వి. పతిభక్తి సదాచార సంపత్తిలో పెట్టినదిపేరు. అగ్రహారం పోయినను. ఆస్తిపాస్తులకు ఏలోటులేదు. సంపన్న గృహస్థుడు. కుమారులు, కుమార్తెలు విద్యావంతులు. ఎవరికివారే ఆర్జితపరులు. అనేక విద్యాసంస్థలలోను, పౌరహక్కుల సంఘములోను, ప్రజాసంక్షేమ కార్యకలాపాలలోను ఆయనకు ప్రాముఖ్యత కలదు. అతిప్రాచీనము, చారిత్రాత్మకమైన ఆంధ్రబాలికోన్నత పాఠశాలలో ఆయన శాశ్వత సభ్యుడు, ఉపాధ్యక్షుడు. నేనుశాశ్వత సభ్యుడను, అధ్యక్షుడను. 40 సంవత్సరములనుండి ఈ సంస్థ నిర్వహణలో ఆయన తోడ్పాటు ఎంతో ఉంది. ఈ సంస్థ స్థిరావాసము ఏర్పడుటలో ఆయన ప్రముఖ భాగస్వామి.

అన్ని రంగములలో ఆయన సాటిలేని వ్యక్తిగా గణింపబడిన వాడని చెప్పుటలో అతిశయోక్తిలేదు. భగవాడునాయనకాయురారోగ్యముల నిచ్చి శతాయుష్మంతుని చేయుగాక.

ఇట్లు,

**పర్చా శ్రీనివాసరావు**

ఆంధ్ర బాలికోన్నత పాఠశాల మరియు

ఆంధ్ర బాలికా కళాశాల అధ్యక్షులు.

ఖమ్మం,

9-11-1987.

# " ఆదర్శ కమ్యూనిస్టు "

కామ్రేడ్ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు సహృదయతను సంతరించుకున్న కమ్యూనిస్టుగా నాకు సుపరిచితులు. ప్రతి వ్యక్తికి జీవితంలో వృత్తి రీత్యా రిటైరుమెంటు వుంటుంది. విప్లవమే వృత్తిగా ఎంచుకొని రిటైరుమెంటు అనే ప్రశ్నే వుత్పన్నంకాకుండా, ఆరోగ్యాన్నికూడా లెక్కచేయకుండా అకుంఠిత దీక్షతో అహర్నిశలు కష్టజీవులకోసం కృషిచేస్తున్న కామ్రేడ్ ఆయన. జాతీయోద్యమంతో ఆయన జీవితం ప్రారంభించబడి ఆంధ్ర మహాసభద్వారా కమ్యూనిస్టుగా వెలుగులోకివచ్చి కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టు వుద్యమ నిర్మాతల్లో ఒకరిగా ఆయన చేసిన సేవలు—త్యాగాలు నాటి-నేటి తరాల వారికి కూడా చిరస్మరణీయమైనవి.

జీవితం సంపాదించిన అనుభవాన్ని నిధివలె - పెన్నిధివలె సంరక్షించుకొంటూ, తిరిగి ఆ అనుభవాలను కార్యకర్తలకు, ప్రజా వుద్యమాలకు వినియోగించడంలో ఆయన వేర్పు—ఓర్పు ఎక్కువగా అలవర్చుకొన్నారు. నిత్యం ప్రజలతో పెనవేసుకొన్న జీవితం ఆయనది కామ్రేడ్ లక్ష్మీనరసయ్యగారు నిగర్వి - నిరాడంబరుడు - మితభాషి. ఒక్కమాటలో "ఆదర్శ కమ్యూనిస్టు"గా మా అందరికీ గౌరవపాత్రుడు. ఆయన 75వ జన్మదిన సందర్భంగా ఆయనకివే నా విప్లవాభివందనాలు.

ఇట్లు,
**అట్లూరు శ్రీమన్నారాయణ,**
భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ
సెక్రటేరియట్ సభ్యులు,
రాష్ట్ర రైతు సంఘం - ఉపాధ్యక్షులు.

విజయవాడ,
22-11-1987.

....o....

# "గురుదేవదత్త"

చిర్రావూరి లక్ష్మీనర్సయ్య గారి, 75వ జన్మదినోత్సవ సందర్భమున, వారికి నా హృదయ పూర్వక అభినందనను అందజేయుటనే గాక, వారి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబింపజేసే సంచిక ప్రకటించుటకు, పలువురు పెద్దలు నిర్ణయించి, ఈ బాధ్యతకు రూపకల్పన జేయుటకు శ్రీ పుల్లభట్ల వెంకటేశ్వర్ల గార్ని, సంచికసంపాదకుని నిర్ణయించుట ముదవహం.

చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు, నా కంటె చాలా పెద్దవారు నా బాల్యము వారికి తెలుసు. కాని వారి బాల్యము నాకు తెలియదు. ఆనాటి, నిజాంనవాబు పాలనలోని హైద్రాబాద్ రాష్ట్రి పరిధిలోవల, వరంగల్ జిల్లా, ఖమ్మం తాలూకాలోని, సంపన్న భూస్వామ్యవ్యవస్థకు అలవాలమైన, కుటుంబాలలో, ఒక ముఖ్యమైన కుటుంబంలో చిర్రావూరి లక్ష్మీనర్సయ్యగారు జన్మించినారు. వారి సమకాలికులైన సర్వదేవభట్ల రామనాధంగారు, పెరిపెల్లి, వెంకటరమణయ్యగార్లు మరియు, మంచికంటి రాంకిషన్ రావు గారు వీరంతా ఒక దృక్పధంతోనే వ్యవహరింవారు. నేను పసిప్రాయంలోనివాడిని కాబట్టి వారు తలపెట్టి నిర్వహించిన కొన్ని, చిన్న చిన్న కార్యక్రమాలలో పాల్గొంటు వుండేవాడ్ని, తరుచు రామనాధంగారు పెరిపెల్లి వెంకటరమణయ్యగార్లు, మరియు లక్ష్మీనరసయ్యగార్లు, గ్రంథాలయోద్యమాలు, మరియు రైతూ దైనిందిన సమస్యలలో, పాల్గొంటువుండేవారు. మాది చిన్నతనం కాబట్టి, అప్పుడప్పుడు, వారు చేసే కార్యక్రమాలలో ఆసక్తి చూపిస్తూ వుండేవాడ్ని.

ఖమ్మం హైస్కూలు నా బాల్యంలో రామాలయం ప్రక్కన గ్రాంథాల మాన్ని ఆనుకొనివున్నది. గ్రంథాలయోద్యమంలో ముఖ్య పాత్ర వహించిన పలువురు ముఖ్యల్లో చిర్రావూరి లక్ష్మీనర్సయ్యగారు ఒకరు, రామాలయానికి ఆనుకొనివున్న గ్రంథాలయానికి, విద్యార్థి సంఘనిలయం, అని ఆగ్రంథాలయం పేరు చివరన, పెట్టటానికి పెద్ద యెత్తున జరిగిన విద్యార్థుల కృషిలో పాల్గొన్న వారిలో వీరువొకరు. మరియు ఖమ్మంలో నేను విద్యార్థిగా వుండగా, బండిపట్టాలకోసం ఒక పెద్ద ఉద్యమం జరిగి, ఆ రోజు నిజాం ప్రభుత్వ పోలీసులు, పలువురిని నిర్బంధించటానికి పెద్దకార్యక్రమం జరిపారు. అప్పటిరైతు ఉద్యమంలో వీరుప్రముఖపాత్ర వహింవారు. 1942లో జరిగిన జాతీయోద్యమ సందర్భంలో హైద్రాబాదు రాష్ట్రంలో కూడా, ఆ వుద్యమంప్రవాహంతో, ఆంధ్ర మహ సభలో చీలికలు వచ్చి జాతీయ ఆంధ్రమహాసభ పేరుగా యేర్పడ్డప్పుడు, లక్ష్మీనరసయ్యగారు పురోగామి వ్యవస్థా స్వరూపం అనే ఆంధ్రమహాసభలో వున్నారు. చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారుతో 11వ ఆంధ్రమహాసభ ఖమ్మంలో జరిగిన సమయంలో, స్వామి అమానంద తీర్థ మహాసభవేదికను అలంకరించి, నైజాంకు వ్యతిరేకంగా పోరాటాన్ని సాగించటానికి, భేధాభిప్రాయాలకు అవకాశముండకూడదని హెచ్చరించినప్పటి సమయంలో, ఆంధ్ర మహాసభలో చీలికలు యేర్పడినవి.

ఆ సమయంలో విద్యార్థిగా వున్న నేను హైద్రాబాద్‌లో వుండేవాడ్ని. అప్పటి నుండి 1952 సాధారణ యెన్నికలవరకు లక్ష్మీనర్సయ్యగారితో నాకు సంబంధాలు తెగిపోయినవి. వారు అండర్‌గ్రౌండ్‌లోవుండి తెలంగాణా రైతు సాయుధ పోరాటాన్ని సాగిస్తూ, ఆనాటి ప్రభుత్వంతో నారిల్లా యుద్ధంలో వుండి, వారు నమ్మిన సిద్ధాంతానికి ప్రాణాలను సహితం వొడ్డిపోరాడినవారు. గాంధీ,

జోషి, ప్రభుత్వం ప్రచార సంచలనం తరువాత, కమ్యూనిస్టు పార్టి రణదివే, ఆ సంఘంలోకి వొచ్చిన తరువాత, తెలంగాణారైతు సాయుధ పోరాటానికి, 1946లో నాంది జరిగింది. కమ్యూనిస్టుపార్టి మీద నిషేధాజ్ఞలు పెట్టారు. 1946 నుండి కొనసాగింది. ఆగస్టు 1947 మొదటి వారం నుండి రామానందతీర్థ నాయకత్వాన, హైద్రాబాద్ స్టేట్ కాంగ్రెస్ నైజాంకు వ్యతిరేకంగా పోరాటం ఉద్యమం చేసింది. ఆ సమయంలో చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు, శ్రీమనాధంగారు, అండర్ గ్రౌండ్‌లో, మిలిటరీ, తుపాకులగుళ్లలో పోరాటాన్ని సాగించారు. 13-9-1948 భారతప్రభుత్వ పోలీసు చర్య తరువాత, హైద్రాబాద్ రాష్ట్రంలో, జె.యన్. చౌదరి పాలనలో, మరియు, సివిల్ పరిపాలన మొదలైన ప్రభుత్వ సమయంలో కూడా చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు తెలంగాణా రైతు ఉద్యమాన్ని సాగిస్తూనే వున్నారు. 1952 సంవత్సరంలో మొత్తం భారత దేశంలో సాధారణ ఎన్నికల సౌరంభం ప్రారంభమైనది. అప్పటి, దేశరాజకీయ పరిస్థితులను బట్టి, తెలంగాణా సాయుధ పోరాటాన్ని, విరమించి, వీల్లు యుద్ధంలోకి, కమ్యూనిస్టుపార్టి విన టానికి నిర్ణయించి, నంమన బూర్గుల రాంకిషన్‌రావుగారు కమ్యూనిస్టు పార్టి మీద ఆంక్షలు యెత్తివేసి ఎన్నికలు నడుపుటకు, భారత ప్రభుత్వాన్ని ఒప్పించటంతో, కమ్యూనిస్టుపార్టి మీద నిషేధాజ్ఞలను యెత్తివేసిన వెంటనే కమ్యూనిస్టుపార్టి ముఖ్యవర్గంగా, పీపుల్స్ డెమోక్రాటిక్ ఫ్రంట్, ఆనాడు స్వామిజితో భేదాభిప్రాయలతో, స్టేట్ కాంగ్రెస్ నుండి బైటికి వొచ్చిన, గోవిందాస్‌ష్రాప్ గారి అధ్యక్షతతో యేర్పడి, 1952 ఫిబ్రవరిలో ఆనాటి హైద్రాబాద్ స్టేట్ అసెంబ్లీకిజరిగిన సాధారణ యెన్నికల్లో పాల్గొన్నది. అప్పుడు, ఆనాటి ఖమ్మం తాలూకా రాజకీయాల్లో పి.డి. యఫ్‌లో చాలా ప్రముఖ పాత్రవహించారు. ఆనాటి రాష్ట్ర ఎన్నికలలో వరంగల్, నల్లగొండ, కరీంనగర్ జిల్లాలలో, అత్యధిక స్థానాలు పి.డి. యఫ్‌స చేతిక్కి రాష్ట్ర రాజకీయస్థితి మారింది.

1952 సాధారణ యెన్నికల తరువాత, ఖమ్మం పట్టణ పురపాలక సంఘానికి యెన్నికలు జరిగినవి ఆ ఎన్నిక సందర్భంలో, నాకు, లక్ష్మీనర్సయ్యగార్కి సన్నిహిత సంబంధం కలిగింది. ఆ యెన్నికలలో చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు, కమ్యూనిస్టుపార్టి అభ్యర్థిగా, మరి నేను, అప్పుడు స్థానిక యెన్నికలకొరకు యేర్పడిన, సి. డి. యఫ్. అంమలో సోషలిస్టుపార్టి ఒక పక్షంగా వున్నది. నేను సోషలిస్టుపార్టి అభ్యర్థిగా సి. డి. యఫ్ నిర్ణయించటంతో నేను, ఖమ్మం పురపాలక సంఘంలోని ఒకవార్డుకు పోటీ చేసినాను. ఆ యెన్నికల తదనంతరం, పురపాలక సంఘ అధ్యక్షత కొరకు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు, మరియు ఇతరపార్టీలతో యేర్పడిన పార్టీతో నేను అభ్యర్థిగా నిర్ణయం కావటం వలన కాంగ్రెస్ మరియు ఇతరలు నన్ను బలపరచటంతో, నేను, లక్ష్మీనర్సయ్యగారు ప్రప్రథమముగా, ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన, పురపాలక సంఘ అధ్యక్షపదవికి పోటీ పడినాము. శ్రీ లక్ష్మీనరసయ్యగారు ఒక ఓటు మెజారిటీతో, పురపాలక సంఘ అధ్యక్షపదవికి యెన్నుకోబడ్డారు. సుగ్గయ అక్షయలింగా గుప్తాగారు, కాంగ్రెస్ అభ్యర్థిగా ఉపాధ్యక్షులుగా యెన్నుకోబడ్డారు. ఆనాటి, రాజకీయపరిస్థితులలో గ్రామంలోని పరిస్థితులకు తట్టుకోలేని టూస్వామి, వేగొమ్మరాఘవరెడ్డిగారు, ప్రభుత్వ నామినేటెడ్ సభ్యులు తటస్థంగా వుండటం వలన నేను అపజయాన్ని పొందటంతో చిర్రావూరి పురపాలక సంఘానికి అధ్యక్షులుగా యెన్నుకోబడ్డారు.

ఆనాటి వరంగల్ జిల్లాలోని, హేమా హేమీలయిన కాంగ్రెస్ నాయకులు కాలిపాక కిషన్‌రావుగారు గెల్లా

కేశవరావుగారు, యెల్లాప్రగడ కృష్ణమూర్తిగారుమరియు వీరవెల్లి నరసింహారావుగారు, ఇతర పురప్రముఖులు, కల్వల రాజారాంరావుగారు, పర్చాశ్రీనివాసరావుగారు, మరియు చేగొమ్మ రాఘవరెడ్డిగారు, మరియు చాలా ప్రముఖ రాజకీయవేత్త డాక్టరు ఉపేందర్‌రావుగారు, ఆనాటి పురపాలక సంఘ సభ్యులు హేమాహేమీలతో, ప్రతినిత్యం జరిగే రాజకీయపోరాటానికి చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు అధ్యక్షులుగా వుండటం. సమంజసమని గ్రహించాను.

వీరు పురపాలక సంఘ అధ్యక్ష పదవికి 1952 ఎన్నికైన దగ్గరనుండి ఇప్పటివరకు మధ్య యే స్వల్ప కాలమో తప్ప, పురపాలక సంఘం యొక్క అన్ని రకముల అనగా పట్టణ మున్సిపాల్టి వ్యవస్థనుండి నగర పాలన వ్యవస్థవరకు వీరి కృషి చిరస్మరణీయము. ఖమ్మంతాలూకా కేంద్రంనుండి జిల్లాకేంద్రముగా మారటంలోని అన్ని రకముల, సమాజిక రాజకీయ. పరిణామములలో విజ్ఞత, చతురత మరియు దక్షతతో వ్యవహరించి హైద్రాబాద్ రాష్ట్ర పరిపాలన యంత్రాంగం నుండి ఆంధ్రప్రదేశ్ యేర్పడి, సంచలనాత్మకమైన సాంఘిక, రాజకీయ వత్తిడిని యెదుర్కొని తనదై ఒక ప్రత్యేక స్థానం యేర్పరచుకోవటం యెంత కష్టసాధ్యమో చెప్పనక్కరలేదు. ఆంధ్రప్రదేశ్ యేర్పడి ఖమ్మంపట్టణం జిల్లా కేంద్రం కావటంతో వొచ్చిన సాంఘిక రాజకీయ పరిణామాన్ని వూహించటం చాలా కష్టం. చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు రాజకీయ చతురత అమోఘమని చెప్పటం అతిశయోక్తికాదు. నేను 1952 నుండి 1961 దాకా వారి అధ్యక్షతలో జరిగిన అన్నిమార్పులను పరిణామాలను చాలా జాగ్రత్తగా చూశాను. ఆ కాలంలో ఖమ్మం పట్టణంలో రెండుసార్లు ఇండ్ల పన్ను రివిజన్ జరిగిన కమిటీలలో నేను పనిచేశాను.. ఆ పరిస్థితులను సమర్థించి వ్యవహరించటం అనుకున్నంత అలకనకాదు. వారు పార్టీకి అతీతంగా వ్యవహరించారో లేక పార్టీనిర్ణయాలను ప్రభావితంచేసి అన్ని రకాల సాంఘిక శక్తులకు సంతృప్తికరంగా వ్యవహరించి, అన్ని రకాల రాజకీయ శక్తులకు న్యాయం చేకూర్చారని చెప్పవచ్చు. ఇప్పటికి వారు యేపార్టీకి చెందిన సామాన్య ప్రజాన్యాయాన్ని పాలించి యెటువంటి ఏకపక్షపార్టీ దృక్పథం అవలంబించక మొత్తం పురజనంలో నిష్పాక్షికంగా వ్యవహరిస్తారనే కీర్తిని గడించారు. వారు కౌన్సిల్‌లో తమకు వ్యతిరేకమైన నిర్ణయాలు వొచ్చిన యే విధంగానయినా తన ఓర్పు కోల్పోక చాలా సమర్థవంతంగా నిర్ణయాలను అమలు పరిచేవారు. వారు వ్యాసాలు, గ్రంథాలు వ్రాయటానికంటే తమ దక్షత చతురతను కార్యరూపంలోపెట్టి ఖమ్మం పట్టణానికి ప్రస్తుతరూపం కల్పించారని చెప్పవచ్చు. వారు కార్యసాధకులు, దీక్షదక్షులు ఖమ్మంపట్టణ అభివృద్ధిక్రమంలో జరిగిన యెన్నో వ్యతిరేకతలను చాకచక్యంగా యెదుర్కొన్నారు. ఖమ్మం పట్టణానికి వారే సమర్థవంతమైన అధ్యక్షులనే అభిప్రాయాన్ని వివిధ రాజకీయ దృక్పథంకల ప్రజల్లో కల్గ చేయగలిగినా వాటంలోనే వారి సమర్థత ద్యోతకమవుతుంది.

ఈ పరిస్థితులలో కూడా కొద్దికాలం క్రిందజరిగిన పురపాలక సంఘ యెన్నికల్లో వారు అధ్యక్షులుగా యెన్నిక కావటం వారి రాజకీయచతురతకు దక్షతకు నిదర్శనం.వారి సతీమణి విషయం చెప్పటంకూడా చాలా అవసరం, ఆమె సదాచార సాంప్రదాయ కుటుంబానికి చెంది, తనభర్తతో క్లిష్టతర రాజకీయ సాంఘిక పరిస్థితులను యెదుర్కొని తనకుటుంబ ఔన్నత్యాన్ని చెడకుండా కాపాడిన ఇల్లాలు. ఆమె చాల ధైర్య సాహసము గల స్త్రీ. నేను వారు దగ్గరి బంధువైన సర్వదేవభట్ల చిననరసింహమూర్తి (తర్వాత పోలీసు అధికారైనారు)

తో 1947 వారి ఇంట్లో, నైజాం పోలీసులకు పట్టుబడకుండా వుండటానికి, తలదాచుకున్నాము. అప్పుడు పోలీసువారు, వారి ఇంటికి వచ్చినపుడు చాలా ధైర్యంతో వారికి సమాధానం చెప్పి పంపిన సాహసంగల, శ్రీ. అప్పుడు లక్ష్మినరసయ్యగారు అండర్ గ్రౌండ్‌లో వున్నారు. ఆఇల్లాలు మాకు రెండురోజులు, వారిఇంట్లో రక్షణ ఇచ్చి తర్వాత మేము, వెళ్ళిపోయినాము. దంపతులు ఇద్దరు సహృదయులు నేను ఇతర పార్టీకి చెందిన వారికైనా నాతో చాలా సహృదయంగా వ్యవహరించి, నేను తీర్చలేక పోయిన సమస్యలను కూడా సహృదయంతో విచారించి పరిష్కరించేవారు. వారిలోని విశిష్టత యేమిటంటే వారు వ్యక్తిగతంగా చాలా సహృదయులు. పార్టీ విభేదాలను సమస్యల పరిష్కారంలో, జోక్యం కానిచ్చేవారు కాదు. వారిని గురించి ఈ చిన్న వ్యాసంలో సంపూర్ణంగా వ్రాయటం కష్టం విస్తరభీతితో దీన్ని, వీరికి అభినందనలు తెలుపుతూ వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు చేకూర్చి, మరింత కాలము ప్రజా సమస్యల పరిష్కారంలో తోడ్పడుదురు గాక అని భగవంతుని ప్రార్థిస్తూ విరమిస్తాను.

ఇట్లు

**మాదిరాజు రామ్‌కిషన్‌రావు**

**24-2-1988.**

....o....

# ....: అభినందనలు :....

కామ్రేడ్ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారి 75వ సంవత్సర జన్మదిన ప్రత్యేక సంచికను వారిమిత్రులు, శ్రేయోభిలాషులు తీసుకొని రావటం ముదావహం:-

కామ్రేడ్ చిర్రావూరి లక్ష్మీనర్సయ్య 1912 సంవత్సరంలో ఖమ్మం (మెట్టు) లో జన్మించారు. విద్యాభ్యాసం మాత్రం ఖమ్మంమెట్టులోనే జరిగింది. 8వ తరగతి మాత్రం విజయవాడలో ఆనాటి ప్రముఖ కాంగ్రెసువాది అయ్యంకి వెంకటరమణయ్య గారింట్లో వుంటూ చదువుకొన్నారు. నాడు శ్రీ అయ్యంకి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తూ రహస్యంగా వున్నరోజులు. శ్రీ అయ్యంకి వారింట్లో వుంటూ వారి పిల్లలతో ఏర్పడిన సహచర్యం మూలంగా కాంగ్రెసుతో సంబంధం ఏర్పడి ఖద్దరు రహస్యంగా అమ్మారు. ఖద్దరు అమ్మకం ఆనాడు తీవ్రమైన నేరంగా పరిగణించేది బ్రిటిష్ ప్రభుత్వం. ఆ సంవత్సరమే (1931) భగత్‌సింగ్‌ను ఉరితీయించింది బ్రిటిష్ ప్రభుత్వం. విద్యార్థులు పాఠశాలలను బహిష్కరించారు. అందులో చిర్రావూరి పాల్గొన్నారు. అందుకు బహుమానం పోలీసుల లాఠీదెబ్బలు. 1932 లో తిరిగి ఖమ్మం వచ్చిన తరువాత శ్రీ చిర్రావూరి విద్యార్థి సంఘం స్థాపించారు. నాటి నైజాం నవాబు ఉస్మాన్ ఆలీఖాన్ స్తోత్ర పాఠాన్ని వ్యతిరేకించినందుకు స్కూలు నుండి బహిష్కరించారు. 1934 లో ఖమ్మంలో ఆంధ్ర మహాసభ జరిగింది. అందులోని సనాతనులను, వారి అభిప్రాయాల్ని శ్రీ చిర్రావూరి వ్యతిరేకించారు. ఫలితంగా కులం నుండి వెలివేశారు. 1935లో స్కూలు ఫైనల్ అనంతరం రెండు సంవత్సరాలు గ్రంథాలయోద్యమం నడిపారు. మహాత్మాగాంధీ నైజాంకు వ్యతిరేకంగా జరిపే సత్యాగ్రహాలకు ప్రోత్సాహం ఇచ్చారు. 1938లో కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా చేరి ఆంధ్ర మహా సభలో ఉద్యమించారు.

కామ్రేడ్ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు గత అర్ధశతాబ్దికి పైగా ఆంధ్ర మహా సభలో ప్రముఖ కార్యకర్తగా, జాతీయవాదిగా, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా, తెలంగాణా రైతు ఉద్యమ నిర్మాతగా, అజ్ఞాత వీరయోధుడుగా బహుకాలంనుండి ఖమ్మం పట్టణ మునిసిపల్ చైర్మన్‌గా చేసిన నిస్వార్థ ప్రజాసేవకుడిగా కొనసాగుతున్న కామ్రేడ్ చిర్రావూరికి విప్లవాభివందనములు. ఆ కామ్రేడ్ పరిపూర్ణ ఆరోగ్యంగా వర్ధిల్లాలని కోరుకుంటున్నాను.

**అయితా రాములు,**
కార్యదర్శి,
నగర కమ్యూనిస్టు కమిటీ (మార్క్సిస్టు)
విజయవాడ.

## యడ్లపాటి శివరామయ్య (శివాజి)

అజిత్ సింగ్‌నగర్, బ్లాకు నంబరు 39,
విజయవాడ - 520 015.

కామ్రేడ్ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు నాకు 1941వ సంవత్సరము నుంచి పరిచయం కావడం నా జీవితంలో అధిపాక మహత్తరమైనదిగా నేను భావిస్తున్నాను. ఎందుకనగా ఆయన ఒక ఉత్తమ లక్ష్యమైన సోషలిస్టు సామాజిక వ్యవస్థ నిర్మాణం కోసం పోరాడటం తన జీవిత ధ్యేయంగా ఎంచుకున్నారు. మరి ఇలాంటి ఉత్తమ త్యాగ జీవులతో పరిచయమవటం, వారితో కలిసి పనిచేయటం, సంబంధాలు పెట్టుకోవడం నా జీవితంలో ఒక చారిత్రక గుర్తింపుగా నేను భావిస్తున్నాను.

నేను 1941వ సంవత్సరంలో విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్ళినాను. హైదరాబాదులో కమ్యూనిస్టు పార్టీకారు బాధ్యులుగా ఆనాడు కామ్రేడ్ జక్రియ్య (మహారాష్ట్ర) వారు వుండేవారు. అక్కడ పార్టీ హాస్టలు వుండేది. అప్పుడు రాజబహదూర్ గౌడ్ సిటీ పార్టీ కార్యక్రమాలు చాలా చురుకుగా నిర్వహించేవారు. అప్పుడే కామ్రేడ్ మఖ్దూం మోహియుద్దీన్‌ను యూనివర్సిటీ ఉద్యోగం నుంచి తీసివేసినారు. మేము వుంటున్న హాస్టలులోకి అప్పుడప్పుడు లక్ష్మీనరసయ్యగారు వచ్చేవారు. అప్పుడు వారు మాకు ఖమ్మం పార్టీ యొక్క నిర్మాణాన్ని గురించి చెప్పేవారు. పార్టీని పేద ప్రజలలోకి తీసుకొని వెళ్ళడంతో వారు చేస్తున్న కృషిని గురించి, వారి యొక్క కార్యక్రమాలను గురించి మాకు చెప్తున్నపుడు మేము ఎంతో ఉత్తేజితుల మయ్యేవారము. కమ్యూనిస్టు ఉద్యమాన్ని కార్మికులలో తీసుకొని రావటానికి, కొత్తగూడెం భద్రాచలం, సత్తుపల్లి వైరా, మధిరా మొదలగు ప్రాంతాలలో ఉద్యమాన్ని వ్యాపించటంలో లక్ష్మీనరసయ్యగారి యొక్క పాత్ర చాల వుందనేది వాస్తవం. ఆంధ్ర ప్రాంతాలనుంచి చాల మంది విప్లవ భావాలు కలిగిన రైతు వర్గం వారు ఖమ్మం ప్రాంతాలలో వెళ్ళి స్థిరపడిన సందర్భంలో లక్ష్మీనరసయ్యగారు వారికి చేదోడువాదోడుగా వుండేవారు. జాగిరిదారుల యొక్క జులుం నుంచి వారికి రక్షకుడుగా వుండేవారు. అప్పుడు ఖమ్మం ఏరియాలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని ప్రజలలోకి తీసుకొని వెళ్ళటంలో కామ్రేడ్ లక్ష్మీనరసయ్యగారితో పాటు కా. జానకిరామయ్య, కా. రామనాథం, కామ్రేడ్ వెంకటపతి ముఖ్యులుగా వుండేవారు.

కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు బొగ్గు గనుల కార్మిక ప్రాంతాలలో ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని నడిపించటంలో ఈయన చాలా చురుకైన పాత్ర నిర్వహించారు. ఆ రోజులలో రైసు మిల్లులో పనిచేసే కార్మికులు, డ్రైవర్లు మొదలగు వారిని సంఘటిత పర్చి ట్రేడ్ యూనియన్ స్థాపించి వారిని నడిపించుటలో ముందుండేవారు.

ఖమ్మం పట్టణంలోని ముఠాకార్మికులలో ట్రేడ్ యూనియన్‌లో చైతన్యాన్ని కల్గించటంలో ఈయన గారి యొక్క కృషి చాలా శ్లాఘించదగినది. పట్టణ పేద మధ్య తరగతి వర్గాలలో లక్ష్మీనరసయ్యగారు తలలోనాలుకగా వుండేవారు.

ఆనాడు కరుడు గట్టి వున్న హ్యైదర్ వ్యవస్థకు చెందిన ఒక సనాతన బ్రాహ్మణ కుటుంబములో పుట్టి, కమ్యూనిస్టు ఉద్యమాలలోకి రావడం ఒక విశేషం. అయితే ఏదో ఒక ప్రత్యేక పరిస్థితిలో నిజాం వ్యతిరేక ఉద్యమంలోకి వచ్చి, మధ్యలోనే విరమించుకున్నవారు చాల మంది వున్నారు. కాని చిర్రావూరి తాను అఖిలాంధ్ర మహాసభ, కమ్యూనిస్టు ఉద్యమాలలో చేరిన తరువాత దాపురించిన అనేక కష్టాలను, వొడుదుడుకులను తట్టుకొని అంకుఠిత దీక్షతో నేటివరకూ తాను విశ్వసించిన ఆశయం కోసం కృషి చేస్తూనే వున్నారు. జైళ్ళు, లాటీ దెబ్బలు ఆయన దీక్షను ఏమాత్రం తొలగించలేక పోయినాయి. తెలంగాణాప్రాంతాల అఖిలాంధ్ర ప్రదేశ్‌లో విలీనం అయిన తరువాత వచ్చిన వేర్పాటు ఆందోళనలను తీవ్రంగా ఎదిరించి అఖిలాంధ్ర సమైక్యతా వాదిగా నిలబడిన దిట్ట అయన. వయస్సు ముదిరినా, ఆరోగ్యం సడలినా, లక్ష్మీనరసయ్యగారు ఒక విప్లవ పార్టీ అయినా కమ్యూనిస్టు పార్టీలో క్రమశిక్షణలో పార్టీ జిల్లా కార్యదర్శిగా తన బాధ్యతలను ఎంతో సమర్థవంతంగానూ, క్రమశిక్షణతోనూ నిర్వహించారు.

ఆ విధంగా ఆయన తన పార్టీ సభ్యుల ప్రేమాభిమానములనేగాక మాబోటి దేశభక్తుల అభిమానాన్ని సహితం ఎంతగానో చూరగొనగలిగారు. ఇదే ఒక దేశ భక్తుడుగా ఒక కమ్యూనిస్టుగా ఆయనలో గల విశిష్టత. కనుకనే ఆయన ఖమ్మం పట్టణ ప్రజల ఆదరభిమానాలను విశేషంగా చూరగొని, ఆ పట్టణానికి మూడుసార్లు మునిసిపల్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు.

అలాంటి ఉత్తమ దేశభక్తితోను, ఎలాంటి వొడుదుడుకులకు లోనుకాకుండా జీవితాంతం కమ్యూనిస్టుగా తన లక్ష్యసాధన కోసం కృషి చేస్తున్న చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారితో నాకు సన్నిహిత సంబంధాలు కలిగి వుండటం ఒక భాగ్యంగా ఎంచుకుంటున్నాను. ఆయన ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో తన జీవిత శేషాన్ని కొనసాగించగలరనే విశ్వసించుతూ ఆయనకు నా విప్లవాభివందనలను అందజేస్తున్నాను.

ఇట్లు,
విప్లవాభివందనంతో
యడ్లపాటి శివరామయ్య [శివాజి]
స్వాతంత్ర్య సమరయోధుడు.

## శ్రీ జి. వి. జి. కృష్ణమూర్తి.

ఖమ్మం.

శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య గారంటేనే ఖమ్మం పట్టణ ప్రజలందరికి సదభిప్రాయము. మంచి పరిపాలనా దక్షతగల వ్యక్తి అని మరియు మంచి వక్త అనే అభిప్రాయము గలదు. వారు పట్టణము యొక్క పారిశుద్ధ్యమునకు అత్యంత ప్రాధాన్య మిచ్చినారు.

ఆఫీసులో అనగా పురపాలక సంఘమునందు చిన్న ఉద్యోగి మొదలు పెద్ద ఉద్యోగి వరకు కల్మషం లేకుండా వారి సమస్యలను ఆసాంతము ఆలకించి సానుకూలమైన నిర్ణయము చేయగల దిట్ట.

నాటి భీష్మాచార్యుల లాగా వయోవృద్ధుడు, రాజకీయ దురంధరుడు, ఖమ్మం పట్టణము నందు వీధి దీపములు కాల్వలు రోడ్ల సౌకర్యములు స్వయముగా పరిశీలించి తగు సూచనలు యిచ్చు వ్యక్తి. వారు దాదాపు గత 1952 నుండి 1987 వరకు వారి సేవలను ఖమ్మం పురప్రజలకు అందించుచున్నారు.

వారు ఈమధ్య కండ్లు ఆపరేషను చేయించుకొని కూడా కట్టు ఊడదీయకముందే ఆఫీసుకు వచ్చి ఉద్యోగుల సాధక బాధకాలు ఆలకించి ఖమ్మం పట్టణమునకు మంచినీరు తెప్పించుటలో ఎనలేని కృషిచేయుటలో ఏకలవ్య దీక్ష మనకు కనిపించగలదు. దేశమంతా నీటి కరువు వచ్చినను ఖమ్మం పట్టణమునందు నీటి కరువు రాకుండా మున్నేరు, మరియు సాగర్ నీళ్ళను సరఫరా చేసి మంచి పేరు ప్రఖ్యాతగాంచిన వ్యక్తి ఖమ్మం పట్టణ పురపాలక సంఘమునకు 76 నుండి జీవుడున్నను కాలిసరకనే ప్రముఖింపు వ్యక్తి.

మున్సిపల్ ఎన్నికలందు ఎన్నిరకాల పార్టీలవారు పోటీ చేసినను ఎవరికి పొరపొచ్చాలు లేకుండా అందర్ని ఒక చోట సమీకరించగల దిట్ట. బయట ఎన్ని కలహము లున్నను అంతఃకలహములు, మనస్పర్ధలున్నను వాటిని మరపించి అందరిని ఒక తాటిపై నడిపించగల దిట్ట.

ఏమైనా సమస్యలుత్పన్నమైనా గాని ఆ సమస్యలకు తగు సూచనలిచ్చి వాటిని సామరస్య పూర్వకముగా పరిష్కరించుటతో నాయౌగంధరాయణుని మరపించును. అన్ని రసములలో హాస్యరసము చాలా గొప్పది. అట్టి హాస్యము చేయుటలో వారికివారే సాటి హాస్యరసము కురిపించి నవ్వుటలో నవ్వించుటలో నాటి తెనాలి రామలింగని మరపించును.

పురపాలక సంఘము నందు రిటైరైన ఉద్యోగుల సాధనములలో వారివారి కుమారుల,కుమార్తెలకు ఉద్యోగ నియామకమునకు తగు సభ్యులను ఎన్నిక చేయించి కమిటీల నేర్పాటు గావించి న్యాయము చేకూర్చగల దిట్ట.

తర్వాత పరిశుభ్రతకు 12 మంది సభ్యులుగల కమిటీ, అటులనే ప్యానల్ కమిటీనందు 7 గురు సభ్యులు మరియు వీధి దీపముల పరిశీలనకు గాను ఒక కమిటీ, రోడ్లు వేయించుటలో గల సాధక బాధలను ఆలకించుటకు గాను 7 సభ్యులు గల ఒక కమిటీని ఏర్పరచి

ఖమ్మం పట్టణమును అత్యంత సుందర నందనోద్యాన వనముగా మార్చుటకు తగిన కృషి చేయుచున్న వ్యక్తి.

ఖమ్మం పట్టణమునందు సాయం సమయమునందు వ్యాహ్యాళికి వెళ్ళుటకు గాను సెంటర్లలో పార్కులు నిర్మింపచేయు ఘనత వీరికే దక్కుతుంది. మరియు ప్రభుత్వము వారితో లేఖల ద్వారా కొన్ని నేరుగా కొన్ని బైపాస్ రోడ్లు వేయించి పురప్రజల సాదరగౌరవాభిమానములు చూరగొనుచున్న ప్రజా బంధువు.

ఖమ్మం పట్టణ పురపాలక సంఘమునందు పని చేయు పారిశుద్ధ్యపు పని వారికి ఆ పనిని విముక్తిలభింప చేయుటకు వారికి వారే ఉపాధి కల్పన కల్పించుటలో ప్రభుత్వము వారి సహాయమును పారిశుధ్యపు పనివారికి సహాయము కల్పించుటలో నాటి దానకర్ణుని మరపింప చేయును. నిరుద్యోగులైన కొందరికి ఉపాధి ఆఫీసు నందు కల్పింపచేసి అన్నము నొసంగిన వారిలో నాటి శిబిచక్రవర్తి లాంటివారు.

ఎవరు ఎన్ని విమర్శించినను అట్టి విమర్శనలను సద్విమర్శలుగా భావించుటలో సూర్యునితో సమానులు చందమామ వంటి చల్లదనము వారి ముఖవర్చస్సునందు మనకు కన్పించ గలదు. ఎప్పుడు చిరుదరహాసముతో అందర్ని మాటలతో సలహాలతో బృహస్పతిని మరపింప గల నాటినేటి ప్రజలమనిషి.

ఎంత ప్రబల శత్రువైనను వీరిని చూడగానే నగుమోముతో పలకరింప చేసుకొను అసామాన్య వ్యక్తి. సామాన్యులను సయితం అసామాన్యులుగా మార్చగల మాటలనేర్పరి. బహుచమత్కారి. మున్ముందు రాబోయే తరాలవారు కూడా వీరి సేవలను అందుకోగలరని కాంక్షిస్తూ ఆయురారోగ్య అష్టఐశ్వర్యాలతో ఒనగూరాలని నాయొక్క ప్రగాఢ కాంక్ష.

....o....

## శ్రీ సర్వదేవభట్ల రామనాథం

హైదరాబాదు,
18-2-1988.

లక్ష్మీనరసయ్యగారు 5 ఏండ్ల ఈడునుంచి బాల్య ...్నేహితులం. చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు, పెరవెల్లి ...ంకటరమణయ్యగారు యిద్దరుతండ్రులు వారి బాల్యంలో ...నిపోవటంతో ఆదివారి సన్నిహితత్వంగానికి త్రోవచేసి, ...ర్వాత కాలంలోవారు కమ్యూనిస్టుపార్టీ వ్యవస్థాపకు ...లో నైజాంలో ప్రధములు అయ్యారు. నేను ఖమ్మం ...ంచి విద్యార్థిగా ఏకం అయ్యానుకాని వారితోపాటు ...లిసి వుండేవాడిని.

లక్ష్మీనరసయ్యగారి తండ్రిగారు చనిపోవటంతో ...వితం వారిని బహుబాల్యంలోనే తట్టింది. అప్పటినుంచి ...రు పోరాడుతూ నిలిచారు. యిప్పటికీ పోరాడుతూనే ...న్నారు. కాంగ్రెస్ గాని, కమ్యూనిస్టుగాని, యితర ఏ ...భ్యుదయ ఉద్యమంగాని వారు పాల్గొననిదిలేదు. రైతుగా ...న్నగా నిలిచారు. కూలి ఉద్యమాలలో పాల్గొన్నారు. ...విప్పాలిటీ రాజకీయాలు వారుఉగ్రపాలతో సేవించారు. అన్ని ఉద్యమాలలో, అన్ని రాజకీయాలలో మొక్కవోని వీరుగాడు భాషాచార్యుడు.

ఆయనతో పాటు ఆచరణలో నిల్చివుండే భాగ్యం నాకు కల్గింది. ఆయన నాకు గురువుగా, ధైర్యమిచ్చి నిలిపేవారుగా, సాహసంతో ముందుకు నడిపేవారుగా నిల్చారు. వారితో జీవితంలో నిలబడగల్గినందుకు గర్వించుతూ వున్నాను.

నేను కవినిగాను, వక్తనుగాను, రచయితనుగాను అందువలన మీరు కోరిన రీతిలో వ్రాయటం నావల్ల సాధ్యంగాదు. మిత్రులుగా మీరుకోరటం ప్రత్యుత్తరం వ్రాయకుండా వుండటం భావ్యంగాదని ఈ రెండుమాటలు వ్రాస్తున్నాను. లక్ష్మీనర్సయ్య, దీర్ఘాయుస్సు దీర్ఘకాలం ప్రజాసేవ, అఖండకీర్తి కల్గాలని ప్రార్థన.

....o....

# మచ్చలేని మానవతావాది

స్తంభాద్రి పట్టణములోని సుప్రసిద్ధ వైదిక కుటుంబములలో నొకటి చిర్రావూరివారిది. తద్వంశజులు శ్రీ లక్ష్మీనరసయ్యగారు విద్యార్థి దశనుండియే సమాజసేవా తత్పరత వీరి హృదితో చోటుచేసుకొని తల్లక్ష్యసాధనకు ఇతోధిక కృషి సల్పుతూ తదనుసరణీయముగా జీవితమును మలచుకొనిన మనిషి మన చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు.

తనకున్న దానిలో సంతుష్టాంతరంగితుడై నిస్స్వార్థ సేవయే తన జీవిత పరమావధియని యెంచి దాదాపు రెండు దశాబ్దముల నుండి ఖమ్మం పట్టణ పురపాలక సంఘాధ్యక్షులుగా పట్టణాభివృద్ధికి సేవచేయుచున్న చిర్రావూరి వ్యక్తిత్వము సల్లక్షణ సమ్మిశ్రితము గావున బహుధా ప్రశంసనీయము. తన రాజకీయ దృక్పథము యేదైననూ విభిన్న రాజకీయ వర్గములు కల, విభిన్న వర్ణము కూడిన ఖమ్మం పట్టణ పౌరులకు వీరు ఆత్మీయులను భావము ద్యోతకమగుచుండుట కానవగును వరుసగా కొన్ని సంవత్సరములనుండి పురపాలక సంఘాధ్యక్షుడుగా పౌరుల చేత ఎన్నుకొనబడుట వీరి వ్యక్తిత్వములో జీర్ణించుకొని పోయిన సర్వమానవ సౌభ్రాతృత్వమునకు ప్రబల నిదర్శనము వయోవృద్ధులైననూ పట్టణములోని మారుమూల ప్రదేశములకు సైతము పర్యవేక్షించి పౌరుల యిబ్బందులను పరిశీలించి తన్నివారణోపాయములు అన్వేషించి పౌరుల కష్టనష్టములను తొలగించుట యందు నిమగ్నులై యుండుట చూడనగును. నిండు మనస్సుతో నిశ్చితమైన మేధస్సుతో ఉచితానుచితములను వివరించి సమస్యలను పరిష్కరించుట వీరికి వెన్నతోపెట్టిన విద్యయని చెప్పవొప్పును.

స్థితప్రజ్ఞ తన లక్షణములను గీతలో చెప్పబడి నట్లు "సుఖదుఃఖేసమేకృత్వ లాభాలాభౌ జయాజయౌ" అను వార్యోక్తి ననుసరించిన వీరి చిత్రము సర్వమానవ కల్యాణ కాంక్ష పరత్వము అద్దము పట్టుచున్నది. సమగ్ర లక్షణాన్విత మగు నాయకత్వమును నెరపుచున్న పూజ్యులు చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారికి 75వ సంవత్సరము నిండిన సందర్భమున ఈ అక్షరసుమాంజలిని అర్పిస్తూ వారికి ఆయురారోగ్యములు కలుగుతాయని ఆకాంక్షించుచున్నాను.

ఇట్లు,
మీ భవదీయుడు,
కల్వల సీతారామారావు
ఎం.ఏ., బి.ఇ.డి.,
రిటైర్డు ప్రిన్సిపాల్, ఖమ్మం.

# ఈ ఖమ్మమ్మెట్టు

భువన విజయ ప్రబుద్ధ ఘోషలు
పొంగులెత్తే, పొరలివచ్చే
తుంగభద్ర ఉత్తుంగ హస్తాల్
కృష్ణగోదల పెనచుకొన్న
అంచెలంచెల ఉత్సవమ్మున
మెట్టు
మన ఖమ్మమ్మెట్టు.

పారతంత్ర్యం, వచ్చి దోపిడి
పట్టి కుదిపిన పాడు ఘడియలో
కాసెగట్టి కదనుదొక్కి-
చేవజూపిన షితాబ్‌ఖానుని
అంచెలంచెల అభ్యుదయానికి
మెట్టు
ఈ ఖమ్మమ్మెట్టు.

చెమట, నెత్తురు బాష్పజలముం
చెమ్మఉమ్మల చివికిపోయే
క్షుద్ర జనులకు
క్షుధను దీర్చే, క్షోభనార్పే
భద్రపదవికి చిర్రావూరిని
చేతులెత్తే, జేలుపెట్టి
చేర్చినట్టి
మెట్టు
ఈ ఖమ్మమ్మెట్టు.

పటునియంతల దానవొట్టను
పట్టిపీల్చిన పరమ సాధువు-
లక్ష్మీనరసయ్య గారికి
లక్ష్మీనరసింహత్వము గూర్చుత.

అభినందనలతో
మంత్రిప్రగడ భరతరావు,
(తెలుగు లెక్చరర్-)
కోదాడ. (నల్గొండ జిల్లా)

# ఓ ప్రథమ పౌరుడా !

రచన
పుల్లాబొట్ల శివ

వేయి సంవత్సరాల
ప్రాచీన చరిత్రను
ఎన్నో ఆటుపోట్లు
సంభవించినా -
చలించకుండా
గర్భంలో దాచుకున్న
ఖమ్మం
నగరపాలక సంఘానికి
అధ్యక్షుడివై
తొమ్మిది అయిదు
సంవత్సరాల
వందు వయస్సులో
ప్రజాసేవే
జీవితధ్యేయంగా
భావించి
మొక్కవోని
ధైర్యంతో
స్థిర చిత్తంతో
కార్మిక, కర్షక
ప్రజారాజ్య స్థాపన కొరకు
నిరంతరం
నిండు మనస్సుతో
పాటుపడే
తెలంగాణా సాయుధ,
రైతు పోరాట
నాయకునా
ప్రజా బంధూ
కామ్రేడ్
చిర్రావూరి
మీ కివే
నా
శుభాభివందనలు
అభినందనలు
తెలుపుతున్నాను
చేయిచాచి
అందుకో
ఓ
పట్టణ ప్రథమ
పౌరుడా!

# జనం కోసం

—దాశరథి రంగాచార్య

తన కోసం - బతికే జనం
కోకొల్లలు - లోకంలో
జనం కోసం - బతికేవాళ్ళు
అరుదారులు - లోకంలో
జనం కోసం - జన నిర్మాణం కోసం
జీవిస్తున్నాడు - చిర్రావూరి,

చిర్రావూరి - కలం పట్టినా
కత్తి పట్టినా - గన్ను పట్టినా
తన కోసం కాదు - సిద్ధాంతం కోసం
తన కోసం కాదు - ప్రగతి పథం కోసం

జనం వెంట - చిర్రావూరి
వెంట జనం - నడుస్తున్నారు
నడుస్తుంటారు - జనం కోసం
జీవిస్తున్న - చిర్రావూరికి

జనం తోడుగా - మూడు పాతికలు
నిండాయి
మరో పాతిక - చిర్రావూరి
జనంతోనే కదలాలి — జనాన్ని కదిలించాలి

# ప్రభంజనం

నేటి - తెలంగాణ
కోటి తంత్రుల వీణ - పలికించి
రాచరికమ్ముపైన -
అవిశ్రాంత సమరమ్ము ప్రకటించి

రుజల తొలగించావు
ప్రజల వెలిగించావు

సామ్రాజ్యవాద - దుష్ట
విధానాలు - ఖండించి
సమతా వేద - స్పష్ట
నినాదాలు - పండించి

సామ్య వాదుల - విలిచావు
సౌమ్య హృదుల - గెలిచావు

నీ ఇంటి పేరు జనం
నీ పేరు ప్రభంజనం.


యం. అమృతభాయి,
33వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్,
జూబ్లీపుర,
ఖమ్మం.

# ప్రజల మనిషి శ్రీ చిర్రావూరి

—గుంటి మల్లయ్య
మున్సిపల్ కౌన్సిలర్.

ఖమ్మం పట్టణ, పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారిని నేను బాల్యం నుంచి ఎరుగుదును. వారుచాల గొప్పవారు. గొప్ప మేధావంతులు నిగర్వి తనకన్న చిన్నవారిని గూడ ఎంతో గౌరవంగా, ప్రేమగా చూస్తారు. వారిది చాల విశాల హృదయం. తక్కువ మాట్లాడుతారు. ఎక్కువ పనిచేస్తారు. అందరికి మేలు చేయాలన్నది వారి ధ్యేయం. ఎక్కడ ఏ సందర్భంలో అన్యాయం జరిగినా సహించలేరు. పేదప్రజలన్నా వారికి సేవచేయటమన్నా వారికెంతో ఇష్టం. వారి సమస్యలు పరిష్కరించటంలో ఏ మాత్రం జాగుజరిగినా సహించలేరు. వారితో ఏ పనికావలన్నా రేపురా మాపురా అని తిప్పరు. అలా చేసేవారంటే వారికెంతో కోపం. తమవల్ల అయ్యేపనిని వెంటనే చేయటం వారి అలవాటు. వీలుకాకపోతే వెంటనే నిర్మొగమాటంగా ఆ విషయం చెప్పివేస్తారు. వారికి ఏ విషయంలోను. ఎవరితోను శికమందేషను అవసరంలేదు. వారికి స్వచ్ఛమైన శీలసంపద, నీతికి, నిజాయతీకి మారుపేరు, శ్రీ చిర్రావూరి వారు అంటే అందులో అతిశయోక్తి లేదు.

నేను ఇండిపెండెంటు సభ్యుడుగాను కాంగ్రెసు సభ్యుడుగాను గత పది సంవత్సరాల నుండి మునిసిపల్ కౌన్సిలరుగా ఉంటున్నాను. అధ్యక్షులైన శ్రీ చిర్రావూరి వారు పురపాలక సంఘ సమావేశాల్లోకాని, ఇతరత్రాగాని ఎవరిని కోప్పడటం, పరుషవాక్యాలు ఉపయోగించటం చూడలేదు. వినలేదు.

మేము ప్రతిపక్ష పార్టీకి చెందినవారమైనప్పటికి మేము చెప్పే విషయాలను శ్రద్ధగా సానుభూతితో వినటం సమస్యలను తగిన విధంగా పరిష్కరించటం వారిలోని ప్రత్యేకత విశిష్టత. తమ పార్టీవారు చెప్పినా కాని పనిని వారుచేయటం ఎన్నడూ చూడలేదు. ఎవరినోట వినలేము నిష్పక్షపాతంగా వ్యవహరించటంలో వారికి వారేసాటి.

నేను శ్రీ లక్ష్మీనరసయ్యగారి నుండి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. తెలుసుకున్నాను. వారు ప్రజల మనిషి అన్న దృఢవిశ్వాసంనాకు కలిగింది. ఇలా అహర్నిశలు పేద ప్రజల కోసం పాటుపడేవ్యక్తులు చాలతక్కువ మంది ఉన్నారు. వారి ఆదర్శజీవితాన్ని మంచి నడవడిని, శీలసంపదను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని ఆ విధంగా నడవాలని నా విశ్వాసం.

# ఖమ్మం మున్సిపల్ కౌన్సిల్ వీడుకోలు సభ

ది. 1986 జూన్ 30వ తారీఖున మున్సిపల్ కౌన్సిల్ హాలులో ఏర్పాటుచేసిన సభలో కౌన్సిలర్ కమ్యూనిస్టుపార్టి(మార్క్సిస్టు) కౌన్సిలు లీడర్ కామ్రేడ్ పి. జాన్‌రాములు మాట్లాడుతూ 1972 అక్టోబర్‌లో పదవీ కాలము పూర్తి అయి తరువాత 1981 వరకు స్పెషల్ ఆఫీసరు పరిపాలన విధానాన్ని దాని తీరుతెన్నులను వివరిస్తూ, సాధారణ ప్రజలు నీటి కొరకు, పారిశుధ్రము, రోడ్లు, డ్రైనేజి, ఎలక్ట్రిసిటీ కొరతను ప్రస్తావిస్తూ 1981లో తిరిగి పురపాలక సంఘ ఎన్నికలలో అనేకులు పోటీలో నిలువబడినారు. గత పరిపాలన విధానాన్ని చూపుతూ తమను ఎన్నుకుంటె సుస్థిరమైన సౌకర్యములను అందిస్తామని అనేకులు అనేక వాగ్దానాలతో ప్రజలను తమను గెలిపించమని కోరినారు. దీనిలో ప్రధానముగ(కాంగి) రాజపక్షాలు, యిండిపెండెంట్సు గెలుపొందినాయి. తరువాత యిండిపెండెంట్సు రాజపక్షాల పేరుతో గెలుపొందిన కొంతమంది మార్పులను గుర్తుచేసినారు ప్రజలు ఏ గుర్తుతోనైతే గెలిపించారో ఆ సీట్లలో లేకుండా మారిన విషయము కూడ గుర్తు చేశారు.

గత ఐదు సంవత్సరముల మున్సిపల్ పరిపాలన విధానాలను కొనియాడుతూ పారిశుధ్రము, నీటి వసతి, డ్రైనేజిలు, రోడ్లు, పట్టణ ఎలక్ట్రిసిటీ ఎంతో అభివృద్ధి అయినది. వివిధ వార్డులలో ప్రతి కౌన్సిలరు అభివృద్ధి కొరకు శక్తి వంచన లేకుండా చేసిన విధానములను ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ మొత్తములో వున్న మున్సిపాల్టిలతో పోల్చుకుంటే ఖమ్మం మున్సిపాల్టి మొట్ట మొదటిదిగా వుంటుంది అనిఅన్నారు. గత 1952సం॥లో మున్సిపాల్టి ప్రజాపరిపాలన ఏర్పడ్డ దగ్గర నుంచి యీ రోజు వరకు కామ్రేడ్ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు చైర్మన్‌గా కొనసాగారు. మధ్య కాలములో అతి స్వల్ప కాలము వేరే చైర్మన్‌లు నిర్వహించిన విషయము గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ మొత్తములో మన చైర్మన్‌గారు నీతి నియమము గల వారిలో ఒకరని కార్యసూరుడని పట్టుదల గల వ్యక్తి అని గుర్తింపబడిన యిట్లాంటి చైర్మన్ మనకు దొరకటం గర్వకారణమని ఎన్ని రాజకీయ అభిప్రాయ భేదములు వున్నప్పటికి పట్టణ అభివృద్ధికి తోడ్పడిన కౌన్సిలర్లకు మున్సిపల్ సిబ్బందికి పట్టణ మార్క్సిస్టు పార్టీ తరుఫున తమ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తిరిగి ఎన్నికలు జరుగువరకు మున్సిపల్ అధికారులు సిబ్బంది ప్రజాప్రతినిధులు పట్టణ అభివృద్ధి కొరకు యిదివరకులాగానే తోడ్పడాలని కోరినారు. మన కౌన్సిలు కాలపరిమితి యింకా ఒక నెల రోజులు వుండగానే రాష్ట్ర ప్రభుత్వము మున్సిపాల్టిలను రద్దుచేసింది. ఆ విషయమును ప్రస్తావించుతూ మన రాజ్యాంగ చట్ట ప్రకారం వెంటనే ప్రజా సమస్యలకు ఎన్నికలు జరిపించాలి. దానికి విరుద్ధముగా తెలుగుదేశప్రభుత్వము అవలంబించే స్పెషల్ ఆఫీసరు పరిపాలన ప్రజాస్వామ్యమునకు విరుద్ధంగా కొనసాగించే విధానాన్ని విమర్శించినారు. వెంటనే అన్ని ప్రజాసంస్థలకు ఎన్నికలు జరిపించవలసినదిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరినారు.

# అజాత శత్రువు

— కొలిపాక మధుసూదనరావు

చర్రా గుండ్లకు గుండెనొడ్డి, తగ నైజాం సార్వభౌమత్వమున్
చెర్రాడించిన వీర పుంగవుడు, నాజీ దుష్ట నిర్బంధపుం
నట్టాకల్ భరియించె పేదలకు నై యత్యంతమున్ ధీరుడౌ
చిర్రావూరి విశిష్ట జీవనుడె పో, స్నేహ ప్రపంచంబునన్ ॥

తనయంత తానుగా ధరణి క్రుంగినగాని
చలియించనట్టి ధీశాంతమూర్తి
స్వపర భేదము లేక సముచిత్తమున సదా
నడయాడు చైతన్య నావికుండు
తడబాటెరుంగడు దార వర్తనములో
పేదల పాలిటి పెన్నిధియయి
కర్తవ్య పాలన క్రమములో యనితర
స్ఫూర్తిని కలిగించు శుద్ధమూర్తి ॥

ఆతడే యౌనునిక్కమజాత శత్రు
డమల చరితుడు డెబ్బదియారు వర్ష
ములను పైకొన్న కురు వృద్ధమూర్తి యతడు
లక్ష్మినరసయ చిరపూరి రమ్యగుణుడు ॥.

# 1952 నుండి 1967 వ సం॥ల - మధ్యకాలంలో శ్రీ చిర్రావూరి వారితో పాటు పట్టణ మునిసిపల్ అధ్యక్షులుగా పనిచేసినవారు

—పుల్లాఘొట్ల వెంకటేశ్వర్లు

**శ్రీ యల్లాప్రగడ కృష్ణమూర్తిగారు :**

కేవలం 21రోజులు మాత్రం ఖమ్మం పట్టణ మునిసిపల్ అధ్యక్షులుగా పనిచేసిన శ్రీ యల్లాప్రగడ కృష్ణమూర్తిగారు ప్రముఖ గాంధేయవాది స్వతంత్ర్య సమరయోధుడు. నైజాం ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలన్నింటిలోను పాలుగొన్న మేటి నాయకుడు. వారు ఖమ్మం పట్టణ మొదటి మునిసిపల్ కమిటీకి ప్రభుత్వం వారిచే నామినేటు చేయబడిన వ్యక్తి. అయినా తమదైన ప్రత్యేక వ్యక్తిత్వం గలవారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెసు సంస్థను నెలకొలిపి దాని అభివృద్ధికి పాటుపడ్డ మొదటి తరం నాయకులలో వారు ఒకరు. శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు, శ్రీ మాదపాటి రామచంద్రరావు, శ్రీ కోదాటి నారాయణరావు, శ్రీ సుగ్గల అక్షయలింగంగుప్త, శ్రీ గెల్లా కేశవరావు, శ్రీ పింగళి తిరుమలరావుగార్ల వంటి ప్రముఖులతో కలసి పనిచేసిన ధీరుడు. గాంధీజీ నిర్మాణ కార్యక్రమాల విజయానికి ఖమ్మం జిల్లాలో పాటుపడ్డ వ్యక్తి అస్పృశ్యతను అడుగంట నిర్మూలించాలని అహర్నిశలు వేదనపడే వ్యక్తి.

ప్రస్తుతం శ్రీ కృష్ణమూర్తిగారు వరంగల్లు జిల్లా ములుగు తాలూకా గోవిందరావుపేటలో వ్యవసాయం చేయించుకుంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఆ ప్రాంతంలో కృషిచేస్తున్న కురువృద్ధుడు. అధికార వ్యామోహంతో ధన కాంక్షతో నిండిన రాజకీయాలంటే గిట్టని అకలంక దేశభక్తుడు. నిగర్వి సాధుజీవి సమతావాది.

శ్రీ కృష్ణమూర్తిగారు అధ్యక్షులుగా ఉన్న కాలం, ది. 22-9-1958 నుండి ది. 13-10 1958 వరకు 21 రోజులు.

**శ్రీ గెల్లా కేశవరావుగారు :**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. తామ్రపత్ర గ్రహీత. ఆధ్యాత్మిక తాత్విక చింతనాపరులు. ఖమ్మం పట్టణ వర్తక సంఘ అధ్యక్షులు. పట్టణ మునిసిపల్ రాజకీయాలలో కీలక పాత్ర వహించి, 1952, 1961, 1981 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో ఘనవిజయం సాధించి, 14-10-1958 నుండి 21-5 1961 వరకు గల రెండున్నర సంవత్సరాలు మునిసిపల్ కౌన్సిలు అధ్యక్షులుగా వ్యవహరించి ప్రస్తుతం దెబ్బైయోపడిలో విశ్రాంతి జీవితం గడుపుతూ అందరి మన్ననకు పాత్రులైన వ్యక్తి ప్రముఖ గాంధేయవాది శ్రీ గెల్లా కేశవరావుగారు అందరితో ఆప్యాయతగా

మాట్లాడుతూ, ఎవరి మనస్సును నొప్పించకుండా ఎవరితోను ఘర్షణ పడకుండా తలలో నాలుకలాగా వుంటూ సాధుజీవితం గడుపుతూ ఉన్న వ్యక్తి వారు.

1947వ సంవత్సరంలో నైజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ప్రజా పోరాటంలో ఖమ్మం పట్టణం నుండి సత్యాగ్రహంచేసి దాదాపు 14 మాసాలు కారాగార శిక్ష అనుభవించిన వీరయోధుడు. తమ అమూల్యమైన త్యాగాలకు తగిన ఫలితం లభించకపోయినా విచారపడకుండా తృప్తిగా జీవ యాత్ర సాగిస్తున్న దేశభక్తుడు. వదాన్యమూర్తి. శ్రీ కేశవరావుగారికి గాంధీమహాత్ముని నిర్మాణ కార్యక్రమం అంటే ఎంతో ఆసక్తి. గ్రంథాలయోద్యమమన్నా హరిజన సేవ అన్నా ఆయనకెంతో ఇష్టం. నిత్యఖద్దరుధారి.

శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారి తరువాత ఎక్కువ కాలం ఖమ్మం మునిసిపల్ ఛైర్మన్‌గా ఉన్న వ్యక్తి ఆయన — నిరాడంబరుడు, నిష్కపటి వారు ఖమ్మం మునిసిపల్ అధ్యక్షులుగా ఉన్న కాలంలో పట్టణ అభివృద్ధికి ఎంతో కృషిచేశారు.

### శ్రీ రంగభట్ల యజ్ఞనారాయణగారు:

వేదాధ్యయన తత్పరులు, సంపన్న గృహస్థులు అయిన శ్రీ మరియు శ్రీమతి రంగభట్ల వెంకటప్పావధానులు శేషమ్మ దంపతులకు మూడవ కుమారుడుగా శ్రీ యజ్ఞనారాయణగారు ఖమ్మం తాలూకా వందనం గ్రామంలో జన్మించారు. శ్రీ యజ్ఞనారాయణగారు ప్రాథమిక విద్యను వందనంలో ముగించుకొని ఖమ్మం హైస్కూలులో విద్యనభ్యసిస్తూ ఉన్న కాలంలో తండ్రిగారైన శ్రీ వెంకటప్పావధాన్లగారిని ఆనాటి సంఘ విద్రోహ శక్తులు కాల్చి చంపగా వారంతా వందనం విడిచిపెట్టి ఖమ్మంలో స్థిరపడ్డారు. శ్రీ యజ్ఞనారాయణగారిది ఇతరు మేలుచేసే మంచి స్వభావం. పేద విద్యార్థులంటే వారికెంతో ప్రేమ వారికితోచిన సహాయం చేస్తూ ఉండేవారు. 1961వ సంవత్సరంలో ఖమ్మం మునిసిపాలిటీకి 2వ దఫా జరిగిన ఎన్నికలలో బ్రాహ్మణబజారు నుండి పోటీచేసి హేమాహేమీలైన ప్రత్యర్థులనందరిని ఓడించి మునిసిపల్ కౌన్సిలరుగా ఎన్నికైనారు. ఆనాడు పట్టణ అభివృద్ధికి ఎన్నో మంచి సలహాలిచ్చి తోడ్పడ్డారు ఆ తరువాత వారు పట్టణ మునిసిపల్ ఛైర్మన్‌గా ది. 8-10-1964 నుండి 3-12-1965 వరకు గల మధ్యకాలంలో ఒక సంవత్సరం ఒక నెల 26 రోజులు పనిచేశారు. వారి కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. ముఖ్యంగా పేర్కొనదగినది వారి కాలంలో తెల్లవార్లు వీధి దీపాలు వెలిగే ఏర్పాట్లు చేయబడ్డాయి. అంతకుముందు రాత్రి 10 గంటల వరకు మాత్రమే వీధి దీపాలు వెలుగుతూ ఉండేవి. వారి అకాల మరణంవల్ల ఖమ్మం మునిసిపాలిటీకి ఎంతో నష్టం జరిగింది.

### శ్రీ చౌడవరపు పాపారావుగారు :

ప్రముఖ వర్తకులు శ్రీ చౌడవరపు కృష్ణయ్య, శ్రీమతి ఆండాళమ్మ దంపతులకు మూడవ కుమారుడుగా శ్రీ చౌడవరపు పాపారావుగారు ఖమ్మం తాలూకా మంచుకొండ గ్రామంలో జన్మించారు. ఆ తరువాత ఆ కుటుంబం ఖమ్మం పట్టణంలోని శిక్కా బజారులో స్థిరపడింది. శ్రీ పాపారావుగారు ఖమ్మం హైస్కూలులో చదువుతూ ఉండగా నైజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభమైంది. ఆనాడు విద్యకు స్వస్తిచెప్పి ఉద్యమంలో పాలుగొని అజ్ఞాతవాస జీవితం గడిపి, హైద్రాబాదు రాష్ట్రం ఇండియన్ యూనియన్‌లో విలీనం కావటానికి కృషిచేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర మహాసభలలో పనిచేసిన కార్యకర్త. గాంధీమహాత్ముని రాక సందర్భంలో ఖమ్మంలో ఏర్పాటు చేసిన సభను దిగ్విజయం చేయటానికి ఎంతో కృషిచేసిన కార్యకర్త. ఉద్యమం ముగిసిన పిమ్మట కొంతకాలం బట్టల కొట్లలో గుమస్తాగా పనిచేసి స్వయంకృషితో పైకి వచ్చిన వ్యక్తి. 1961వ సంవత్సరంలో రెండవసారి జరిగిన మునిసిపల్ ఎన్నికలలో పోటీచేసి కౌన్సిలరుగా విజయం సాధించిన ధీశాలి. శ్రీ రంగుభట్ల యజ్ఞనారాయణగారి తరువాత ది. 4-12-65 నుండి 30-12-66 వరకు గల తొమ్మిది మాసముల 30 రోజులు ఖమ్మం పురపాలక సంఘ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఆ కాలంలో వారు మునిసిపాలిటీ అభివృద్ధికి ఎంతో కృషిచేశారు. కమిటీలలో ఎన్నో మంచి సలహాలునిస్తూ ఉండేవారు.

ప్రస్తుతం శ్రీ పాపారావుగారు కేంద్ర ప్రభుత్వం వారు స్వాతంత్య సమరయోధులకు ఇచ్చే ఉపకార భృతితో జీవయాత్ర సాగిస్తున్నారు. మంచి స్వభావం గల వ్యక్తి. తండ్రి తాతల నుండి మేనమామల నుండి పారంపర్యంగా అబ్బిన పరోపకార గుణం వారి నరనరాలలోను జీర్ణించి ఉంది.

# ఖమ్మం పురపాలక సంఘం - ఉపాధ్యక్షులు

—పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు

శ్రీ సుగ్గల అక్షయలింగంగుప్తగారు: ఖమ్మం పట్టణంలో పెక్కు ప్రజాహిత సంస్థలను స్థాపించటమే గాక అనేక సంస్థలకు భూరి విరాళాలనిచ్చి పోషించిన వదాన్యమూర్తి. ఆదర్శకాంగ్రెసు నాయకులు, సాంఘిక సంస్కారభావాలుగల బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆస్తిక మహాశయులు, వర్తక ప్రముఖులు, సౌజన్యమూర్తి కీ॥ శే॥ సుగ్గల అక్షయ లింగంగుప్తాగారు ఖమ్మంపట్టణంలో ప్రప్రథమంగా 1952లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగి ఏర్పడిన పట్టణపురపాలకసంఘానికి ప్రభుత్వంవారిచే నామినేటు చేయబడిన సభ్యులు ఆ తరువాత వారు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడి, ప్రాథమిక దశలో ఉన్న పురపాలక సంఘ అభివృద్ధికి ఎన్నోవిధాలుగా తోడ్పడిన మేధావి. నిష్కామ సేవాపరుడు ఉదార హృదయుడు, కార్యదక్షుడు ఆదర్శవాది.

వారు నెలకొలిపిన సంస్థలు నేడు పట్టణంలో నవనవోన్మేషణంతో వర్ధిల్లుతున్నాయి, అవి ప్రజలకు ఎంతో తోడ్పడుతున్నాయి వాటిలో ప్రముఖమైన వాటిని కొన్నింటిని ఈ క్రింద పొందుపరుస్తున్నాను.

విజ్ఞాననికేతనం: విద్యావ్యాప్తికి, విజ్ఞానాభివృద్ధికి గ్రంథాలయాలు అత్యావశ్యకమన్న సత్యాన్ని గుర్తించి శ్రీ కోదాటి నారాయణరావు మున్నగు ప్రముఖులతో 1936 వ సంవత్సరములో నెలకొల్పిన ఈ సంస్థకు స్వంతభవనం లేని లోపాన్ని తీర్చటానికి ప్రస్తుతం మోహన్ రోడ్డులో ఉన్న భవనాన్ని తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కట్టించి ఇచ్చి దాని అభివృద్ధికి ఎంతో తోడ్పడిన మహాదాత శ్రీ అక్షయ లింగంగుప్తాగారు.

వైశ్యహాస్టలు: వైశ్యులలో పేద విద్యార్థుల అభివృద్ధికి గాను సుగ్గుల వారితోటలో హాస్టలు నిర్మాణం కొరకు 50, 60 వేల గజాల స్థలాన్ని ఇచ్చి, భవన నిర్మాణానికి ఎంతో కృషిచేశారు.

కన్యకాపరమేశ్వరి ఆలయం: వైశ్యుల కులదేవత అయిన వాసవికన్యకా పరమేశ్వరి ఆలయం నిర్మాణానికి స్థలాన్ని తమ పేర, తమధర్మపత్ని పేర ఇచ్చి, ఆలయ నిర్మాణానికి విరాళాల ద్వారా ఎంతో కృషిచేశారు.

ఆంధ్ర బాలికోన్నత పాఠశాల: హైద్రాబాదు రాష్ట్రంలో స్త్రీ విద్యకు ప్రోత్సహం లేని కాలంలో శ్రీయుతులు ఈగా రాములు, పరచా శ్రీనివాసరావు, వేముగంటి రాంకిషన్‌రావు రాయపూడి రంగయ్య మున్నగు వారితో కలిసి శ్రీ అక్షయలింగంగుప్త గారు ఈ సంస్థ నిర్మాణంలో ఎంతో కృషిచేశారు, వారి కృషి ఫలితంగా ఈ సంస్థశాఖోపశాఖలుగా విస్తరించి స్త్రీ విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పడుతూఉంది.

శ్మశానంలో సీతాఘాట్ నిర్మాణం: మున్నేరు వొడ్డున శవాలను దహనం చేసే సమయంలో ఎండకూ, వానకు బాధపడుతూ ఉన్నవారి నిమిత్తం తమ తల్లిగారి పేర సీతాఘాట్ నిర్మాణం చేయించారు.

పై సంస్థలేగాక గో సంరక్షణ మండలి, వెంకటేశ్వరస్వామివారి దేవాలయం, రామాలయం, కాశీవిశ్వేరస్వామి వారి దేవాలయాల అభివృద్ధి కొరకు ఎంతో పాటుపడ్డారు. అంతేగాక ఆనాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తరగతుల పరిపోక బాధపడుతు ఉన్న సమయంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు శ్రీ శాంసన్ రామకృష్ణయ్యగారి ప్రోత్సాహంతో తమ తల్లిగారి పేర ఒక గది తమ పినతల్లిగారి పేర మరొక గది నిర్మాణం చేయించి విద్యావ్యాప్తికి తోడ్పడిన మహామనీషి ఆయన. ఖమ్మం పట్టణంలో గల ధార్మిక సంస్థలన్నింటికి వారి తోడ్పాటు అంతో ఇంతో లేనిది ఏదీ లేదంటే అతిశయోక్తి ఎంత మాత్రంలేదు.

డాక్టర్ శ్రీ చిలకమర్రి రంగాచార్యులుగారు : వితరణశీలి, విద్యాకార్య క్రమాల అభివృద్ధిపట్ల ఆసక్తిగల ప్రగతిశీల సంపన్నుడు, బహుముఖ ప్రజ్ఞాధురంధరుడు, పరోపకార చింతనాపరుడు అయిన డా॥ శ్రీ చిలకమర్రి రంగాచార్యులవారు శ్రీమతి రంగనాయకమ్మ శ్రీమాన్ నంబెరుమాళ్లాచార్యుల పుణ్యదంపతులకు 13-5-1932వ సంవత్సరములో వారి మేనమామల గ్రామమైన నేలకొండపల్లిలో జన్మించారు. ఖమ్మంలో ఉన్నత పాఠశాలలో వారు విద్యనభ్యసించారు. ఆ తరువాత వంశపారంపర్యంగా వస్తూవున్న వైద్యవృత్తిని స్వీకరించి ఖమ్మం పట్టణంలో ప్రముఖవైద్యులుగా పేరుగడించుకున్నారు. పేద ప్రజల పట్ల వారికి ఎనలేని అభిమానం ఎందరికో ఉచితంగా వైద్యం చేస్తూ మానవతవాదిగా, పేదల పాలిటి పెన్నిదిగా పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారు. ఖమ్మం పటణంలోని కూచవల్లాల స్కూలుకు పేరంట్స్ కమిటీ అధ్యక్షులుగా ఉండి దాని అభివృద్ధికి ఎంతగానో కృషిచేశారు. ఎందరో పేదవిద్యార్థులకు గుప్తంగా సహాయం చేస్తూ వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నారు.

ఖమ్మం పట్టణంలో కమాన్‌బజారు నుండి పురపాలక సంఘానికి 1961 వ సంవత్సరములో రెండవ సారి జరిగిన ఎన్నికలలో ప్రముఖులైన ప్రత్యర్థులను ఓడించి ఘనవిజయం సాధించారు ఆ తరువాత ఉపాధ్యక్షులుగా ఎన్నికయి 1962 నుండి '67 వరకు పట్టణాభివృద్ధికి ఎంతో పాటుపడ్డారు అదే విధంగా 67-72 సంవత్సరాలలో మళ్లా కౌన్సిలరుగా ఎన్నుకోబడ్డారు. ఈ పది సంవత్సరాల కాలంలో నిర్మాణాత్మకమైన బుద్ధిగల శ్రీ ఆచారిగారు కమిటీ వారికి ఎన్నో అభివృద్ధిదాయకమైన సలహాల నందించారు

శ్రీ రంగాచారిగారు యథార్థవాది. మనసులో ఒకటి పైకిమరొకటి చెప్పే పద్ధతి వారికెంత మాత్రం గిట్టదు అది ఆత్మవంచన అని వారి అభిప్రాయం. దీని వల్ల కొందరు శత్రువులు అయినారు. అయినా అచంచలమైన ఆత్మవిశ్వాసంతో తమకు తోచింది నిర్భయంగా చెపుతూ ఉంటారు.

''మంచికి మానవత్వానికి'' మారు పేరు డా॥ రంగాచారి అని తోటివారందరి మెప్పును పొందిన మహనీయుడు ఆయన.

శ్రీ కవిరాజమూర్తి (సర్వదేవభట్ల నరసింహమూర్తి) : శ్రీ సర్వదేవభట్ల నరసింహమూర్తి అంటె కొందరికి మాత్రం పరిచయం. శ్రీ కవిరాజమూర్తి అంటే తెలంగాణంలో అందరికి సుపరిచితం. పెక్కురాజకీయ పార్టీలలో శ్రీ కవిరాజమూర్తి పనిచేసినా, కవిగావారికున్న పేరుప్రతిష్టలు

రాజకీయ వాదిగా లేవు. ఉరుదూ, ఆంధ్ర ఆంగ్ల భాషలలో వారికి గొప్ప పాండిత్యం ఉంది దానికి తోడు సంస్కృతం, పారశీ, అరబ్బీ భాషలలో గూడ వారికి సన్నిహిత సంబంధం ఉంది. మాహైక, ప్రణులు, మానవతవాదు వంటి కావ్యాల మైగరీఖ్య హం, చివరి రాత్రి వంటి నవలలు వ్రాసి లబ్ధ ప్రతిష్ఠితులైన శ్రీ మూర్తి, శ్రీ హీరాలాల్ మోరియా గారు ఉర్దులో సర్దార్ శ్రీ జమలాపురం కేశవ రావుగారిని గురించి వ్రాసిన జీవిత చరిత్రను తెలుగులో 'మహాపథం' అన్న పేరుతో కావ్యంగా మార్చి వ్రాసిన కీర్తి అజరామరమైంది.

మంచి చెడు రెంటిని దూర్బిణీ కండ్లతో విశదంగా చూచి తాను నమ్మినదానిని నిర్భయంగా, నిర్మొగ మాటంగా బహిర్గతం చేయగల దిట్ట శ్రీ కవిరాజ మూర్తిగారు, అందువల్లనే వారు ఏ రాజకీయ పార్టీలోను స్థిరంగా ఉండలేకపోయారు వారిది. స్వతంత్ర ప్రవృత్తి.

1967 వ సంవత్సరములో మూడవ పర్యాయం పురపాలక సంఘానికి జరిగిన ఎన్నికలలో పోటీచేసి కౌన్సిలుకు ఎన్నిక అయినారు. ఆ పిమ్మట ఉపాధ్య క్షులుగా ఎన్నుకోబడి 7-10-1967 నుండి 30-9-1972 వరకు ఆ పదవిలో కొనసాగి నిర్మాణాత్మక మైన సలహాలనిస్తూ ఆ పదవికి వన్నె తెచ్చారు.

ఖమ్మం పట్టణంలో సంపన్న గృహస్థులైన శ్రీ సర్వదేశభట్ల వీరభద్రయ్య, శ్రీమతి వరసమ్మ గార్లకుద్వితీయ పుత్రుడుగా శ్రీ కవిరాజమూర్తిగారు జన్మించారు అయితే తండ్రి శ్రీ వీరభద్రయ్యగారు వారిని తమ తమ్ముడైన కీ॥శే॥ సీతారామయ్య॰ వరలక్ష్మమ్మగారలకు దత్తు ఇచ్చారు.

ఈ మధ్యనే దివంగతులైన శ్రీ కవిరాజమూర్తి గారు ఉన్న ఆస్తి అంతా కర్పూరంలాగా హరిం చుకొనిపోయినా కించితైనా బాధపడని కర్మయోగి. వారు భౌతికంగా మనమధ్య నుండి వెళ్లిపోయినా వారి అజరామరమైన కావ్యాలు అమూల్యసంపదగా మనకు మిగిలాయి.

శ్రీ మహమ్మద్ అబ్దుల్ అలీమ్‌గారు :

శ్రీ అబ్దుల్ కరీంసాహెబ్, శ్రీమతి రహీజునీసా గారలకు 10-10-1948వ సంవత్సరంలో జన్మించిన శ్రీ మహమ్మద్ అబ్దుల్ అలీంగారు ఖమ్మం జిల్లాలో ఉన్న ఉర్దూమీడియం స్కూలులో తమ ప్రాథమిక విద్యను ముగించుకొని రిక్కాబజారు హైస్కూలులో చేరి హెచ్ యస్.సి పరీక్షలో ఉత్తీర్ణుడై ఆ పిమ్మట స్థానిక డిగ్రీ కళాశాల అయిన యస్.ఆర్. అండ్ బి.జి.యన్.ఆర్. లో చేరి, 1968వ సంవత్సరములో పి యు.సి పరీక్షలో ఉత్తీర్ణులైనారు. పూవుపుట్టగానే పరిమళిస్తుందన్నట్లు కళాశాల విద్యార్థి సంఘ ఎన్ని కలలో జాయింట్ సెక్రటరీగా ఎన్నుకోబడి, తోటి విద్యార్థులకు ఎన్నో విధాలుగా తోడ్పడి అనాడే అందరి మన్ననలను పొందగలిగారు.

ఆ పిమ్మట విద్యకు స్వస్తిచేప్పి 1969 వ సం వత్సరం నుండి ఉర్దూభాషాభివృద్ధికి, ముస్లిం మైనారటీ వర్గాల అభివృద్ధికి కృషిచేస్తూ 1970 వ సంవత్సరములో ముస్లిం వెల్‌ఫేర్ సొసైటిని స్థాపించి ఆ సంస్థ వైస్ ప్రెసిడెంటుగా ఎన్నో అభి వృద్ధి కార్యక్రమాలను నిర్వహించి ముస్లిం ప్రజల ఆదరాభిమానాలను చురగొనగలిగారు.

ప్రజలకు మరి సన్నిహితులై సేవచేయాలనే తలంపులతో అభ్యుదయ భావాలుగల శ్రీ అలీంగారు 1981 వ సంవత్సరములో నాలుగవ పర్యాయం

ఖమ్మం పురపాలక సంఘానికి జరిగిన ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ పిమ్మట స్థానిక పెద్దల సలహాననుసరించి కాంగ్రెస్ పార్టీలో చేరి పట్టణమునిసిఫల్ సంఘమునకు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. కాంగ్రెస్ పార్టీనియమావళి, కార్యక్రమాలు బాగా నచ్చటం వల్ల, పి. సి సి. పెద్దల ఆదేశం వల్ల కాంగ్రెస్ పార్టీక్రియాశీలక కార్యక్రమాలలో గూడా చురుకుగా పాలుగొని పలువురి ప్రశంసనందుకొన్నారు. 1981 నుండి 1986 వ సంవత్సరము మధ్యకాలంలో పురపాలక సంఘ ఉపాధ్యక్షులుగా, ఎన్నో ప్రగతిశీలకమైన, నిర్మాణాత్మకమైన పనులు చేయటానికి మంచి సలహాలనిచ్చి తోటి కౌన్సిలర్ల ప్రశంసల నందుకొనటమేగాక, తనకు ఓటునిచ్చి గెలిపించిన ప్రజల ప్రశంసలనందుకున్నారు. 1986 వ సంవతరము నుండి శ్రీ ఆలీంగారు ఖమ్మం పట్టణ కాంగ్రెస్ సంస్థ అధ్యక్షులుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషిచేస్తున్నారు. సంస్థాగతమైన కార్యక్రమాల అభివృద్ధికి, వ్యాప్తికి నిర్విరామంగా కృషిచేస్తున్న నిస్వార్థ కార్యకర్త ఆయన.

శ్రీ కందుల కోటయ్యగారు: 1967వ సంవత్సరంలో మూడవ పర్యాయం ఖమ్మం పురపాలక సంఘానికిజరిగిన ఎన్నికలలో 12వ వార్డు నుండి ఎన్నిక అయిన శ్రీ కందుల కోటయ్యగారు. నాలుగవ పర్యాయం 1981 లో 6వ, వార్డు నుండి ఎన్నుకోబడ్డారు. అదేవిధంగా 1987వ సంవత్సరములో ఐదవ పర్యాయం జరిగిన ఎన్నికలలో రిజర్వుడు స్థానానికి 11వ వార్డు నుంచి ఎన్నోకోబడ్డారు. ప్రస్తుతం వారు ఖమ్మం పురపాలక సంఘానికి ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. మంచి దీక్ష దక్షతలతో ఆ పదవిని నిర్వహిస్తున్నారు. పురపాలక సంఘ అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నారు. అమూల్యమైన సలహాలనిస్తూ అందరి మన్ననలకు పాత్రులౌతున్నారు.

కాంగ్రెసుపార్టీ కౌన్సిలరుగా, ప్రస్తుతం ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తూ గత పదిహేను సంవత్సరాల నుండి పురపాలక సంఘ అభివృద్ధి కార్యక్రమాలతో సంతృప్తి చెందక నిరంతరం పట్టణంలో జరిగే ఎన్నో నిర్మాణాత్మకమైన కార్యక్రమాలలో పాలుగొంటూ, తమను ఎన్నికలలో గెలిపించిన ప్రజలకు వీలైనంత సేవచేస్తూ ఉన్న ఉత్సాహవంతుడు, కార్యదక్షులు శ్రీ కోటయ్యగారు.

చురుకైన కార్యకర్తగా, దీక్షదక్షతలుగల ప్రజ్ఞావంతుడుగా పేరుపడ్డ శ్రీ కోటయ్యగారు హరిజన, గిరిజన ఇతర బడుగువర్గాల తోటిప్రజల కష్టనిష్టూరాలను అవగాహన చేసుకుంటూ, వారికి వీలైనంత సహాయంచేస్తూ, వారి అభివృద్ధికి ఎంతో పాటుపడుతున్నారు అంతేగాక పట్టణంలో జరిగే వివిధ సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటూ హరిజనుల సమస్యలను ఆయా సందర్భాలలో వివరిస్తూ వారి న్యాయమైన కోరికలను, హక్కులను సాధించటానికి ఎంతో కృషిచేస్తున్న కాంగ్రెసు కార్యకర్త వారు.

సామాన్య హరిజన కుటుంబంలో (మాల) 11-8-44 వ సంవత్సరంలో బోగంకుంట బావి వద్ద గల ఇంటిలో శ్రీ గణపయ్య శ్రీమతి గోపమ్మ దంపతులకు జన్మించిన శ్రీ కోటయ్యగారు, ప్రాథమిక విద్యతో చదువు ముగించినా, స్వయం కృషితో, స్వప్రతిభతో, ప్రజల మన్ననలతో కార్యకర్తగా జీవితం ప్రారంభించి నిర్విరామ ప్రజాసేవతో ఖమ్మం పట్టణ మునిసిపల్ సంఘానికి ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడి, మంచి పేరు ప్రతిష్ఠలతో ఒక నాయకుడిగా స్థానాన్ని ఆక్రమించుకోగలగటం ఎంతో విశేషం ఇంకా ప్రజలకు మంచి సేవలుచేస్తూ వున్నత పదవులను అధిష్టించగల శక్తి సామర్థ్యం వారికుంది.

★

పురపాలక సంఘ సభలు 1981 నుండి 1986 వరకు







1986లో కౌన్సిల్ పదవీ కాలము ముగిసిన పిమ్మట గౌరవ వేయుళ్ళైన అధ్యక్షులకు
మరియు సభ్యులకు వీడ్కోలు సందర్భములో

1986లో కౌన్సిల్ పదవీ కాలము ముగిసిన పిమ్మట గౌరవ నియుక్తులైన అధ్యక్షులకు
మరియు సభ్యులకు వీడ్కోలు సందర్భములో



1986లో కౌన్సిల్ పదవీ కాలము ముగిసిన పిమ్మట గౌరవ నియుక్తులైన అధ్యక్షులకు
మరియు సభ్యులకు వీడ్కోలు సందర్భములో

1987 మార్చి నెలలో నూతనముగా ఎన్నికైన పురపాలక సంఘం అధ్యక్షులు సభ్యులచే ప్రమాణ స్వీకారోత్సవము.





1987 మార్చి నెలలో నూతనముగా ఎన్నికైన పురపాలక సంఘం అధ్యక్షులు మరియు సభ్యులచే ప్రమాణ స్వీకారోత్సవము.





1987 మార్చి నెలలో నూతనముగా ఎన్నికైన పురపాలక సంఘం అధ్యక్షులు మరియు సభ్యులచే ప్రమాణ స్వీకారోత్సవము.









1987లో వార్డు నెం. 33 సూర్యాపేట రోడ్ (నయాబజార్ హైస్కూలు వెనుక) వీధులలో
విద్యుద్దీపముల ప్రారంభోత్సవము.

1987లో వార్డు నెం. 33 సూర్యాపేట రోడ్ (నయాబజార్ హైస్కూలు వెనుక) వీధులలో
విద్యుద్దీపముల ప్రారంభోత్సవము.





1986 1987 సంవత్సరములో విముక్తి పథకం క్రింద పాకిపని వారికి జీవనోపాధికి
వ్యాపారము నిమిత్తము వస్తువులు పంపకము.

1986, 1987 సంవత్సరములో విముక్తి పథకం క్రింద పాకీపని వారికి జీవనాధార
వ్యాపారము నిమిత్తము వస్తువులు పంపకము.







దిం. 26-1-1988న రామాయి గూడెం ఫిల్టర్ బెడ్లు ఆవరణలో పిల్లల
పార్కు ప్రారంభోత్సవము



తే. 26-1-1988న రామాయి గూడెం ఫిల్టర్ బెడు ఆవరణలో పిల్లల
పార్కు ప్రారంభోత్సవమున






ఇందిరానగర్ కాలనీ నుండి ముస్తఫానగర్ వరకు ఐ.డి.యస్.యం.టి. స్కీం క్రింద
80 అడుగుల బైపాస్ రోడ్డు ప్రారంభోత్సవము



ఇందిరానగర్ కాలనీ నుండి ముస్తఫానగర్ వరకు ఐ.డి.యస్.యం.టి. స్కీం క్రింద
80 అడుగుల బైపాస్ రోడ్డు ప్రారంభోత్సవము







ది. 26-1-1988న దానవాయి గూడెం ఫిల్టర్ బెడ్డు ఆవరణలో పిల్లల
పార్కు ప్రారంభోత్సవమున





ది. 26-1-1988న దానవాయి గూడెం ఫిల్టర్ బెడ్సు ఆవరణలో పిల్లల
పార్కు ప్రారంభోత్సవము





సూర్యాపేట రోడ్డు జంక్షన్ నుండి ఇల్లెందు రోడ్ వరకు ఐ.డి.యస్.యం.టి.స్కీం
క్రింద 100 అడుగుల బైపాస్ రోడ్కు ప్రారంభోత్సవము



48662



ఖమ్మం పట్టణములో మయూరి
సెంటర్ నుండి జూబ్లీక్లబ్ వరకు
నిర్మించిన ఓవర్‌బ్రిడ్జి
8-3-1970



ఖమ్మం పట్టణము నకు పశ్చిమ
దిశలో నున్న మునేరు నది పై
నిర్మించిన పురాతన వంతెన